మా కలం - సామాన్యుడి బలం

నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

ఎడిటర్: మహేష్ యాదవ్ | ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ | సంపుటి : 4 | No: KNL/3-77(D)/2026-2028 | సంచిక : 291 | శనివారం 31తంతంతంత - 10 -2026 | పేజీలు : 12 | వెల-3

Published From : KURNOOL circulated at Nandyal Alluri SitharamaRaju,Anakapalli,Anantapur,Annamayya,Bapatla,Chittoor, Konaseema,East Godavari,Eluru,Guntur,Kakinada,Krishna,,NTR, Palnadu,Parvathipuram Manyam,Prakasam,Nellore,Sri Sathya Sai,Srikakulam,Tirupati,Visakhapatnam,Vizianagaram,West Godavari, YSR Kadapa,Hyderabad,Ranga Reddy,Medchal-Malkajgiri,Warangal,Hanamkonda,Nizamabad,Karimnagar, Khammam,

వికసిత్ భారత్‌కు సమష్టి కృషి

- రాష్ట్రాభివృద్ధికి కేంద్రం సహకారం
- సీఎం రేవంత్‌రెడ్డి
- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం
- ఆర్ఆర్ఆర్‌తో హైదరాబాద్‌కు కొత్త ఊపు
- పెట్టుబడులకు తెలంగాణ అనుకూలం
- ఐటీ, ఫార్మా రంగాల్లో హైదరాబాద్ సత్తా

తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. కేంద్రం నిర్దేశించిన వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్రం ముందుకు సాగుతోందని చెప్పారు. 2047 నాటికి భారత్ 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకుందని, అందులో తెలంగాణ మూడు ట్రిలియన్ డాలర్ల వాటాను అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ఢిల్లీలోని తాజ్ ప్యాలెస్‌లో నిర్వహించిన ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ సన్నాహక కార్యక్రమంలో ఆయన పెట్టుబడిదారులను ఉద్దేశించి ప్రసంగించారు. తెలంగాణ అభివృద్ధి విషయంలో కేంద్రంతో కలిసి ముందుకు సాగుతామని రేవంత్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి

- మిగతా3లో

పోలీసుల లాఠీలకు భయపడొద్దు

- నవంబర్1న ర్యాలీకి తరలిరండి
- ప్రజలకు రాహుల్ గాంధీ పిలుపు
- ఇండీ కూటమి నవంబర్ 1న తలపెట్టిన చలో ఢిల్లీ ర్యాలీలో ప్రతిఒక్కరూ పాల్గొనాలి
- తమ కుతంత్రాలను ప్రయోగించే దమ్ము బీజేపీకి లేదు
- దేశాన్ని కాపాడుకోవడానికి కలిసికట్టుగా నడుద్దాం

డిజిటల్ మోసాలకు బ్యాంకులే నష్టపరిహారం చెల్లించేలా జవాబుదారీగా చేయాలి

- బ్యాంకులే నష్టపరిహారం చెల్లించాలి
- అసాధారణ లావాదేవీలపై నిఘా
- తగ్గిన డిజిటల్ అరెస్ట్ కేసులు
- విద్యావంతులూ మోసపోతున్నారు
- డిజిటల్ అరెస్టులపై సీజేఐ ఆగ్రహం

టి వృథాపై ఫిర్యాదు చేయండి

- 'పానీ' యాప్‌ను ప్రారంభించిన జలమండలి
- నీటి దుర్వినియోగాన్ని అరికట్టేందుకు కొత్త కార్యక్రమం
- ఫొటోలు, వీడియోలతో ఫిర్యాదు చేసే అవకాశం
- నీటిని వృథా చేస్తే జరిమానాలు
- 'సేవ్ వాటర్ వాలంటీర్'గా నమోదు చేసుకోవచ్చు

నగరంలో నీటి దుర్వినియోగాన్ని అరికట్టేందుకు హైదరాబాద్ జలమండలి ప్రత్యేక చర్యలు చేపట్టింది. ప్రజలను నీటి సంరక్షణలో భాగస్వాములను చేస్తూ 'పానీ' పేరుతో ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్.. జలమండలి ఎండీ అశోక్ రెడ్డితో కలిసి గురువారం జలమండలి కార్యాలయంలో ఈ యాప్‌ను ఆవిష్కరించారు. నీటి వృథాను అరికట్టడంతో పాటు తాగునీటి ప్రాధాన్యంపై

- మిగతా3లో

మహువా మొయిత్రా పిటిషన్ కొట్టివేత

- సెబీకి ఆదేశాలు ఇవ్వలేమన్న సుప్రీం
- కొత్త నియంత్రణ విధానం సృష్టించలేం
- పెట్టుబడిదారుల వివరాలపై వాదనలు
- పారదర్శకతపై పిటిషనర్ ఆందోళన

ఎరుపెక్కిన ఆకాశం..

- ఛత్తీస్‌గఢ్‌లో పలుచోట్ల రక్తవర్ణంలోకి మారిన ఆకాశం
- అర్నబ్ తుపాను ప్రభావంతోనే ఈ పరిస్థితి అని నిపుణుల అంచనా
- 'స్ట్రేంజర్ థింగ్స్' సిరీస్‌తో పోలుస్తూ నెటిజన్ల వైరల్ పోస్టులు
- ఇనుము అధికంగా ఉండే ధూళి కణాలే దీనికి కారణమని వెల్లడి
- ఏపీ తీరాన్ని తాకిన అర్నబ్ తుపాను తీవ్ర నష్టాన్ని మిగిల్చిన వైనం

మార్చి నాటికి భారత్‌లో ఎండలతో 55 వేల మరణాల ముప్పు?

- ఎల్‌నినోపై కొత్త అంచనా!
- మార్చిలోనే ఎక్కువ మరణాలు సంభవించే అవకాశం ఉందని వెల్లడి
- ప్రపంచవ్యాప్తంగా 3.73 లక్షల మరణాల అంచనా
- నైజీరియాలో 56 వేల మరణాల ప్రమాదం ఉందన్న క్లైమేట్ ఇంపాక్ట్ ల్యాబ్
- ఎల్‌నినో ప్రభావం 2027 ప్రారంభం వరకు కొనసాగే అవకాశం

రైతుల ఆత్మహత్యలు పట్టవా?

- రాష్ట్రం కరువులో ఉంటే.. మూసీ సుందరీకరణ ఎందుకు?
- ప్రజల గొంతు నొక్కితే అదేనా పబ్లిక్ హియరింగ్?
- మూసీ ప్రాజెక్టు డీపీఆర్ ఏది?
- 10 టీఎంసీల నీటిని మూసీకి తరలించడంపై ఆగ్రహం
- మూసీ పేరుతో లక్షన్నర కోట్ల దోపిడీకి కుట్ర
- తాగునీటికి కటకట.. సుందరీకరణకు ప్రాధాన్యమా?
- కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ ధ్వజం

550 ఎకరాలు ప్రభుత్వానివే

- మియాపూర్ భూములపై సుప్రీం తీర్పు
- 23 ఏళ్ల వివాదానికి తెర
- ప్రైవేటు వ్యక్తుల అప్పీళ్లు కొట్టివేత
- ప్రభుత్వానికి అనుకూలంగా ధర్మాసనం తీర్పు

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం మియాపూర్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 100, 101కు సంబంధించిన భూ వివాదంలో సుప్రీంకోర్టు కీలకతీర్పు వెలువరించింది. సుమారు 550 ఎకరాలకిపైగా విస్తీర్ణంలో ఉన్న ప్రభుత్వ భూములపై హక్కులు కోరుతూ ప్రైవేట్ వ్యక్తులు దాఖలు చేసిన అప్పీళ్లను కొట్టివేసింది. దీంతో వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములపై

- మిగతా3లో

రబీ సాగుపై ఎల్‌నినో పంజా

- దేశవ్యాప్తంగా 59 శాతం పడిపోయిన గోధుమల సాగు
- ఆందోళనలో రైతులు!
- ఎల్‌నినో ఎఫెక్ట్ రబీ పంటల సాగుపైనా పడింది
- దేశంలో ఈ రబీ పంటల సాగు విస్తీర్ణం 28.26 లక్షల హెక్టార్ల నుంచి 18.02 లక్షల హెక్టార్లకు తగ్గింది

బంగాళాఖాతంలో కొత్త అల్పపీడనం

- అర్నబ్ తుపాను ప్రభావం నుంచి కోలుకోకముందే మరో ముప్పు
- దక్షిణ అండమాన్ సముద్రంలో కొత్త అల్పపీడనం
- రానున్న 48 గంటల్లో వాయుగుండంగా మారే అవకాశం
- నవంబర్ 2, 3 తేదీల్లో ఉత్తర, దక్షిణ కోస్తాంధ్రలో భారీ వర్షాలు
- కొత్త హెచ్చరికతో రైతులు, తీరప్రాంత ప్రజల్లో ఆందోళన

ఎరుపెక్కిన ఆకాశం..

ఛత్తీస్‌గఢ్‌లోని పలు ప్రాంతాల్లో ఆకాశం అకస్మాత్తుగా రక్తవర్ణంలోకి మారడం తీవ్ర కలకలం రేపింది. దంతెవాడ, కిరండోల్ వంటి ప్రదేశాల్లో నింగి ఎర్రగా మారిన దృశ్యాలు ఇప్పుడు ఇంటర్నెట్‌లో వైరల్ అవుతున్నాయి. అర్నబ్ తుపాను కారణంగానే వాతావరణంలో ఈ వింత మార్పు చోటుచేసు కుందని స్థానికులు, నెటిజన్లు అభిప్రాయపడు తున్నారు. అయితే, ఆకాశం ఎర్రగా మారడానికి, తుపానుకు మధ్య ఉన్న సంబంధంపై అధికారికంగా ఎటువంటి ధ్రువీకరణ లేదు.తుపాను సమయంలో బలమైన గాలులు వీచినప్పుడు భారీ మొత్తంలో ధూళి, ఇసుక, ముఖ్యంగా ఇనుము అధికంగా ఉండే ఎర్రమట్టి గాలిలోకి లేస్తాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు. 'న్యూయార్క్ టైమ్స్' కథనం ప్రకారం.. ఈ ధూళి కణాలు వాతావరణంలోని పైపొరల్లోకి చేరడం వల్ల ఆకాశం అసాధారణంగా ఎర్రటి రంగులో కనిపిస్తుంది. అర్నబ్ తుపాను విషయంలోనూ ఇదే జరిగి ఉండవచ్చని భావిస్తున్నారు. ఈ భయానక దృశ్యాలు సోషల్ మీడియాలో

సృజనాత్మక చర్చకు దారితీశాయి. ప్రముఖ నెట్‌ఫ్లిక్స్ సిరీస్ 'స్ట్రేంజర్ థింగ్స్'లోని 'అప్‌సైడ్ డౌన్' ప్రపంచాన్ని గుర్తుచేస్తోందని ఒక యూజర్ కామెంట్ చేయగా, 'వెక్నా వస్తున్నాడు' అంటూ మరో యూజర్ పోస్ట్ చేశారు. మరికొందరు దీన్ని 'ఈవిల్ డెడ్' సినిమా సెట్‌తో పోల్చారు. అయితే, కొందరు మాత్రం ఇది ప్రమాదకరమైన సంకేతం కావచ్చని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.

ఇలాంటి ఘటనే ఈ ఏడాది మే నెలలో ఆస్ట్రేలియాలోనూ చోటుచేసుకుంది. 'నరెల్లే' తుపాను పశ్చిమ ఆస్ట్రేలియాలోని డెన్‌హామ్‌ను తాకినప్పుడు ఆకాశం ఇలాగే ఎర్రగా మారింది. అమెరికాకు చెందిన నేషనల్ ఓషియానిక్ అండ్ అట్మాస్ఫియరిక్ అడ్మినిస్ట్రేషన్ ప్రకారం, ఆస్ట్రేలియాలోని ఆ ప్రాంత నేలల్లో ఇనుము శాతం అధికంగా ఉంటుంది. తుపాను గాలుల వల్ల ఈ మట్టి గాలిలో కలిసి ఆక్సీకరణకు గురైనప్పుడు, ఆకాశం అంగారక గ్రహంలా ఎరుపు రంగులోకి కనిపిస్తుంది. కాగా, 'అత్యంత తీవ్రమైన తుపాను'గా భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వర్గీకరించిన అర్నబ్ తుపాను, అక్టోబర్ 28న గంటకు 130 కిలోమీటర్ల వేగంతో ఆంధ్రప్రదేశ్ తీరాన్ని దాటింది. దీని ప్రభావంతో భారీ వృక్షాలు నేలకూలాయి, పంటలు, ఇళ్లు నీట మునిగాయి. రవాణా, విద్యుత్ వ్యవస్థలకు తీవ్ర అంతరాయం కలగడంతో పాటు, మత్స్యకార కార్యకలాపాలు పూర్తిగా నిలిచిపోయాయి.

రబీ సాగుపై ఎల్‌నినో పంజా

వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావం దేశంలో వ్యవసాయ రంగంపై ఆందోళన పెంచుతున్నాయి. ఇప్పటికే ఖరీఫ్ (వర్షాకాలం) పంటల సీజన్‌ను అతలాకుతలం చేసిన ఎల్‌నినో ప్రభావం ఇప్పుడు రబీ (శీతాకాలం) పంటలపైనా తీవ్రంగా పడుతోంది. ఈ ఏడాది రుతుపవనాల సీజన్‌లో సాధారణం కంటే 13 శాతం తక్కువ వర్షపాతం నమోదు కావడంతో వాతావరణ సమతుల్యత పూర్తిగా దెబ్బతింది. దీని వల్ల పొలాల్లో తగినంత తేమ లేక రైతులు సాగు పనుల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నేలలో తేమ తగ్గడం సహా సాగునీటి లభ్యతపై ఆందోళనల కారణంగా గోధుమలు, శనగలు సహా పలు పంటల సాగు నెమ్మదించింది. ఈ ఎల్‌నినో- రబీ పంటల విత్తనాలు వేసే ప్రక్రియను తీవ్రంగా ప్రభావితం చేసింది. కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ తాజాగా విడుదల చేసిన నివేదిక ఈ ఆందోళనకరమైన పరిస్థితుల్ని కళ్లకు కట్టింది.

సగానికిపైగా పడిపోయిన గోధుమల సాగు

సాధారణంగా గోధుమల సాగు కాలం దేశంలో అక్టోబర్ నుంచి నవంబర్ వరకు ఉంటుంది. మార్చి- ఏప్రిల్ నాటికి కోతకు వస్తుంది. అయితే కేంద్ర వ్యవసాయ శాఖ రిపోర్ట్ ప్రకారం గత పంటల కాలం (2025-26) అక్టోబర్ 23వ తేదీ గణాంకాలతో పోలిస్తే, ప్రస్తుత పంటల సంవత్సరంలో (2026-27) గోధుమల సాగు విస్తీర్ణం ఏకంగా 59 శాతం క్షీణించింది. గతేడాది ఇదే సమయానికి దేశంలోని వివిధ రాష్ట్రాల్లో 27 వేల (0.27 లక్షలు) హెక్టార్లలో గోధుమ విత్తనాలు వేయగా, ఈసారి చూస్తే అది కేవలం 11 వేల (0.11 లక్షలు) హెక్టార్లకే పరిమితమైంది. గోధుమలతో పాటు

శనగలు, అన్ని రకాల పప్పుధాన్యాల సాగు విస్తీర్ణం కూడా భారీగా పడిపోయింది. గతేడాది అక్టోబర్ 23 నాటికి 3.77 లక్షల హెక్టార్లలో శనగలు సాగు చేయగా, ఈసారి 2.21 లక్షల హెక్టార్లకే పరిమితమైంది. పప్పుధాన్యాలు, నూనె గింజల సాగు తగ్గడం కూడా ఆహార సరఫరాపై ప్రభావం చూపొచ్చనే ఆందోళన వ్యక్తమవుతోంది.

రాజస్థాన్‌లోనే 58 శాతం తగ్గిన రబీ సాగు

రాజస్థాన్ రాష్ట్రంలో రబీ పంటల సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గింది. గోధుమలు, ఆవాలు, బార్లీ, శనగలు, కందులు, బఠానీలు వంటి పంటలు కలిగి గతేడాది ఇక్కడ అక్టోబర్ 23 నాటికి 14.13 లక్షల హెక్టార్లలో సాగు చేశారు. ఈ ఏడాది అదే తేదీ నాటికి చూస్తే 5.93 లక్షల హెక్టార్లలోనే సాగు జరిగింది. ఇక్కడ రికార్డు స్థాయిలో 8.21 లక్షల హెక్టార్ల మేర తగ్గుదల నమోదైంది. ఇది దాదాపు 58 శాతానికి సమానం. తమిళనాడులో కూడా రబీ సాగు విస్తీర్ణం సగానికి సగం తగ్గింది. యూపీలో స్వల్పంగా ప్రభావం కనిపిస్తోంది. మధ్యప్రదేశ్‌లో గతేడాది 0.20 లక్షల హెక్టార్లలో రబీ సాగు కాగా, ఈసారి అసలు నమోదు కాలేదు. ఉత్తరాఖండ్‌లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. కేరళంలో గతేడాది 0.14 లక్షల హెక్టార్లతో పోలిస్తే ఈసారి 0.11 లక్షల హెక్టార్లలో సాగు నమోదైంది. ఇలా దేశవ్యాప్తంగా 2026, అక్టోబర్ 23 వ తేదీ నాటికి చూస్తే రబీ పంటల మొత్తం సాగు విస్తీర్ణం 18.02 లక్షల హెక్టార్లుగా ఉంది. గతేడాది ఇదే తేదీ నాటికి ఇది ఏకంగా 28.26 లక్షల హెక్టార్లుగా ఉండటం గమనార్హం. ఎల్‌నినో కారణాలతో ఈసారి 10.24 లక్షల హెక్టార్ల వరకు తగ్గుదల నమోదైంది. ఈసారి శీతాకాలంలో వరి సాగు విస్తీర్ణం కూడా సగానికి సగం తగ్గింది. ఇదిలా ఉండగా, జొన్న, సజ్జ, రాగులు, ఇతర చిరుధాన్యాలు వంటి వాటి సాగు విస్తీర్ణం మాత్రం 13 వేల హెక్టార్ల నుంచి ఈసారి 23 వేల హెక్టార్లకు పెరగడం విశేషం. అయితే అన్ని రాష్ట్రాల్లో సాగు తగ్గలేదు. కర్ణాటకలో రబీ పంటల సాగు విస్తీర్ణం 1.80 లక్షల హెక్టార్ల నుంచి 1.91 లక్షల హెక్టార్లకు పెరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో కూడా 0.23 లక్షల హెక్టార్లతో పోలిస్తే ఈసారి 0.37 లక్షల హెక్టార్లలో సాగు నమోదైంది. భారత వాతావరణ శాఖ గణాంకాల ప్రకారం దేశంలో రుతుపవనాల సీజన్‌లో జూన్- సెప్టెంబర్ మధ్య దేశంలో సాధారణం కంటే 13 శాతం తక్కువ వర్షపాతం నమోదైంది. పంజాబ్‌లో సాధారణం కంటే 38 శాతం, రాజస్థాన్‌లో 22 శాతం తక్కువ వర్షపాతం నమోదైంది. సెప్టెంబర్ చివరినాటికి ఈ రాష్ట్రాల్లోని జలాశయాల్లో నీటి నిల్వలు కూడా తక్కువగా ఉన్నాయి. దేశంలోని మొత్తం గోధుమ సాగు విస్తీర్ణంలో పంజాబ్, రాజస్థాన్ రాష్ట్రాల వాటానే 31 శాతంగా ఉండగా, ఈ రాష్ట్రాల్లోనే ఇప్పుడు ఎక్కువగా సాగు విస్తీర్ణం తగ్గడం ఆందోళన కలిగిస్తోంది.

పోలీసుల లాఠీలకు భయపడొద్దు

నవంబర్ 1న ఇండీ కూటమి తలపెట్టిన చలో దిల్లీ ర్యాలీలో ప్రతిఒక్కరూ పాల్గొనాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు. పోలీసులు, లాఠీలకు భయపడాల్సిన అవసరం లేదన్నారు. తమ కుతంత్రాలను ప్రయోగించే దమ్ము బీజేపీకి లేదన్నారు. రాజ్యాంగాన్ని రక్షించుకోవటానికి, దేశాన్ని కాపాడుకోవడానికి కలిసికట్టుగా నడుద్దామని రాహుల్ గాంధీ అన్నారు. ముఖ్యంగా రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా విద్యార్థి సంఘాలన్నీ ఈ మార్చ్‌లో పాల్గొనాలని కోరారు. ఇదో అద్భుతమైన మార్చ్ కాబోతుందని అన్నారు. ఇది కేవలం ఒక నిరసన మాత్రమే కాదని, ఈ దేశ ఆత్మ కోసం చేస్తున్న ప్రదర్శనగా రాహుల్ గాంధీ అభివర్ణించారు. "చలో దిల్లీ రాంలీలా మార్చ్, ఇది ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి, ఓటు చోరీని అరికట్టడానికి, రాజ్యాంగాన్ని రక్షించడానికి చేపట్టిన పాదయాత్ర. ఇది ఏ ఒక్క రాజకీయ పార్టీది కాదు, ఇది భారతదేశ ఆత్మ పాదయాత్ర. నరేంద్ర మోదీ, అమిత్ షా, జ్ఞానేష్ కుమార్‌లతో విసిగిపోయిన ప్రజలందరూ, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరుకునేవారు, రాజ్యాంగాన్ని రక్షించాలని కోరుకునే వారందరూ రావాలి. పోలీసులు, లాఠీల గురించి భయపడకండి. కుతంత్రాలను ప్రయోగించే దమ్ము బీజేపీకి లేదు. మాతో కవాతు చేయండి. రాజ్యాంగాన్ని, దేశాన్ని రక్షించడానికి మనం కలిసి నడుద్దాం. ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఇది దేశం కోసం జరుగుతున్న యాత్ర, ఇది మీ యాత్ర. మీరందరూ రండి మనమందరం కలిసి రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని

కాపాడుకుందాం. భారతదేశంపై దాడి జరుగుతోందని, భావ వ్యక్తీకరణపై, ఆలోచనలపై, దాడి జరుగుతోందని మీరు భావిస్తే రాజకీయలతో సంబంధం లేకుండా వచ్చి మాతో చేరండి. ఇది ఒక అద్భుతమైన యాత్ర కానుంది. ఇది మన దేశ ఆత్మను కాపాడేందుకు జరుగుతున్న యాత్ర."

ఖర్గే నివాసంలో ఇండీ కూటమి నేతల మీటింగ్

మరోవైపు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో 'ఇండీ' కూటమికి చెందిన ఎంపీలు సమావేశమయ్యారు. ఖర్గేతో పాటు ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్?, గౌరవ్ గొగోయ్? సహా ఇతర పార్టీల నేతలు పాల్గొన్నారు. శుక్రవారం జరగబోయే 'మాక్ పార్లమెంట్'తో పాటు ర్యాలీ ఏర్పాట్లపై చర్చించారు. మాక్? పార్లమెంట్?లో ప్రధాన ఎన్నికల కమిషనర్ (జజుజ) జ్ఞానేష్ కుమార్‌పై ప్రతీకాత్మకంగా 'అభిశంసన' ప్రక్రియను చేపట్టాలని వారు భావిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని పార్లమెంటరీ కార్యకలాపాల తరహాలో నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తం ప్రక్రియ ఒక పార్లమెంటు సమావేశంలా ఉంటుందని, ఇందులో అధికార, ప్రతిపక్షాలు ఉంటాయని పార్టీ వర్గాలు చెప్పాయి. సుమారు 40 మంది వక్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఉందని సమాచారం. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గే ఈ కార్యక్రమంలో ప్రసంగించనున్నారు. మాజీ లోక్‌సభ స్పీకర్ మీరా కుమార్ ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. ఈ 'మాక్ పార్లమెంట్' తర్వాత నవంబర్ 1న భారీ బహిరంగ సభ (ర్యాలీ) జరగనుంది.

అనేది దేశంలోని మెజారిటీ వర్గాల ప్రజల రాజ్యాంగబద్ధమైన ఓటు హక్కును లాక్కోవడానికి ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా పన్నిన ఒక 'కుట్ర' అని కాంగ్రెస్ ఆరోపించింది. ఈ కుట్రను ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ అమలు చేశారని విమర్శించింది. సీఈసీ జ్ఞానేష్? కుమార్ పదవి నుంచి వైదొలగాలని, ూ×=ను నిలిపివేయాలని, ఈసీఐనెట్ పోర్టల్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జ్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ ఎక్స్? వేదికగా తెలిపారు. ఎస్ఐఆర్ పూర్తయిన లేదా కొనసాగుతున్న కనీసం ఆరు రాష్ట్రాల్లో, ఇప్పటివరకు గుర్తించిన అనుమానిత విదేశీయుల సంఖ్య సుమారుగా 1,600 మంది ఓటర్లతో పోలిస్తే చాలా తక్కువ అంటూ పేర్కొన్న మీడియా నివేదికను పోస్ట్ చేశారు.

బంగాళాఖాతంలో కొత్త అల్పపీడనం..

'అర్నబ్' తుపాను సృష్టించిన విధ్వంసం నుంచి ఆంధ్రప్రదేశ్ కోస్తా తీరం ఇంకా కోలుకోకముందే మరో ముప్పు పొంచి ఉంది. బంగాళాఖాతంలో కొత్తగా ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారి రాష్ట్రం వైపు కదిలే అవకాశం ఉండటంతో తీర ప్రాంత ప్రజలు, రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించిన తాజా సమాచారం ప్రకారం, దక్షిణ అండమాన్ సముద్రం పరిసర ప్రాంతాల్లో ఒక అల్పపీడనం ఏర్పడింది. ఇది రానున్న 24 గంటల్లో పశ్చిమ-వాయవ్య దిశగా పయనిస్తూ తీవ్ర అల్పపీడనంగా బలపడనుంది. ఆ తర్వాత మరో 24 గంటల్లో ఆగ్నేయ బంగాళాఖాతంలో వాయుగుండంగా కేంద్రీకృతమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ వాతావరణ వ్యవస్థ మరింత బలపడి ఆంధ్రప్రదేశ్ తీరం వైపు పయనించే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీని ప్రభావంతో నవంబర్ 2, 3 తేదీల్లో ఉత్తర, దక్షిణ కోస్తాంధ్ర జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇప్పటికే 'అర్నబ్' తుపాను కారణంగా పంట నష్టం, ఆస్తి నష్టంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న కోస్తా జిల్లాల ప్రజలను ఈ కొత్త హెచ్చరిక మరింత ఆందోళనకు గురిచేస్తోంది. రానున్న రోజుల్లో దీని తీవ్రత, కదలికలపై మరింత స్పష్టత వస్తుందని అధికారులు పేర్కొన్నారు.

డిజిటల్ మోసాలకు బ్యాంకులే నష్టపరిహారం చెల్లించేలా జవాబుదారీగా చేయాలి

డిజిటల్ మోసాలు పెరుగుతున్న వేళ సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. డిజిటల్ మోసాల బాధితులకు నష్ట పరిహారం చెల్లించేలా బ్యాంకులను జవాబుదారీగా చేయాలని చెప్పింది. ఒకవేళ బ్యాంక్? తగిన శ్రద్ధ వహించడంలో విఫలమవడం వల్లే మోసం జరిగినట్లు రుజువైతే, డిజిటల్ అరెస్టుల వంటి నేరాల బాధితులకు వారు కోల్పోయిన మొత్తాన్నైనా నష్టపరిహారంగా అందించాలని ఆదేశించింది. బాధితులకు తగిన నష్టపరిహారం అందించేందుకు ప్రతిపాదిత నియంత్రణ చట్రం తప్పనిసరిగా నిబంధనలు కల్పించాలని ధర్మాసనం స్పష్టం చేసింది. డిజిటల్ అరెస్ట్ కుంభకోణం అంశంపై సుమోటోగా విచారణ జరిపిన సీజేఐ జస్టిస్? సూర్యకాంత్, జస్టిస్ జయమాల్య బాగ్చి, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు వ్యాఖ్యానించింది. డిసెంబర్ 31 నాటికి అమల్లోకి రానున్న ఆర్‌బీఐ కేవైసీ సవరణ ఆదేశాలను పరిశీలిస్తామని సుప్రీంకోర్టు తెలిపింది. ప్రతిపాదిత మార్గదర్శకాల పరిధిలోకి వచ్చే ఆర్థిక సంస్థల వివరాలను, బాధితులకు నష్టపరిహారం అందించడానికి పరిశీలిస్తున్న చర్యలను తెలియజేయాలని ధర్మాసనం ఆర్‌బీఐని కోరింది. మోసపోతున్న వినియోగదారుల అసాధారణ లావాదేవీల గురించి సమీపంలోని పోలీస్ స్టేషన్లను అప్రమత్తం చేయడం బ్యాంకుల విధి అని తెలిపింది. ఖాతాదారుని నిర్ధరిత లావాదేవీల సరళికి భిన్నంగా ఉండే అసాధారణ లావాదేవీలను తాత్కాలికంగా నిలిపివేయడం, అనుమానాస్పద కార్యకలాపాలపై ఆటోమేటెడ్ రిపోర్టింగ్, లావాదేవీల ప్రామాణికతను నిర్ధరించడానికి భౌతిక ధ్రువీకరణ వంటి తప్పనిసరి నివారణ చర్యల అవసరాన్ని గుర్తు చేసింది. విచారణ సందర్భంగా కేంద్రం, ఇతర అధికారుల తరఫున హాజరైన అటార్నీ జనరల్ ఆర్. వెంకటరమణి, గత ఏడాదితో పోలిస్తే నమోదైన డిజిటల్ అరెస్టు కేసులు సుమారు 50 శాతం తగ్గాయని కోర్టుకు తెలిపారు. కోర్టు జోక్యం, ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు, విభాగాల సమన్వయ చర్యలు, ప్రజా అవగాహన ప్రచారాల వల్లే ఈ తగ్గుదల సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు.

'విద్యావంతులు డిజిటల్ మోసాలకు ఎలా బలి అవుతున్నారు'

మరోవైపు విద్యావంతులైన పౌరులు కూడా ఇలాంటి డిజిటల్ మోసాలకు ఎలా బలి అవుతున్నారంటూ సుప్రీం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ప్రజా చైతన్య కార్యక్రమాలు, వార్తా కథనాలు, కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ ప్రజలు ఇంకా మోసపోతుండటం పట్ల భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "మేము ఆశ్చర్యపోతున్న విషయం ఏమిటంటే ప్రజలకు ఇంకా ఎందుకు అర్థం కావడం లేదు? బాధితులకు ఏమైంది? ఈ బాధితులు ఇలా ఎలా చిక్కుల్లో పడుతున్నారు? వారికి ఈ ప్రాథమిక విషయం అర్థం కావడం లేదా? మొబైల్‌లో అరెస్టు అవుతామనే భయం ఏమిటి? మీడియాలో దీని గురించి అంతగా ప్రచారం జరుగుతోంది కదా! ఒక ప్రజాస్వామ్య దేశంలో ఉంటూ మొబైల్ ఫోన్ ద్వారానే అరెస్టు చేస్తున్నారని ఎవరైనా ఎలా నమ్మగలరా?" అని అసహనం వ్యక్తం చేశారు. డిజిటల్ అరెస్టులను అరికట్టడానికి చాలా చర్యలు తీసుకుంటున్నప్పటికీ, ఈ సమస్య నిరంతరాయంగా కొనసాగుతోందని తనకు పదేపదే సమాచారం అందుతోందని ఈ కేసులో అమికస్ క్యూరీగా ఉన్న సీనియర్ న్యాయవాది ఎన్.ఎస్. నాప్పినై కోర్టుకు చెప్పారు. గత వారం ఇలాంటి ఘటనతో ఒక మహిళ రూ. 2.5 కోట్లు కోల్పోయిందని ఆమె కోర్టుకు తెలిపారు. "ఈ ప్రాథమిక విషయం వారికి అర్థం కావడం లేదా? మొబైల్ ద్వారా అరెస్టు అవుతామనే భయం ఏమిటి? మొబైల్‌ను గోడకు కొడితే అరెస్టు ఆగిపోతుంది. ప్రజలలో ఏదో లోపం ఉంది. అందులో ఏముందో దేవుడికే తెలియాలి. మిమ్మల్ని మీరే బాధితులుగా చేసుకుంటున్నారు. చదువుకున్న వారందరూ మోసపోతుండటం మాకు నిరాశ కలిగిస్తోంది. మీరే డిజిటల్ పద్ధతిలో అరెస్టు అయితే తర్వాతి తరానికి ఏమి అందిస్తారు? డిజిటల్ అరెస్ట్?పై ఏమైనా ఉత్తర్వులు ఉన్నాయేమో తెలుసుకోవడానికి ప్రజలు కోర్టు వెబ్‌సైట్‌కు కూడా వెళ్లవచ్చు." అని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ అన్నారు.

మార్చి నాటికి భారత్‌లో ఎండలతో 55 వేల మరణాల ముప్పు?

భారత్‌కు ఎల్‌నినో రూపంలో మరో వాతావరణ ముప్పు పొంచి ఉందా? రాబోయే నెలల్లో అసాధారణ ఉష్ణోగ్రతలు ప్రాణనష్టాన్ని పెంచే ప్రమాదం ఉందని తాజా పరిశోధన ఆధారిత అంచనాలు హెచ్చరిస్తున్నాయి. అమెరికాలోని షికాగో విశ్వవిద్యాలయానికి చెందిన 'క్లైమేట్ ఇంపాక్ట్ ల్యాబ్' రూపొందించిన కొత్త ట్రాకర్ ప్రకారం.. 2026 అక్టోబర్ నుంచి 2027 మార్చి వరకు భారత్‌లో అధిక వేడి కారణంగా సాధారణ స్థాయికి మించి సుమారు 55 వేల మరణాలు సంభవించే అవకాశం ఉంది. వీటిలో ఎక్కువ భాగం మార్చిలోనే నమోదయ్యే ప్రమాదం ఉందని అంచనా. ఇది వాతావరణ సమాచారం, ఉష్ణోగ్రతల అంచనాలు, గతంలో వేడికి సంబంధించిన మరణాల మధ్య ఉన్న సంబంధాల ఆధారంగా రూపొందించిన నమూనా అంచనా మాత్రమే. వాస్తవంగా ఎంతమంది మరణిస్తారో ఇది కచ్చితంగా చెప్పడం లేదు. ఎల్‌నినో అంటే పసిఫిక్ మహాసముద్రంలోని మధ్య, తూర్పు ప్రాంతాల్లో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు అసాధారణంగా పెరగడం. దీనివల్ల ప్రపంచవ్యాప్తంగా గాలుల దిశ, వర్షపాతం, ఉష్ణోగ్రతల్లో మార్పులు వస్తాయి. ఈసారి ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉండవచ్చని కొందరు నిపుణులు భావిస్తున్నారు. ప్రపంచ వాతావరణ సంస్థ (డబ్ల్యూఎంఓ) కూడా ఈ ఏడాది ఎల్‌నినో బలంగా ఉందని, డిసెంబర్‌లో గరిష్ఠ స్థాయికి చేరే అవకాశం ఉందని హెచ్చరించింది. దీని ప్రభావాలు 2027 ప్రారంభం వరకు కొనసాగవచ్చని అంచనా. కొత్త ట్రాకర్ అంచనాల ప్రకారం.. అక్టోబర్ నుంచి వచ్చే ఏడాది మార్చి వరకు ప్రపంచవ్యాప్తంగా అధిక వేడి కారణంగా సాధారణ స్థాయికి మించి సుమారు 3.73 లక్షల మరణాలు సంభవించే అవకాశం ఉంది. ఈ ఆరు నెలల కాలంలో నైజీరియాలో 56 వేల మరణాలు, భారత్‌లో 55 వేల మరణాలు సంభవించవచ్చని అంచనా. ఇండోనేషియాలో 29 వేలు, బ్రెజిల్‌లో 19 వేల మరణాలు సంభవించే ప్రమాదం ఉందని ట్రాకర్ పేర్కొంది. అయితే ఈ అంచనాలు మరణాలు తప్పనిసరిగా జరుగుతాయని చెప్పడం లేదు. ముందస్తు హెచ్చరికలు, తాగునీటి సదుపాయాలు, చల్లదనం కల్పించే కేంద్రాలు, బయట పనిచేసే కార్మికులకు రక్షణ, ఆరోగ్య సేవలను మెరుగుపరచడం ద్వారా ప్రాణనష్టాన్ని తగ్గించవచ్చని పరిశోధకులు సూచిస్తున్నారు.

మహువా మొయిత్రా పిటిషన్ కొట్టివేత

దేశ ఆర్థిక మార్కెట్లలో పెట్టుబడులకు సంబంధించి సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఆల్టర్నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్, ఫారిన్ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్ల పోర్ట్‌ఫోలియోలు, వాటి అసలు లబ్ధిదారుల వివరాలను బహిర్గతం చేయాలని సెబీని ఆదేశించలేమని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ మేరకు ıవీజ ఎంపీ మహువా మొయిత్రా దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఆర్.మహదేవన్, జస్టిస్ డి.కె.ఉపాధ్యాయలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం కొట్టివేసింది. ఒక ఎంపీగా ఈ అంశాన్ని పార్లమెంటులో ఎందుకు లేవనెత్తలేదని, అక్కడ ఎందుకు చర్చ కోరలేదని ధర్మాసనం ప్రశ్నించింది. పెట్టుబడిదారుల వివరాలను బహిర్గతం చేయటానికి ప్రస్తుతం చట్టపరమైన వ్యవస్థ కానీ ఫ్రేమ్‌వర్క్ లేదని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఇందుకోసం కోర్టు ఒక కొత్త నియంత్రణ ఫ్రేమ్‌వర్క్‌ను సృష్టించాల్సి ఉంటుందని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 కింద తనకు ఉన్న అధికార పరిధిని ఉపయోగించి కోర్టు అలాంటి పనిని చేయలేదని చెప్పింది. అయినా సెబీకి ఆదేశాలు ఇవ్వొచ్చని పిటిషనర్ తరఫు న్యాయవాదులు తెలిపారు. ఈ ఫండ్స్ వెనక ఉన్న అసలు వ్యక్తులు కంపెనీల షేర్ల విలువను అమాంతం పెంచి అమాయక పెట్టుబడిదారులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. అందువల్ల అసలు లబ్ధిదారుల వివరాలు వెల్లడించేలా ఆదేశించాలని కోరారు. కంపెనీల్లో జరుగుతున్న భారీ పెట్టుబడుల వెనుక ఎవరున్నారో తెలుసుకునే హక్కు సాధారణ పెట్టుబడిదారులకు ఉండాలని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా విదేశీ సంస్థల ద్వారా అస్పష్టమైన మార్గాల్లో పెట్టుబడులు వచ్చినప్పుడు ఇది మరింత ముఖ్యమని పిటిషనర్ తరఫు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ వాదించారు. అపారదర్శక ఆర్థిక సాధనాల ద్వారా స్టాక్ మార్కెట్‌ను తారుమారు చేసే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సెబీ అనేది సెక్యూరిటీ మార్కెట్లను నియంత్రించే సంస్థ అని, ఏఐఎఫ్, ఎఫ్‌పీఐల కార్యకలాపాలను పర్యవేక్షించడం దాని బాధ్యత అని పేర్కొన్నారు. అయితే, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా అంతిమ లబ్ధిదారుల వివరాలను వెల్లడించడం అవసరమని కోర్టు భావిస్తే, మార్కెట్‌లోని పెట్టుబడుల వెనుక ఎవరున్నారో పౌరులు తెలుసుకునేందుకు వీలుగా ఆదేశించవచ్చని భూషణ్ కోర్టుకు చెప్పారు. ఈ సమస్య కేవలం సెబీ వద్ద సమాచారం ఉండటం లేదా లేకపోవడానికి సంబంధించినది మాత్రమే కాదన్నారు. షేర్లను ఎవరు కొనుగోలు చేస్తున్నారు, విక్రయిస్తున్నారు? ఆ పెట్టుబడుల వల్ల అంతిమంగా ఎవరు లబ్ధి పొందుతున్నారు

నంద్యాల జిల్లాలో కరువు పరిస్థితుల పరిశీలనకు కేంద్ర బృందం పర్యటన

జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా

నంద్యాల బ్యూరో, అక్టోబర్ 30(నంది పత్రిక): జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పంట నష్టాలు, వ్యవసాయ పరిస్థితులను అంచనా వేసేందుకు కేంద్ర బృందం నవంబర్ 3వ తేదీన నంద్యాల జిల్లాలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా కలెక్టర్ డి ఆర్ ఓ రాము నాయక్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్వర్లుతో కలిసి నంద్యాల జిల్లాలో కరువు పరిస్థితుల పరిశీలన నిమిత్తం కేంద్ర బృందం పర్యటన పై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కేంద్ర బృందం బ్రాహ్మణ కొట్కూరు ప్రాంతంలో మొక్కజొన్న, కంది పంటలను పరిశీలించి, పంటల ప్రస్తుత పరిస్థితి, వర్షాభావ ప్రభావం, రైతులకు కలిగిన నష్టాలను కేంద్ర బృందం అంచనా వేయనుందనీ అన్నారు. అనంతరం నందికొట్కూరు ప్రాంతంలో పర్యటించి పంటల పరిస్థితిని పరిశీలించడంతో పాటు స్థానిక రైతులు, ప్రజాప్రతినిధులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోనున్నారని తెలిపారు. అనంతరం, సంబంధిత అధికారులు పాములపాడు మండలంలోని కృష్ణారావుపేట, ఎర్రగూడూరు, రుద్రవరం గ్రామాల్లో పంట నష్టానికి గురైన వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి, పంటల పరిస్థితిని పరిశీలిస్తారు . అలాగే ఆత్మకూరులో ఏర్పాటు చేసిన కరువు పరిస్థితులకు సంబంధించిన ఛాయాచిత్ర ప్రదర్శనను సందర్శిస్తారు. ఈ పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని, కేంద్ర బృందానికి అవసరమైన సమాచారాన్ని సమగ్రంగా అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతులతో కేంద్ర బృందం జరిపే సమావేశాలు, పంటల పరిస్థితి, క్షేత్రస్థాయిలో గుర్తించిన సమస్యలకు సంబంధించిన వివరాలను పారదర్శకంగా నమోదు చేయాలని అన్నారు. కేంద్ర బృందానికి పంటల పరిస్థితి, కరువు తీవ్రత, రైతుల ఇబ్బందులను వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా వివరించేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు.

కడమల కాల్వ నాయకులతో తులసిరెడ్డి మంతనాలు

బండి ఆత్మకూరు నంది పత్రిక అక్టోబర్ 30: తెలుగుదేశం పార్టీ గ్రామస్థాయి నాయకులతో బండి ఆత్మకూరు మండల తెలుగుదేశం పార్టీ జడ్పిటిసి అభ్యర్థి తాతిరెడ్డి తులసి రెడ్డి రాజకీయమంతనాలు జరిపారు. శుక్రవారం కడమల కాల్వ గ్రామంలోని శివనంది ఆలయంలో తులసి రెడ్డి పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఉన్న రాజకీయ పెద్దలను పిలిపించుకొని మాట్లాడారు. రాజకీయాలలో 15 సంవత్సరాల పాటు సుదీర్ఘ అనుభవం ఉన్న కావేటి సుబ్బ లక్ష్మయ్య ను కూడా తులసి రెడ్డి పిలిపించుకొని మాట్లాడారు. కొద్ది నెలల క్రితం సుబ్బ లక్ష్మయ్య భార్యావియోగానికి గురి కావడంతో అప్పటినుండి రాజకీయాలకు దూరంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో అభ్యర్థి తులసి రెడ్డి సుబ్బ లక్ష్మయ్యను పిలిపించుకొని మాట్లాడడం రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకుంది. సుబ్బ లక్ష్మయ్య సూచనలను సలహాలను పాటించి, పార్టీ అభివృద్ధి కొరకు అందరూ కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులకు సూచించారు. జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు అందరూ సహకరించాలని, రాబోవు రోజులలో గ్రామాల అభివృద్ధి విషయంలో తనవంతు సహకారం అందరికీ ఉంటుందని తులసి రెడ్డి నాయకులకు సూచించారు.

పెద్దదేవలాపురంలో నాయకుల మధ్య సఖ్యత బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న పెద్ద దేవలాపురం గ్రామంలో నాయకుల మధ్య సఖ్యత కుదిరింది. ఈ గ్రామంలో కూటమి ప్రభుత్వంలో భాగంగా భారతీయ జనతా పార్టీకి చెందిన రమణా నాయక్ కు ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం లభించింది. ఈ విషయంలో టిడిపి, బిజెపి నాయకుల మధ్య సమన్వయ లోపం ఏర్పడింది. దీనిని గుర్తించిన నాయకులు శుక్రవారం వారి ఇరువురి మధ్య సఖ్యత కుదిరించారు. తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు కంచర్ల సురేష్ రెడ్డి, బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బిజ్జం సుబ్బారెడ్డి, క్లస్టర్ లింగారెడ్డి, పార్టీ మాజీ కన్వీనర్ నందిపాటి నరసింహారెడ్డి, తదితరులు పెద్దదేవలాపురం గ్రామానికి చేరుకొని సమన్వయం కుదిరించారు. రాబోవు ఎన్నికలలో బిజెపి అభ్యర్థికి మద్దతు ఇచ్చి గెలిపించాలని నాయకులు గ్రామంలోని టిడిపి నాయకులకు విజ్ఞప్తి చేశారు.

ఎల్ నినో త్రివరతపై జరిగే నష్టాలపై రైతులకు అవగాహన

ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 30 నంది పత్రిక ఆళ్లగడ్డ మండలం నల్లగట్ల, జి జంబులదిన్నె గ్రామాలలో శుక్రవారం ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు. పొలం సంరక్షణలో భాగంగా రైతులకు జొన్న, మినుము, శనగ, కంది పంటల గురించి యాజమాన్య పద్ధతులు, చీడపీడల నివారణ,ఎల్ నినో తీవ్రత కలిగే నష్టాన్ని తగ్గించుకోవడం గురించి అధికారులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఏ ఆర్ ఎస్ శాస్త్రవేత్తలు నీలిమ,వెంకటరమణ మరియు రాష్ట్రంవెంద్ర,డిడిఏ చెన్నమ్మ, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు

13వ వార్డు ప్రజల ఆశీర్వాదంతో మరోసారి సేవ చేసే అవకాశం కల్పించండి

గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 75 శాతం నెరవేర్చా..

ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉన్నా: 13వ వార్డు టీడీపీ కౌన్సిలర్ అభ్యర్థి మాజీ కౌన్సిలర్ కండె శ్యామ్ సుందర్ లాల్.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలి.. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

నంద్యాల సిటీ బ్యూరో అక్టోబర్ 30 (నంది పత్రిక) నంద్యాల మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగింపు దశకు చేరుకున్న నేపథ్యంలో 13వ వార్డు టీడీపీ కౌన్సిలర్ అభ్యర్థి మీడియా సమావేశం నిర్వహించి వార్డు ప్రజలకు, జర్నలిస్టు మిత్రులకు ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. గత ఎన్నికల్లో తనకు అండగా నిలిచిన జర్నలిస్టు సోదరులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఈసారి కూడా కుటుంబ సభ్యుడిగా భావించి తనవిజయానికి సహకరించాలని కోరారు. గత ఎన్నికల్లో పోటీ చేసిన సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల్లో దాదాపు 75 శాతం నెరవేర్చిన తర్వాతే మరోసారి ఓట్లు అడిగేందుకు ప్రజల ముందుకు వచ్చానని తెలిపారు. వార్డులోని ప్రజలు తన సేవలను గుర్తించి సానుకూలంగా స్పందిస్తున్నారని, గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చినందుకు అభినందిస్తున్నారని పేర్కొన్నారు. తాను గత 45 సంవత్సరాలుగా నంద్యాల పట్టణంలో వ్యాపారం చేస్తున్నానని, స్థానిక ప్రజలతో తనకు సుదీర్ఘ అనుబంధం ఉందన్నారు. రాజకీయాల్లోకి వచ్చింది పదవుల కోసం కాదని, ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతోనే ముందుకు వచ్చానని తెలిపారు. గత ఐదేళ్లలో కులమతాలకు అతీతంగా పేదలకు వైద్య సహాయం, అవసరమైన మందుల పంపిణీ, విద్యార్థులకు చదువులో ఆర్థిక సహాయం అందించానని వివరించారు. కోవిడ్ సమయంలో పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు, చీరలు, శానిటైజర్లు, మాస్కులు పంపిణీ చేసినట్లు గుర్తుచేశారు. అర్ధరాత్రి సమయంలో కూడా ప్రజలు ఫోన్ చేస్తే వెంటనే స్పందించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశానన్నారు.

ప్రతి ఓటు ఎంతో విలువైనది మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి ఓటు కీలకమని, ఉద్యోగాలు, వ్యాపారాల నిమిత్తం ఇతర ప్రాంతాల్లో ఉంటున్న 13వ వార్డు ఓటర్లు సైతం స్వస్థలానికి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా బాలాజీ కాంప్లెక్స్ పరిధిలోని ఓటర్లు తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలన్నారు. గతంలో బాలాజీ జూనియర్ కళాశాలలో ఉన్న పోలింగ్ కేంద్రం ప్రస్తుతం కేశవరెడ్డి స్కూల్లో, అంటే పాత విజయవాణి స్కూల్లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఓటర్లు ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ కేంద్రానికి చేరుకుని ఓటు వేయాలని కోరారు. ఓటు హక్కును వినియోగించుకున్నప్పుడే ప్రజలకు తమ నాయకులను ప్రశ్నించే హక్కు, అధికారం ఉంటుందని పేర్కొన్నారు.

స్నేహపూర్వక వాతావరణంలో ఎన్నికలు జరగాలి ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, అంతిమ నిర్ణయం ఓటర్లదేనని అభ్యర్థి పేర్కొన్నారు. ప్రత్యర్థులు ఎవరైనా సరే పరస్పర గౌరవంతో, సంయమనంతో వ్యవహరించాలని, ఎలాంటి కవ్వింపు చర్యలకు పాల్పడకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలని కోరారు. ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసే చర్యలకు ఎవరూ పాల్పడకూడదని సూచించారు. బాలాజీ కాంప్లెక్స్‌లో వ్యాపారవేత్తలు, ఉద్యోగులు, వివిధ వర్గాల ప్రజలు కలిసి జీవిస్తున్నందున స్నేహపూర్వక ఎన్నికలకు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

కూటమి అభ్యర్థులను గెలిపించండి నంద్యాల పట్టణంలో మంత్రి ఎన్ఎండీ ఫరూక్, ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తున్నారని తెలిపారు. మొత్తం 52 వార్డుల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు. మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి డాక్టర్ బాబన్ సేవలను ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, ఆయన సుదీర్ఘకాలంగా వైద్యుడిగా ప్రజలకు సేవలందించారని, వివాదరహితమైన వ్యక్తిత్వం, నిరాడంబరమైన జీవనశైలి కలిగిన వ్యక్తి అని కొనియాడారు. ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ఆయనకు మంచి గుర్తింపు ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా 13వ వార్డు ప్రజలు తనకు మరోసారి అవకాశం కల్పించి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, అలాగే మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి డాక్టర్ బాబన్‌కు మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. గతంలో తనకు వెన్నెముకలా నిలిచిన వార్డు ప్రజలందరికీ శిరసు వంచి నమస్కరిస్తున్నానని, ఈసారి కూడా వారి ఆశీర్వాదం లభిస్తుందనే నమ్మకం ఉందని అభ్యర్థి ఆశాభావం వ్యక్తం చేశారు.

అగ్రిస్టాక్ డేటాను సమర్థవంతంగా వినియోగించి రైతులకు మెరుగైన సేవలు అందించాలి

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల,అక్టోబర్ 30 : అగ్రిస్టాక్ డేటాను సమర్థవంతంగా వినియోగించి రైతులకు మెరుగైన సేవలు అందించాలనీ జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోనే వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు అగ్రిస్టాక్ అమలు, డేటా నాణ్యత మెరుగుదల, వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అగ్రిస్టాక్ సమాచారాన్ని సమర్థవంతంగా వినియోగించుకునే అంశాలపై జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అధ్యక్షతన జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశం జరిగింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన 18 మంది సభ్యులతో జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ వ్యవసాయ, ఉద్యానవన, రెవెన్యూ, నీటిపారుదల, పౌరసరఫరాలు, మార్కెటింగ్, సహకార, పంచాయతీరాజ్, బ్యాంకింగ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ అగ్రిస్టాక్ ద్వారా రైతుల వివరాలు, భూ రికార్డులు, డిజిటల్ పంటల సర్వే సమాచారాన్ని అనుసంధానం చేయడం, రైతు రిజిస్ట్రీలోని వివరాల ఖచ్చితత్వాన్ని పెంపొందించడం, అర్హులైన రైతులకు ప్రభుత్వ పథకాలు, సేవలను సమర్థవంతంగా అందించడం వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పంటల ప్రణాళిక, నేల ఆరోగ్యానికి అనుగుణంగా ఎరువుల వినియోగం, రైతులకు వ్యవసాయ సలహాలు, పంటల పర్యవేక్షణ, ప్రకృతి వైపరీత్యాల సమయంలో పంట నష్టాల అంచనా, పంటల బీమా, వ్యవసాయ రుణాలు, మార్కెట్ సదుపాయాలు, పంటల కొనుగోలు, నిల్వ, ప్రాసెసింగ్ తదితర అంశాల్లో అగ్రిస్టాక్ డేటాను వినియోగించుకోవాలని సూచించారు. వ్యవసాయ ఉత్పత్తులకు మెరుగైన ధరలు లభించేలా అవసరమైన సమాచారాన్ని రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. కృత్రిమ మేధస్సు సాంకేతికతను అగ్రిస్టాక్ డేటాతో అనుసంధానం చేయడం ద్వారా పంటల దిగుబడి అంచనా, మార్కెట్ సమాచారం, వ్యవసాయ అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడం, రైతులకు మెరుగైన సేవలు అందించడం వంటి వినూత్న అవకాశాలను పరిశీలించాలని తెలిపారు. ప్రతి శాఖ తమ పరిధిలో అగ్రిస్టాక్ డేటాను వినియోగించుకునేందుకు ఆచరణ సాధ్యమైన ప్రతిపాదనలను రూపొందించి, వాటి అమలుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేస్తూ, అగ్రిస్టాక్ సమాచారాన్ని సమర్థవంతంగా వినియోగించి రైతులకు మెరుగైన, పారదర్శకమైన సేవలు అందించడమే జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటీ ప్రధాన లక్ష్యమని అన్నారు.

నంద్యాల పట్టణ ప్రగతి కోసం డాక్టర్ బాబన్ ను, కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీ తో గెలిపించండి: మంత్రి ఫరూక్

డాక్టర్ బాబన్ కు మద్దతు గా డాక్టర్ల కుటుంబ సమావేశం నిర్వహణ

నంద్యాల పట్టణ అభివృద్ధి కోసం అంకిత భావంతో కృషి చేస్తాను: డాక్టర్ బాబన్

తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలు,అభివృద్ధి కూటమి అభ్యర్థులను విజయ పథంలో నడిపిస్తాయి: డాక్టర్ రవి కృష్ణ.

నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 29 . (నంది పత్రిక): నవంబర్ ఒకటవ తేదీన జరగనున్న పురపాలక ఎన్నికలలో చైర్మన్ పదవికి కూటమి తరపున పోటీ చేస్తున్న తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ బాబన్ కు మద్దతు గా గురువారం రాత్రి స్థానిక ఫంక్షన్ హాల్ లో నంద్యాల వైద్యుల కుటుంబాల తో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఐ.ఎమ్.ఎ. రాష్ట్ర మాజీ అధ్యక్షులు, ఐ.ఎమ్.ఎ కేంద్ర కమిటీ సభ్యులు డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్, తెలుగు దేశం పార్టీ పురపాలక చైర్మన్ అభ్యర్థి డాక్టర్ బాబన్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు.నంద్యాల ఆంజనేయ స్వామి ఆలయం చైర్మన్ డాక్టర్ అనిల్ కుమార్, చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ మహమూద్ నిర్వహణలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో మంత్రి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల పట్టణ అభివృద్ధి కోసం కూటమి తరుపున పోటీ చేస్తున్న తెలుగుదేశం పార్టీ చైర్మన్ అభ్యర్థి డాక్టర్ బాబన్ ను, 52 వార్డులలో కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీ గెలిపించాలని పిలుపునిచ్చారు. తాను నంద్యాల అభివృద్ధి కోసం విశేషంగా కృషి చేశానని,ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పరుగులు పెడుతున్నదని,పేదల జీవితాలలో వెలుగులు నింపాలని అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వివరించారు.డాక్టర్ బాబన్ మాట్లాడుతూ నంద్యాల పట్టణ అభివృద్ధి కోసం అంకితభావంతో కృషి చేస్తానని ప్రకటించారు. మంత్రి ఫరూక్ సహకారంతో పట్టణ అభివృద్ధికి పాటుపడతానని హామీ ఇచ్చారు.డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్, మంత్రి ఫరూక్ ల ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం పేదల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి పనులు కూటమి అభ్యర్థులను విజయ పథంలో నడిపిస్తాయని అన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి, ప్రొద్దుటూరు శాసనసభ పార్టీ పరిశీలకులు ఏవిఆర్ ప్రసాద్, సీనియర్ వైద్యులు డాక్టర్ గెలివి సహదేవుడు,ఆంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ డాక్టర్ అనిల్ కుమార్, ఐ.ఎమ్.ఎ. రాష్ట్ర కమిటీ సభ్యురాలు డాక్టర్ వసుధ మాట్లాడుతూ కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నంద్యాల పట్టణ వైద్యులు కుటుంబ సభ్యులతో అధిక సంఖ్యలో హాజరయ్యారు.

సాక్షి విలేకరి పై దాడి అమానుషం

దాడి చేసిన వారిని తక్షణమే అరెస్ట్ చేయాలి

జర్నలిస్ట్ లకు ప్రత్యేక చట్టం ఏర్పాటు చేయాలి

మాలమహానాడు జేఏసీ రాష్ట్ర కార్యదర్శి దస్తగిరి

నంద్యాల అక్టోబర్ 30(నంది పత్రిక):- నంద్యాల జిల్లా ఆత్మకూరు నియోజకవర్గం లో ఆత్మకూరు రూరల్ సాక్షి విలేఖరి సుబ్బారెడ్డి పై దాడి అమానుషమని మాల మహానాడు జేఏసీ రాష్ట్ర కార్యదర్శి దస్తగిరి, మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వైసీ పుల్లయ్య లు ఖండించారు. శుక్రవారం నంద్యాల పట్టణంలోని మాల మహానాడు కార్యాలయంలో వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో విలేకరులపై దాడులు అమానుష్యమని అన్నారు. విలేకరి సుబ్బారెడ్డి పై దాడి చేసిన నిందితులను తక్షణమే కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు, జర్నలిస్టులపై దాడులు జరగకుండా జిల్లా స్థాయిలో హైవర్ కమిటీలను ఏర్పాటు చేయాలని, జర్నలిస్టులకు రాష్ట్ర స్థాయిలో ప్రత్యేకమైన చట్టం తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు బండి దేవాంతకుడు తదితర మాల మహానాడు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటర్లకు డబ్బులు పంపిణీ చేస్తూ 16 మంది వైఎస్ఆర్సిపి నాయకులు పట్టివేత

రూ.1,47,500 నగదు స్వాధీనం చేసుకున్న పట్టణ పోలీసులు

డోన్ నంది పత్రిక అక్టోబర్ 30 డోన్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు డబ్బులు పంపిణీ చేస్తున్నారన్న సమాచారంతో పట్టణ పోలీసులు శుక్రవారం ఉదయం ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో వివిధ ప్రాంతాల్లో ఓటర్లకు నగదు పంపిణీ చేస్తూ ఓటు వేయాలని కోరుతున్న 16 మంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. పోలీసులకు అందిన కచ్చితమైన సమాచారం మేరకు పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఏకకాలంలో తనిఖీలు చేపట్టి నగదు పంపిణీ చేస్తున్న వారిని గుర్తించి పట్టుకున్నట్లు వెల్లడించారు. వారి వద్ద నుంచి మొత్తం రూ.1,47,500 నగదును స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీసులు పటిష్టమైన చర్యలు చేపడుతున్నారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తూ ఓటర్లను డబ్బు, ఇతర ప్రలోభాలతో ప్రభావితం చేయాలని ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పట్టణ సీఐ ఇంతియాజ్ బాషా సూచించారు.

సీనియర్ జర్నలిస్టు 59వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ

నంద్యాల బ్యూరో, అక్టోబర్ 30(నంది పత్రి):- సీనియర్ జర్నలిస్టు కంభం సతీష్ కుమార్ 59వ జన్మదిన వేడుకలను జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జర్నలిజం రంగంలో ఆయన అందిస్తున్న సేవలను పలువురు పాత్రికేయ మిత్రులు కొనియాడారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు కంభం సతీష్ మాట్లాడుతూ.. తన 59వ జన్మదిన వేడుకలను జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఇంత ఆనందంగా, ఆత్మీయంగా నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. జర్నలిస్టు మిత్రులందరూ ఒకచోట చేరి తన పుట్టినరోజును వేడుకగా జరపడం తనకు ఎంతో ఆనందాన్ని, ఆత్మీయతను కలిగించిందని తెలిపారు. తనపై అభిమానంతో విచ్చేసి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ జర్నలిస్టులు, పాత్రికేయ మిత్రులు పాల్గొని కంభం సతీష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

మద్యం దుకాణాలు, బార్లు మూసివేయాలి

జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా

నంద్యాల, అక్టోబర్ 30(నంది పత్రిక):- నంద్యాల జిల్లాలో పట్టణ స్థానిక సంస్థల రెండో సాధారణ ఎన్నికలు2026 నేపథ్యంలో ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా డ్రై డేస్ ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఏపీ ఎక్సైజ్ చట్టం1968లోని సెక్షన్ 20 ప్రకారం ఎన్నికల పోలింగ్, ఓట్ల లెక్కింపు జరిగే ప్రాంతాల్లో మద్యం విక్రయాలను పూర్తిగా నిలిపివేయాలని ఆదేశించారు.

పోలింగ్ సమయంలో 2026 నవంబర్ 1వ తేదీన జరగనున్న పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో అక్టోబర్ 30వ తేదీ సాయంత్రం 5 గంటల నుంచి నవంబర్ 1వ తేదీ అర్ధరాత్రి 12 గంటల వరకు డ్రై డే అమల్లో ఉంటుంది. ఈ నిబంధన నంద్యాల, నందికొట్కూరు, ఆళ్లగడ్డ, ఆత్మకూరు, డోన్ మున్సిపాలిటీల పరిధిలో అమలవుతుంది.

ఓట్ల లెక్కింపు సందర్భంగా: 2026 నవంబర్ 3వ తేదీన జరిగే ఓట్ల లెక్కింపు నేపథ్యంలో అదే రోజు అర్ధరాత్రి 12 గంటల వరకు డ్రై డే అమల్లో ఉంటుంది. ఈ నిబంధన బేతంచెర్ల నగర పంచాయతీ పరిధితో పాటు దాని చుట్టూ 5 కిలోమీటర్ల పరిధిలో అమలులో ఉంటుంది. డ్రై డేస్ సమయంలో సంబంధిత ప్రాంతాల్లో మద్యం విక్రయించే అన్ని దుకాణాలు, బార్లు, కల్లు దుకాణాలను తప్పనిసరిగా మూసివేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఉత్తర్వులను సంబంధిత లైసెన్సుదారులకు పోలీస్ స్టేషన్ల ద్వారా అందజేసి, అమలును పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు.

వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల శుభ్రత కలిగి ఉండాలి...

ఐసిడిఎస్ సూపర్వైజర్

చాగలమర్రి అక్టోబర్ 30 నంది పత్రిక భారత ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధి శాఖ ఆదేశాల మేరకు మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చాగలమర్రి మండలంలోని అంగన్వాడి కేంద్రాలలో శుక్రవారం జన ఆందోళన్, స్వచ్ఛత అభియాన్ ద్వారా ప్రత్యేక ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీల మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల శుభ్రత కలిగి ఉండాలని తెలిపారు. వ్యర్థాలను చెత్త డబ్బాలలో వేయడం, ప్రతి ఒక్కరు పరిసరాలలో మొక్కలను నాటడం వంటి కార్యక్రమాలు నిర్వహించాలని పిల్లల తల్లులకు తెలియజేశారు. భోజనానికి ముందు భోజనం తర్వాత చేతులు శుభ్రపరచుకోవాలన్నారు. స్వచ్ఛభారత్ హరిత భారతి గా రూపుదిద్దుకునే విధంగా ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా చేయాలన్నారు. ఈ కార్యక్రమాలను చాగలమరిలోని 17 వ అంగన్వాడి కేంద్రం తో పాటు 3,1,15,16,18,7,14, కేంద్రాలలో, చెంచు కాలనీ మల్లె వేముల, ఎం తండా, చిన్న వంగలి, మద్దూరు, చింతలచెరువు, కేపీ తాండ, తోడేళ్లపల్లె, చక్రవర్తుల పల్లె, చిన్న బోధనం, పెద్ద బోధనం, ముత్యాలపాడు తదితర అంగన్వాడి కేంద్రాలలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.

కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టుల నిరసన

- ఆత్మకూరు రిపోర్టర్ సుబ్బారెడ్డిపై దాడిని ఖండించిన పలు పాత్రికేయ సంఘాలు
- జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తేవాలని విజ్ఞప్తి
- జిల్లా పరిపాలనాధికారికి వినతిపత్రం సమర్పణ

నంద్యాల సిటీ బ్యూరో అక్టోబర్ 30 (నంది పత్రిక) వార్త సేకరణలో నిమగ్నమయ్యే విలేకరులపై దాడులకు పాల్పడటం సరికాదని జర్నలిస్టు సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఆత్మకూరు సాక్షి రూరల్ రిపోర్టర్ సుబ్బారెడ్డిపై ఈ ఉదయం గుర్తుతెలియని వ్యక్తులు దాడికి పాల్పడటాన్ని నిరసిస్తూ నంద్యాల కలెక్టరేట్ ఎదుట అఖిలపక్ష జర్నలిస్టుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. దాడికి కారణమైన వారిని గుర్తించి చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం కలెక్టరేట్‌లో అందుబాటులో ఉన్న జిల్లా పరిపాలనాధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి. మౌలాలి, జిల్లా ప్రధాన కార్యదర్శి గిరి బాబు సాగర్, ఏపీఎంఎఫ్ జిల్లా అధ్యక్షులు పిట్టం నాగవర్ధన్ రెడ్డి, ఏపీజేపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు శివరామయ్య ఆచారిలు మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు వాస్తవ సమాచారాన్ని చేరవేసే క్రమంలో పాత్రికేయులు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. ప్రచురితమైన వార్తలపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే చట్టబద్ధమైన మార్గాల్లో పరిష్కరించుకోవాలి తప్ప, ఇలాంటి ఘటనలకు పాల్పడటం ఎంతమాత్రం సమర్థనీయం కాదన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జర్నలిస్టుల రక్షణ నిమిత్తం ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కోశాధికారి ఎం. మస్తాన్, జిల్లా ప్రచార కార్యదర్శి సి.హెచ్. రామారావు, ఉపాధ్యక్షులు సుబ్బారాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి చంద్రబాబు, ఏపీబీజేఏ జిల్లా ప్రచార కార్యదర్శి శివరాం, ఏపీజేపీఎస్ రాష్ట్ర కార్యదర్శి విజయ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి యాగంటి, స్టేట్ కమిటీ సభ్యులు రంగన్న గౌడ్, పాత్రికేయులు దస్తగిరి, చంద్ర, వరప్రసాద్, ద్వారక, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

30 సాయంత్రం నుంచి సైలెన్స్ పీరియడ్ అమలు..!

జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్
డా. శ్రీధర్ చెరుకూరి
పోలింగ్ ముగింపునకు 48 గంటల ముందు
నుంచే ఎన్నికల ప్రచారంపై నిషేధం
మద్యం విక్రయాలు, ప్రచార కార్యక్రమాలు, బయటి
వ్యక్తుల సంచారంపై ఆంక్షలు
ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

కడప, బ్యూరో చీఫ్ అక్టోబరు 30 నంది పత్రిక: జిల్లాలో నవంబర్ 1వ తేదీన జరిగే మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో.. శుక్రవారం (30వ తేదీ) సాయంత్రం 5 గంటల నుండి సైలెన్స్ పీరియడ్ (నిశ్శబ్ద కాలం) అమలులోకి తీసుకురావడం జరుగుతోందని.. ఈ సమయంలో ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. ఎన్నికలు ప్రక్రియ ప్రశాంతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగేందుకు పోలింగ్ ముగింపు సమయానికి 48 గంటల ముందు నుంచే సైలెన్స్ పీరియడ్ అమల్లోకి వస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సైలెన్స్ పీరియడ్ లో ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పనిసరిగా పాటించాలని, అందుకు ఎన్నికల సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ప్రజలు సహకరించాలని కోరారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నవంబర్ 1వ తేదీన నిర్వహించనున్న నేపథ్యంలో, అక్టోబరు 30వ తేదీ సాయంత్రం నుంచి ఎన్నికల ప్రచారానికి సంబంధించిన అన్ని కార్యక్రమాలు నిలిపివేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నిశ్శబ్ద కాలంలో బహిరంగ సభలు, ర్యాలీలు, ఊరేగింపులు, ఇంటింటి ప్రచారాలు, ఇతర ప్రచార కార్యక్రమాలు నిర్వహించరాదన్నారు. ఓటర్లను ప్రభావితం చేసే విధంగా ఎలాంటి ప్రచార చర్యలకు పాల్పడకూడదని సూచించారు. పోలింగ్ జరిగే మున్సిపల్ ప్రాంతాల్లో ఓటర్లు కాని బయటి వ్యక్తులు ఉండరాదని, స్థానికేతరులు ఆయా ప్రాంతాలలో వుండకూడదన్నారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధం లేని వ్యక్తులు పోలింగ్ జరిగే ప్రాంతాల్లో సంచరించకుండా సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు.

మద్యం దుకాణాలు, మద్యం విక్రయాలు కూడా నిషిద్ధం...

అలాగే పోలింగ్ ముగింపు సమయానికి 48 గంటల ముందు నుంచే మద్యం దుకాణాలు, మద్యం విక్రయాలను పూర్తిగా నిలిపివేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ నిబంధనలను అన్ని సంబంధిత దుకాణాల యజమానులు తప్పనిసరిగా పాటించాలని, అక్రమంగా మద్యం విక్రయించినా, పంపిణీ చేసినా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో ఓటర్లకు నగదు, మద్యం, ఇతర వస్తువుల పంపిణీ వంటి ప్రలోభాలకు పాల్పడరాదని,

ఎన్నికల ప్రశాంతతకు భంగం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదన్నారు. నిబంధనల అమలుపై పోలీసు, ఎన్నికల అధికారులు నిరంతరం నిఘా ఉంచాలనిసూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ప్రతి ఓటరు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను ప్రతి ఒక్కరూ గౌరవించి, ప్రశాంతమైన ఎన్నికల నిర్వహణకు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

మండగిరి-1 అభివృద్ధే లక్ష్యం.. కూటమి అభ్యర్థుల ముమ్మర ప్రచారం!

ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయం.. గెలిపిస్తే అభివృద్ధికి పెద్దపీట. ఎం.పీ.టి.సీ అభ్యర్థి వెల్లాల రవికిరణ్.

ఆదోని నంది పత్రిక ప్రతినిధి ఆదోని మండలం-1 పరిధిలోని మండగిరి-1లో కూటమి అభ్యర్థులు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. కూటమి తరఫున ఎం.పీ.టి.సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెల్లాల రవికిరణ్‌తో కలిసి జనసేన పార్టీ జెడ్పీటీసీ అభ్యర్థి తాహెర్ వలి ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను కలుసుకుని వారి సమస్యలను తెలుసుకుంటూ, కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు.

తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ సమస్యలపై ప్రత్యేక దృష్టి

ప్రచారం అనంతరం ఎం.పీ.టి.సీ అభ్యర్థి వెల్లాల రవికిరణ్ మాట్లాడుతూ.. మండగిరి-1లో ప్రజలు ప్రధానంగా తాగునీరు, రహదారులు, డ్రైనేజీలు, వీధి దీపాల సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తున్నారని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడమే తమ ప్రధాన లక్ష్యమని, ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపిస్తే ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

మండగిరి-1 అభివృద్ధి కోసమే నా పోటీ.

గత ఇరవై సంవత్సరాలుగా మండగిరి పంచాయతీ వైఎస్సార్‌సీపీ నాయకుల ఆధిపత్యంలో కొనసాగుతోందని రవికిరణ్ విమర్శించారు. మండగిరి-2కు చెందిన నాయకులు మండగిరి-1 వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటూ పెత్తనం చెలాయిస్తున్నారని ఆరోపించారు. ఈ పరిస్థితికి ముగింపు పలికి,

మండగిరి-1 అభివృద్ధిని స్థానికులే ముందుండి సాధించాలనే సంకల్పంతో తాను ఎన్నికల బరిలో నిలిచినట్లు వెల్లడించారు.

కూటమి ప్రభుత్వ సహకారంతో సమస్యల పరిష్కారం

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నందున ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని రవికిరణ్ తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ పీవీ పార్థసారథి, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, జనసేన పార్టీ ఇన్‌చార్జి మల్లప్పన్నల అండదండలు తనకు ఉన్నాయని పేర్కొన్నారు. వారి సహకారంతో మండగిరి-1లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో టీడీపీ నాయకులు, మాజీ ఎంపీపీ మురళి, బాబూరావు, రేవన్, బీజేపీ నాయకులు మధుసూదన శర్మ, లలితమ్మ, మహేష్ నాయక్, నాగేష్‌తో పాటు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రహదారి భద్రత, మాదకద్రవ్యాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి.

రహదారి ప్రమాదాల నివారణ, మాదకద్రవ్యాల నియంత్రణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ జి ఆదేశించారు. దీపావళి సందర్భంగా బాణసంచా దుకాణాలకు అనుమతులు జారీ చేసే ప్రక్రియలో నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో రహదారి భద్రత, మాదకద్రవ్యాల నియంత్రణ, బాణసంచా దుకాణాల అనుమతులు, భద్రతా చర్యలపై అదనపు కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రహదారి ప్రమాదాలను తగ్గించేందుకు ప్రమాదకర ప్రదేశాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగం, ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలను వివరించాలని అధికారులకు సూచించారు. మత్తుపదార్థాల దుష్ప్రభావాలపై ప్రజలకు, యువతకు, విద్యార్థులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు.

యువత వ్యసనాల బారిన పడకుండా సంబం ధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లాలో గంజాయి సాగు, విక్రయాలు, అక్రమ రవాణాను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యాసంస్థల పరిసరాల్లో ప్రత్యేక నిఘా ఉంచాలని స్పష్టం చేశారు. గ్రామ, మండల స్థాయిల్లో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. దీపావళి సందర్భంగా బాణసంచా దుకాణాలు ఏర్పాటు చేసుకునే వ్యాపారులు అగ్నిమాపక శాఖతోపాటు సంబంధిత శాఖల నుంచి నిరభ్యంతర ధ్రువపత్రాలు పొంది, వాటి ఆధారంగా జిల్లా కలెక్టర్ నుంచి తాత్కాలిక లైసెన్సులు తీసుకోవాలని సూచించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పరిశీలించి, నిబంధనల మేరకు అనుమతుల జారీకి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లైసెన్సులు పొందిన తర్వాతే అనుమతించిన ప్రదేశాల్లో దుకాణాలు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. దుకాణాల వద్ద అగ్నిప్రమాద నివారణ పరికరాలు, నీరు, ఇసుక అందుబాటులో ఉంచాలని తెలిపారు.

కస్తూరిబాలో మానసిక ఆరోగ్య దినోత్సవ ముగింపు వేడుకలు

బండి ఆత్మకూరు నంది పత్రిక అక్టోబర్ 30: బండిఆత్మకూరు లోని కస్తూరీ బా బాలికా విద్యాలయంలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవ వేడుకల ముగింపు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ ఆర్. యశోధ, శ్యామ్‌హన్ రెడ్డి , సమగ్ర శిక్ష నంద్యాల జిల్లా జీసీడీఓ టి. జ్యోతి పాల్గొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ భవాని కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ విద్యార్థుల మానసిక ఆరోగ్యం, భావోద్వేగ సమతుల్యత, ఆత్మవిశ్వాసం, ఒత్తిడిని అధిగమించే నైపుణ్యాలు ఎంతో ముఖ్యమని తెలిపారు. విద్యార్థులు తమ సమస్యలను ఉపాధ్యాయులతో, తల్లిదండ్రులతో, కౌన్సిలర్లతో స్వేచ్ఛగా పంచుకోవాలని సూచించారు. మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం ద్వారా విద్యార్థుల్లో సానుకూల ఆలోచనలు, ఆరోగ్యకరమైన ప్రవర్తన, చదువుపై ఆసక్తిని పెంపొందించవచ్చని పేర్కొన్నారు. నంద్యాల జిల్లా డీసీఎంహెచ్ కౌన్సిలర్లు విద్యార్థులకు మానసిక ఆరోగ్యం ప్రాముఖ్యత, ఒత్తిడి నిర్వహణ, భావోద్వేగాల నియంత్రణ, ఆత్మవిశ్వాసం, స్నేహపూర్వక సంబంధాలు మరియు సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనే విధానాలపై అవగాహన కల్పించారు. అవసరమైన సమయంలో కౌన్సెలింగ్ సేవలను వినియోగించుకోవాలని, ఇతరుల భావాలను గౌరవించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మానసిక ఆరోగ్య పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, విద్యార్థులకు సురక్షితమైన, సహాయకరమైన పాఠశాల వాతావరణాన్ని కల్పించడం ద్వారా వారి సమగ్ర వికాసానికి తోడ్పడవచ్చని కార్యక్రమంలో వివరించారు.

ప్రభుత్వ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవాలి..

ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 30 నంది పత్రిక ఆళ్లగడ్డ మండల పరిధిలోని ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలకు సంబంధించి అర్హులైన ఉద్యోగులు ఈనెల 30, 31 తేదీల లో సాయంత్రం లోపు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి హరి గోపాల్ తెలియజేశారు. ఈనెల 5వ తేదీ జరుగుతున్నటువంటి ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల కు సంబంధించి ఉద్యోగస్తులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు ఆళ్లగడ్డ మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బ్యాలెట్ బాక్స్ నందు ఎన్నికల నియమవాలి ప్రకారం తమ ఓటు హక్కు వినియోగించుకోవచ్చన్నారు. ప్రతి ఉద్యోగస్తులు ఈ విషయాన్ని గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి నూర్జహాన్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృదే నా ధ్యేయం.... జడ్పిటిసి అభ్యర్థి

గెలుపే తొలి అడుగు... సమస్యల పరిష్కారమే నా ధ్యేయం...జడ్పిటిసి అభ్యర్థి మాధవరం శాంత కుమారి

గ్రామీణ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

ప్రజల ఆశీస్సులే నా బలం...

జూపాడుబంగ్లా అక్టోబర్ 29 (నంది పత్రిక) మండలంలోని గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని జడ్పిటిసి అభ్యర్థి మాధవరం శాంత కుమారి నంది పత్రిక ప్రతినిధితో అన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు తన గెలుపుకు బాటలు వేస్తాయని ఆమె తెలిపారు. మండలంలో తమ కుటుంబం రాజకీయ కుటుంబంగా పేరుగాంచిం దన్నారు. పారుమంచాల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా మామ మాధవరం ప్రకాశం ఐదు సంవత్సరాలుగా గ్రామాభివృద్ధికి చేసిన కృషిని ఎందరో ప్రశంసించారన్నారు. రాజకీయాలకు అతీతంగా గ్రామ పెద్దలతో గ్రామాభివృద్ధికి కృషి చేయడం జరిగిందన్నారు. తమ కుటుంబం పై నమ్మకంతో జడ్పిటిసి అభ్యర్థిగా ప్రకటించిన నంద్యాల పార్లమెంటు ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి, నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయ సూర్యల ఆశయాలకు అనుగుణంగా పనిచేయడం జరుగుతుందన్నారు. గ్రామాలలో సిసి రోడ్లు, డ్రైనేజీ,తాగునీరు విద్య వైద్యం, తదితర మౌలిక సదుపాయాలు అందరికీ కల్పించే విధంగా కృషి చేస్తానన్నారు. మండలంలో మెట్ట ప్రాంతాల గ్రామాల రైతులకు సాగునీరును ఎత్తిపోతల పథకం ద్వారా అందించేందుకు ప్రభుత్వ పెద్దల ఆశీస్సులతో సాధించేందుకు కృషి చేస్తానన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు స్వయం సమృద్ధి సాధించే దిశగా చేపట్టే సంక్షేమ పథకాల అమలుకు కృషి సలుపుతానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే సూపర్ సిక్స్ పథకాల అమలులో ప్రతి కుటుంబానికి అందించే విధంగా అధికారులతో సమన్వయం చేసుకొని అందించడం జరుగుతుందన్నారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజల, మండల స్థాయి నాయకుల ఆశీస్సులతో ముందుకు సాగడం జరుగుతుందన్నారు. ప్రజలు తమ సమస్యలను చెప్పుకోవడానికి ప్రత్యేకంగా ఎవరికోసం మెత్తుక్కోవాల్సి అవసరం లేకుండా నిరంతరం అందుబాటులో ఉంటా అన్నారు. ప్రజలు తమపై ఉంచే నమ్మకాన్ని బాధ్యతగా స్వీకరించి, ఎన్నికల సమయం మాత్రమే కనిపించి తరువాత దూరమయ్యే ప్రతినిధిగా కాకుండా ఎల్లప్పుడూ ప్రజల మధ్యలో ఉంటూ వారి కష్టసుఖాలలో పాలుపంచుకునే నాయకురాలుగా నిలుస్తానని భరోసా కల్పించారు. అభివృద్ధి అనేది కొందరికే పరిమితం కాకుండా మండలంలోని అన్ని గ్రామాలను సమానంగా చేరాలన్నదే తన ఆలోచనగా పేర్కొన్నారు. ప్రతి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఒకే లక్ష్యం... ఒకే కార్యచరణతో అభ్యర్థి విజయానికి అండగా నిలుస్తున్న వారి సమిష్టి కృషి పార్టీ శ్రేణులలో ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తుంది. కుటుంబ ఐక్యతకు తోడు పార్టీ నాయకులు కార్యకర్తల సమన్వయం ప్రచారానికి మరింత బలాన్నిస్తోంది. . ప్రజలు తనను ఆశీర్వదించి సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించవలసిందిగా ఆమె కోరారు. నా గెలుపు మండల అభివృద్ధికి తొలిమెట్టు అని అన్నారు.

వెంకటాపురం గ్రామంలో వైసీపీ ఎంపీటీసీ అభ్యర్థి ప్రచారం

నంది పత్రిక ఆత్మకూరు శ్రీశైలం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డిలి ఆదేశాల మేరకు ఈరోజు ఆత్మకూరు మండలం వెంకటాపురం గ్రామంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ప్రచార కార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ అభ్యర్థులు,గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారంలో వైసిపి ఎంపిటిసి జడ్పిటిసి అభ్యర్థులు గెలిపించండి వెంకటాపురం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని చెబుతూ వైసిపి ఎంపిటిసి అభ్యర్థి కలిస్తే వెంకటాపురం గ్రామం అభివృద్ధి పదంలో నడిపిస్తామని హామీ ఇస్తూ వైసిపి జెడ్పిటిసి ఎంపిటిసి అభ్యర్థులకు ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని ఓటర్లను అభ్యర్థించడం జరిగింది అందులో భాగంగా అభ్యర్థులు ప్రజలనుకలుసుకుని, గ్రామాభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కుందూరు శివారెడ్డి మాజీ సర్పంచ్ ప్రకాష్ రావు వైసిపి సీనియర్ నాయకులు డి రామచంద్ర రెడ్డి లక్ష్మి రెడ్డి , కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు.

చిన్న యరసాల అభివృద్ధే లక్ష్యం.. స్వతంత్ర అభ్యర్థిగా హర్షవర్ధన్ రెడ్డి పోటీ!

'విండో ఏసీ' గుర్తుపై ఓటేసి గెలిపించండి..

గ్రామ ప్రజలకు అభ్యర్థి విజ్ఞప్తి

పోరుమామిళ్ల, అక్టోబర్ 30 (నంది పత్రిక): చిన్న యరసాల గ్రామ అభివృద్ధే ధ్యేయంగా, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలనే సంకల్పంతో పాలకొలను హర్షవర్ధన్ రెడ్డి స్వతంత్ర ఎంపీటీసీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచారు. నిరుపేదలు, సామాన్య ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే తన ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

సొంత ఊరిపై మమకారం..

ప్రజలకు సేవ చేయాలనే సంకల్పం

జీవనోపాధి నిమిత్తం రామిరెడ్డికుంట ప్రాంతానికి వెళ్లినప్పటికీ, పాలకొలను హర్షవర్ధన్ రెడ్డి కుటుంబానికి చిన్న యరసాల గ్రామంతో విడదీయలేని అనుబంధం ఉంది. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో పాటు సొంత గ్రామంపై ఉన్న మమకారం ఆయనను ప్రజాసేవ వైపు నడిపించింది. గ్రామ ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటూ, గ్రామాభివృద్ధికి తన వంతు కృషి చేయాలనే ఆశయంతో ఎన్నికల బరిలోకి దిగినట్లు తెలిపారు.

ప్రజల ఆశీస్సులే నా బలం.. మద్దతే నా ధైర్యం

చిన్న యరసాల గ్రామ ప్రజల ఆశీస్సులు, ఆదరణ తనకు కొండంత బలమని హర్షవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ఎలాంటి స్వార్థం లేకుండా ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే తాను పోటీ చేస్తున్నానని తెలిపారు. ప్రజలు తనకు అవకాశం కల్పిస్తే వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాననే ఆకాంక్షను వ్యక్తం చేశారు.

నవంబర్ 5న 'విండో ఏసీ' గుర్తుకు ఓటేయండి

రాబోయే నవంబర్ 5, 2026న జరగనున్న ఎన్నికల్లో చిన్న యరసాల గ్రామ ఓటర్లు తమ అమూల్యమైన ఓటును 'విండో ఏసీ' గుర్తుపై వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పాలకొలను హర్షవర్ధన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గ్రామ పెద్దలు, యువత, మహిళలు, ప్రజలందరూ తనకు మద్దతుగా నిలవాలని కోరారు. ప్రజల సహకారంతో చిన్న యరసాల గ్రామాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఎన్నికల నేపథ్యంలో మద్యం దుకాణాలు బంద్

డోన్‌లో 8 బ్రాందీ షాపులు, 2 బార్లు సీజ్

డోన్ – నంది పత్రిక అక్టోబర్ 30 డోన్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు మద్యం విక్రయాలపై కఠిన ఆంక్షలు విధించారు. నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా ఉత్తర్వులు, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఎస్. రవికుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం సాయంత్రం 5 గంటల నుంచి నవంబర్ 1వ తేదీ రాత్రి 12 గంటల వరకు మద్యం దుకాణాలను మూసివేయాలని ఆదేశించారు. ఈ మేరకు డోన్ పట్టణంతో పాటు మున్సిపల్ పరిధికి 5 కిలోమీటర్ల పరిధిలో ఉన్న కోట్లవారిపల్లి, కొత్తపల్లి గ్రామాల్లోని 8 బ్రాందీ షాపులు, 2 రెస్టారెంట్లు అండ్ బార్లు, కల్లు అంగళ్లతో పాటు బేతంచర్ల పట్టణంలోని 4 బ్రాందీ షాపులు, ఒక రెస్టారెంట్ అండ్ బార్, ఒక కల్లు అంగడికి ఎక్సైజ్ అధికారులు సీలు వేశారు. ఎన్నికల సమయంలో ఎవరూ అక్రమంగా మద్యం విక్రయాలు జరపకుండా షాపుల పరిసర ప్రాంతాలతో పాటు ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి మద్యం విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలు, సీజ్ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సైలు దౌలత్ ఖాన్, సోమశేఖర్, ట్రైనీ ఎస్సైలు వెంకటేశ్వర్లు, అన్వేష్‌తో పాటు సిబ్బంది సుధాకర్ రెడ్డి, శేషన్న, వెంకటరమణ, నాగరాజు, ఉమాకాంత రెడ్డి, చిన్నకృష్ణ, శివపార్వతి తదితరులు పాల్గొన్నారు. ఈ వివరాలను డోన్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ జఫ్రుల్లా వెల్లడించారు.

మున్సిపల్ ఎన్నికల్లో కూటమి భారీ విజయం సాధించబోతుంది ఎంపీ బస్తిపాటి నాగరాజు

కర్నూలు సిటీ నందిపత్రిక కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కూటమి భారీ విజయం సాధించబోతుందని ఎంపీ బస్తిపాటి నాగరాజు ధీమా వ్యక్తం చేసారు...మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 54వ వార్డులో కోడుమూరు ఎం.ఎల్.ఏ బొగ్గుల దస్తగిరి, కూటమి మేయర్ అభ్యర్థి విజయ ప్రత్యూష ల తో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం చేశారు.. ఈ సందర్భంగా రెండు ఓట్లు సైకిల్ గుర్తు పై వేసి మేయర్, కార్పొరేటర్ అభ్యర్థిని భారీ మెజారిటీ తో గెలిపించాలని ఎంపీ నాగరాజు ఓటర్లను అభ్యర్థించారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాలుగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలే కూటమి అభ్యర్థులను గెలిపిస్తాయన్నారు. నగరంలో అభివృద్ధి నిరంతరాయంగా కూటమికి ఓటు వేయాలని కోరారు.

మంత్రాలయం నియోజకవర్గంలో జడ్పీటీసీ అభ్యర్థి లక్ష్మయ్యకు మద్దతుగా విస్తృత ప్రచారం

రాంపురం, దిబ్బలదొడ్డి గ్రామాల్లో పర్యటించిన జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ, మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి,

కర్నూలు సిటీ నందిపత్రిక మంత్రాలయం నియోజకవర్గ పరిధిలోని రాంపురం, దిబ్బలదొడ్డి గ్రామాల్లో మంత్రాలయం జడ్పీటీసీ అభ్యర్థి ఆర్. లక్ష్మయ్యకు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నట్లు కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి, తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల విజయానికి ప్రతి నాయకుడు, కార్యకర్త సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. ప్రజలతో మమేకమై అభ్యర్థి ఆర్. లక్ష్మయ్యకు మద్దతుగా ప్రచారం నిర్వహించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. మంత్రాలయం నియోజకవర్గంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంతో పనిచేస్తూ ఎన్నికల ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్లాలని, ప్రజలతో నిరంతరం సంబంధాలు కొనసాగించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో , టీడీపీ నాయకులు టిప్పు సుల్తాన్ ,ముత్తిరెడ్డి, బసలదొడ్డి ఈరన్న,సురేష్ నాయుడు,వెంకటేష్,మల్లికార్జున, మాలపల్లి లక్ష్మయ్య, కోసిగి వీరేశ్, రాకేష్ రెడ్డి, రాజారెడ్డి,అయ్యప్ప, భీమయ్య, హనుమేష్,రామాంజనేయులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సింగవరంలో టిడిపి అభ్యర్థి మనీషా ప్రచారం

బండి ఆత్మకూరు నంది పత్రిక అక్టోబర్ 30: బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న సింగవరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ తరపున ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మనీషా శుక్రవారం సాయంత్రం నుండి ప్రచారం ప్రారంభించారు. మహిళా రిజర్వేషన్ల భాగంగా తమ గ్రామానికి మహిళా అభ్యర్థిగా పోటీ చేసేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఈ మేరకు అభ్యర్థి ఇంటింటా తిరిగి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తాతిరెడ్డి తులసి రెడ్డికి కూడా సైకిల్ గుర్తుపై ఓటు వేసి మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీటీసీ అభ్యర్థి మహిళకు మద్దతుగా తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు కంచర్ల సురేష్ రెడ్డి సింగవరం గ్రామానికి చేరుకొని ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలోని యువకుల వద్ద తెలుగుదేశం పార్టీకి మద్దతు ప్రకటించి పెద్ద మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ నబి రసూల్ ,కలాం, సూలా రామసుబ్బయ్య, నారాయణ ,మండ్ల రామసుబ్బయ్య ,నాగభూషి ,ఏసేపు ,చిన్న మల్లికార్జున ,మణికంఠ, దాసరి దేవదాసు, పెద్ద మల్లికార్జున, రంగస్వామి ,నాగేంద్ర ,శేఖర్ ,ధనుంజయుడు తదితరులు పాల్గొన్నారు

26వ వార్డులో వైఎస్సార్‌సీపీ ప్రచార హోరు

అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కాటసాని ఇంటింటి ప్రచారం.

కర్నూలు సిటీ నందిపత్రిక కర్నూలు మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కల్లూరు అర్బన్ 26వ వార్డులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా సాగింది. 26వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి బాలచంద్ర రెడ్డి ని, కర్నూలు నగర మేయర్ అభ్యర్థి సుశీలమ్మ ని గెలిపించాలనే లక్ష్యంతో వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రతి వీధిలో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుస్తూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అదే సమయంలో కాటసాని రామభూపాల్ రెడ్డి సమక్షంలో పలువురు యువకులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. యువత పార్టీలో చేరడం పట్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు, కార్పొరేటర్ అభ్యర్థులు, వార్డు కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

54వ వార్డులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎంపీ బస్తిపాటి నాగరాజు, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి , మేయర్ అభ్యర్థి బొల్లెద్దుల ప్రత్యుష , 54 వ వార్డ్ టీడీపీ అభ్యర్థి జయ చంద్ర (చందు)

కర్నూలు సిటీ నందిపత్రిక కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలోని 54వ వార్డు ఎన్నికల ప్రచారంలో కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూటమి తరఫున మేయర్ అభ్యర్థి బొల్లెద్దుల ప్రత్యుష ని, 54వ వార్డు అభ్యర్థి జయ చంద్ర (చందు) ని సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, 54 వ వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాడే వారిని గెలిపించండి

జూపాడుబంగ్లా అక్టోబర్ 29 (నంది పత్రిక) ప్రజా సమస్యలపై పోరాడే అభ్యర్థులకు ఎన్నికల్లో గెలిపించాలని మండలంలోని భాస్కరాపురం గ్రామంలో గురువారం సిపిఐ అభ్యర్థిని జెడ్పిటిసి పరిమళ, ఎంపీటీసీ అభ్యర్థి మద్దూరు పుష్పలతను విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల కోసం పనిచేసే సిపిఐ కి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయకుడు మాట్లాడుతూ యువత రాజకీయాలపై దృష్టి సారించాలన్నారు. యువతకు చదువుకు తగ్గ ఉద్యోగాలు ఉపాధి లేకపోవడం తీవ్ర ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఉందన్నారు. జెడ్పిటిసి అభ్యర్థిని గెలిపిస్తే మండలంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ మండల అభివృద్ధికి జిల్లా పరిషత్తులోనూ ప్రజల గొంతుని వినిపిస్తారని తెలిపారు. జెడ్పిటిసి ఎంపిటిసి అభ్యర్థులకు కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు రఘురాం మూర్తి ఎం రమేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధుల్లో పొరపాట్లకు తావివొద్దు

ఎన్నికల విధుల్లో పూర్తి అప్రమత్తత అవసరం

సామాగ్రి పంపిణీ, స్వీకరణ పకడ్బందీగా చేపట్టాలి

ప్రతి అంశాన్ని పత్రాల్లో నమోదు చేయాలి

బ్యాలెట్ బాక్సుల భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు

సమన్వయంతో ఎన్నికలను విజయవంతం చేద్దాం

కర్నూలు సిటీ నందిపత్రిక కర్నూలు నగరపాలక సంస్థ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ సిబ్బంది ఎన్నికల సామగ్రి పంపిణీ నుంచి కౌంటింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సుల భద్రత వరకు ప్రతి దశలోనూ అప్రమత్తంగా వ్యవహరించాలని, విధుల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పూర్తి బాధ్యతతో పనిచేయాలని అడిషనల్ ఎలక్షన్ అథారిటీ, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు సూచించారు.

శుక్రవారం నగర శివారులోని అథెనా పాఠశాలలో ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రం, సామగ్రి స్వీకరణ కేంద్రం, బ్యాలెట్ బాక్సుల భద్రత కోసం ఏర్పాటు చేసిన గదులు, ఓట్ల లెక్కింపు హాళ్లను సిబ్బందికి చూపిస్తూ విధులపై అవగాహన కల్పించారు. అనంతరం ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో ఎన్నికల విధులపై సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఎన్నికల నిర్వహణలో ప్రతి అంశం కీలకమని, సామగ్రి పంపిణీ, స్వీకరణ సమయంలో జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించాలని కమిషనర్ సూచించారు. ఎన్నికల సామగ్రికి సంబంధించిన ప్రతి వివరాన్ని తప్పనిసరిగా పత్రాల్లో నమోదు చేయాలని, ఎక్కడా నిర్లక్ష్యానికి తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కౌంటింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను భద్రపరిచే విషయంలో ప్రత్యేక అప్రమత్తత పాటించాలని, నిర్దేశించిన విధివిధానాలను తూచా తప్పకుండా అనుసరించాలని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని, విధులపై పూర్తి అవగాహనతో ముందుకు సాగాలని కమిషనర్ సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఎదురయ్యే సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకుంటూ, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది సమిష్టి కృషితో కర్నూలు నగరపాలక సంస్థ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా, విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, ఎస్ఈ రమణమూర్తి, మేనేజర్ జునైద్, కార్యదర్శి నాగరాజు, డిసిపి శబ్బం శాస్త్రీ, ఎంఈలు మనోహర్ రెడ్డి, గిరిరాజ్, డిఈఈలు పవన్ కుమార్ రెడ్డి, క్రిష్ణలత, హేమలత, నరేతదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఓటరు కార్డుకు ప్రత్యామ్నాయంగా గుర్తింపు కార్డులివే!

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.ఏ.సిరి

20 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి చూపించి ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపు

నంది పత్రిక కర్నూలు బ్యూరో : స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ నవంబర్ 1న ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రత్యామ్నాయ గుర్తింపు పత్రాలను అనుమతించింది. ఓటరు గుర్తింపు కార్డు లేని పక్షంలో ఎన్నికల సంఘం సూచించిన క్రింది 20 రకాల ఫోటో గుర్తింపు పత్రాల్లో ఏదైనా ఒకదాన్ని పోలింగ్ కేంద్రంలో చూపించి ఓటు హక్కును వినియోగించుకోవచ్చని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. ఏ.సిరి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్, ఆదాయపు పన్ను శాఖ జారీ చేసిన పాన్ కార్డు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రభుత్వ రంగ సంస్థలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ లిమిటెడ్ కంపెనీలు తమ ఉద్యోగులకు జారీ చేసిన ఫొటో గుర్తింపు కార్డులు, ఫొటోతో కూడిన పెన్షన్ పేమెంట్ ఆర్డర్, మాజీ సైనికుల పెన్షన్ పుస్తకం, వృద్ధాప్య, వితంతు పెన్షన్ పత్రాలు, ఫొటోతో కూడిన పట్టాదారు పాస్‌బుక్‌లు, రిజిస్టర్డ్ ఆస్తి పత్రాలు, ప్రభుత్వ రంగ బ్యాంకులు, పోస్టాఫీసులు, జారీ చేసిన ఫొటో పాస్‌బుక్‌లు, కిసాన్ పాస్‌బుక్‌లు, బ్యాంకులు జారీ చేసిన ఫొటోతో కూడిన ఏటీఎం కార్డులు, ఫొటోతో కూడిన రేషన్ కార్డులు, నేషనల్ పాపులేషన్ రిజిస్టర్ కింద జారీ చేసిన స్మార్ట్ కార్డులు, ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు, సంబంధిత అధికార సంస్థ జారీ చేసిన ఫొటోతో కూడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ ధ్రువీకరణ పత్రాలు, ఫొటోతో కూడిన స్వాతంత్ర్య సమరయోధుల గుర్తింపు కార్డులు, ఫొటోతో కూడిన ఆయుధ లైసెన్సులు, సంబంధిత అధికారి జారీ చేసిన ఫొటోతో కూడిన దివ్యాంగ ధ్రువీకరణ పత్రం, బార్ కౌన్సిళ్లు జారీ చేసిన ఫొటోతో కూడిన సభ్యత్వ కార్డులు, కార్మిక మంత్రిత్వ శాఖ పథకం కింద జారీ చేసిన ఫొటోతో కూడిన ఆరోగ్య బీమా స్మార్ట్ కార్డులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు శాసనసభ, శాసనమండలి సచివాలయాలు జారీ చేసిన ఫొటో గుర్తింపు కార్డులు, ఎంపీలకు లోక్‌సభ, రాజ్యసభ సచివాలయాలు జారీ చేసిన ఫొటో గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి చూపించి ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

బద్వేల్ 39వ వార్డులో జనసేన ప్రచార జోరు కోటవీధిమిద్దెలపాలెం ఇంటింటా ప్రచారం.. గాజు గ్లాసు గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి

బద్వేల్, అక్టోబర్ 30 (నంది పత్రిక): బద్వేల్ మున్సిపాలిటీలోని 39వ వార్డు ఎన్నిక రాజకీయంగా ఆసక్తికరంగా మారింది. మొత్తం 39 వార్డుల్లో 38 వార్డులు ఏకగ్రీవం కాగా, 39వ వార్డులో ఎన్నిక జరుగుతోంది. ఈ నేపథ్యంలో కోటవీధిమిద్దెలపాలెం వార్డులో జనసేన పార్టీ అభ్యర్థి హనుమంతు రామసుబ్బమ్మ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు.

ఇంటింటా ప్రచారం.. ఓటర్లను కలిసిన జనసేన నాయకులు

జనసేన పార్టీ అభ్యర్థి హనుమంతు రామసుబ్బమ్మకు మద్దతుగా ఫుడ్ అండ్ సివిల్ సప్లైస్ డైరెక్టర్ తుడుమెళ్ల మురళీకృష్ణ, బాల నరసింహులు, పోరుమామిళ్ల-1 ఎంపీటీసీ శీలంశెట్టి లక్ష్మయ్య, నగిరి రమణయ్య, కోటపాటి వెంకటేష్ తదితర నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలను కలిసి జనసేన పార్టీ ఎన్నికల గుర్తు అయిన గాజు గ్లాసుపై ఓటు వేసి రామసుబ్బమ్మను గెలిపించాలని కోరారు.

వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతాం తమ అభ్యర్థిని గెలిపిస్తే 39వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని జనసేన నాయకులు తెలిపారు.

వార్డులోని ప్రజా సమస్యలను పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఎన్నికల్లో టీడీపీతో ఉన్న పొత్తు ధర్మాన్ని పాటిస్తూ ముందుకు సాగుతున్నామని తెలిపారు.

ప్రచారానికి ప్రజల స్పందన కోటవీధిమిద్దెలపాలెం ప్రాంతంలో నిర్వహించిన ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని జనసేన నాయకులు వెల్లడించారు. రామసుబ్బమ్మ విజయంపై పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. అయితే, ఎన్నికల ఫలితం ఓటింగ్ అనంతరం తేలనుంది.

సాక్షి రిపోర్టర్ సుబ్బారెడ్డిపై దాడి దుర్మార్గం

- దాడి చేసిన వారితో పాటు ప్రోత్సహించిన వారినీ వెంటనే అరెస్ట్ చేయాలి

- హోళగుంద ఆంధ్రజ్యోతి రిపోర్టర్‌పై పెట్టిన అక్రమ కేసు ఎత్తివేయాలి

- జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలి

కర్నూలు, అక్టోబర్ 30. నంది పత్రిక: నంద్యాల జిల్లా ఆత్మకూరు సాక్షి రూరల్ రిపోర్టర్ సుబ్బారెడ్డిపై దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన వారితో పాటు ఈ దాడిని ప్రోత్సహించిన వారిని కూడా వెంటనే అరెస్టు చేయాలని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఈ.ఎన్. రాజు, జాతీయ సమితి సభ్యులు ఎన్.వి. సుబ్బయ్య, కె. నాగరాజు, ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గొరంట్ల కొండప్ప, రాష్ట్ర సమితి సభ్యులు వై.వి. కృష్ణారెడ్డి, భాష్యం మధుసూదన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బి. సుంకన్న, జిల్లా కోశాధికారి అంజి, జిల్లా ఉపాధ్యక్షులు దస్తగిరి, సహాయ కార్యదర్శులు అవినాష్, వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు మధు, నగర అధ్యక్ష, కార్యదర్శులు నాగేశ్వరరావు, మల్లికార్జున డిమాండ్ చేశారు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో వారు ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు. స్వగ్రామమైన నల్లకాలువలో ఇంట్లో నిద్రిస్తున్న సుబ్బారెడ్డి ఇంటిపైకి గుర్తుతెలియని వ్యక్తులు కారులో వచ్చి, కర్రలతో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడటం దారుణమని పేర్కొన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులు పెరుగుతున్నా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దాడికి పాల్పడిన నిందితులతో పాటు వారిని ప్రోత్సహించిన వారిని కూడా తక్షణమే అరెస్టు చేయాలని కోరారు. అలాగే జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాథంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

హోళగుంద ఆంధ్రజ్యోతి రిపోర్టర్‌పై నమోదు చేసిన అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలి:

హోళగుంద ఆంధ్ర జ్యోతి రిపోర్టర్ నాగరాజు గౌడ్ పై పెట్టిన అక్రమకేసును వెంటనే ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు. గురువారం రాత్రి హోళగుంద జడ్పీటీసీ స్వతంత్ర్య అభ్యర్థి ఇంటి దగ్గర జరిగిన సంఘటనలో వీడియో లు, ఫోటో లు తీసిన రిపోర్టర్ పై పోలీసులు దురుసుగా మాట్లాడడమే కాకుండా చొక్కా పట్టుకొని జీపు లో ఎక్కించడానికి ప్రయత్నించడం తో స్థానికులు అడ్డుకున్నారని, జర్నలిస్టుగా ఫొటోలు, వీడియో లు తీసే హక్కు ఉందని, ఆయనను ఎందుకు జీపు ఎక్కిస్తున్నారని ప్రశ్నించడంతో అక్కడ నుంచి వెళ్లిపోయారని అన్నారు. అయితే శుక్రవారం రిపోర్టర్ పై తమ విధులకు ఆటంకం కలిగించారని చెబుతూ కేసు నమోదు చేయడం విచారకరమన్నారు. జర్నలిస్టులు ఎక్కడ సంఘటన జరిగినా వెళ్ళి వార్తలు కవర్ చేస్తారని, అలాగే ఆ సంఘటన కు సంబంధించి ఫోటోలు, వీడియోలు కూడా తీసుకుంటారని చెప్పారు. ఇది విధుల ఆటంకానికి ఎలా అవుతుందని చెప్పారు. కనుక దీనిపై జిల్లా ఎస్పీ, పత్తికొండ డీఎస్పీ విచారించి జర్నలిస్టుల పై పెట్టిన అక్రమ కేసు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

కడప జిల్లా పోరుమామిళ్ల ఎమ్మార్వో ఆఫీసులో రికార్డుల మాయం తీవ్ర కలకలం: అసలేం జరిగింది?

సర్టిఫికెట్ల వివరాలు, భద్రతపై వెల్లువెత్తుతున్న ప్రశ్నలు!

పోరుమామిళ్ల అక్టోబర్ 30 (నంది పత్రిక) వైఎస్ఆర్ కడప జిల్లా పోరుమామిళ్ల మండల రెవెన్యూ కార్యాలయం లో ప్రభుత్వ రికార్డులు,రిజిస్టర్లు మాయమవడం స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టించింది. అత్యంత కీలకమైన కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలకు సంబంధించిన వివరాలు,ఇతర సర్టిఫికెట్లు పొందిన లబ్ధిదారుల పేర్లు, దరఖాస్తు నెంబర్లతో కూడిన అధికారిక రిజిస్టర్లు కార్యాలయం నుండి అదృశ్యం కావడం పలు అనుమానాలకు దారితీస్తోంది.పోరుమామిళ్ల మండల రెవెన్యూ కార్యాలయానికి ప్రతిరోజూ వందలాది మంది ప్రజలు వివిధ రకాల ధ్రువీకరణ పత్రాల కోసం వస్తుంటారు. ముఖ్యంగా విద్యార్థులు, నిరుద్యోగులు, సంక్షేమ పథకాల లబ్ధిదారులు కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకుంటారు. ఈ దరఖాస్తుల ప్రక్రియ, సర్టిఫికెట్లు జారీ చేసిన తర్వాత వాటిని తీసుకెళ్లిన వారి పేర్లు, వారి ఫోన్ నెంబర్లు, సర్టిఫికెట్ సీరియల్ నెంబర్లు, తేదీలతో సహా సిబ్బంది ఒక ప్రత్యేక రిజిస్టర్‌లో మాన్యువల్‌గా నమోదు చేస్తుంటారు.అయితే, ఇటీవల కార్యాలయంలోని రికార్డు రూమ్ లేదా సంబంధిత సెక్షన్ నుండి ఈ కీలక రిజిస్టర్లు అకస్మాత్తుగా మాయమైనట్లు సమాచారం వెలుగులోకి వచ్చింది. గతంలో సర్టిఫికెట్లు తీసుకెళ్లిన వారి పూర్తి నిఘా సమాచారం, నెంబర్లతో కూడిన ఈ రిజిస్టర్లు కనిపించకుండా పోవడం రెవెన్యూ వర్గాల్లో తీవ్ర కలకలానికి కారణమైంది.

రిజిస్టర్లు మాయం కావడం వెనుక అంతర్యం ఏంటి?

ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రతి చిన్న రికార్డుకు ఎంతో ప్రాధాన్యత ఉంటుంది. అలాంటిది వందలాది మంది వివరాలు ఉన్న రిజిస్టర్ మాయం కావడం వెనుక పెద్ద పెద్ద అనుమానాలు వ్యక్తమవుతున్నాయి:1. నకిలీ సర్టిఫికెట్ల దందా?: పాత నెంబర్లను ఉపయోగించి లేదా రికార్డులను తారుమారు చేసి నకిలీ కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను సృష్టించేందుకు ఎవరైనా పథకం ప్రకారం ఈ రిజిస్టర్లను మాయం చేశారా అనే సందేహాలు వస్తున్నాయి. 2. అధికారుల నిర్లక్ష్యమా?: కార్యాలయంలోని సిబ్బంది అలసత్వం వల్ల రిజిస్టర్లు ఎక్కడో పక్కన పడిపోయాయా, లేదా పాత రికార్డుల తరలింపులో పొరపాటు జరిగిందా అనే కోణంలోనూ చర్చ నడుస్తోంది. 3. సమాచారం దాచే ప్రయత్నమా?: ఏదైనా నిర్దిష్ట కేసు లేదా విచారణ నుంచి తప్పించుకోవడానికి ఎవరైనా ఉద్దేశపూర్వకంగానే ఈ రికార్డులను దాచారా అన్నది తేలాల్సి ఉంది.

ప్రస్తుతం ఆ రిజిస్టర్ ఎక్కడ ఉంది? ప్రస్తుతానికి ఈ రిజిస్టర్లు ఎక్కడున్నాయనే దానిపై స్పష్టమైన అధికారిక సమాచారం లేదు. కార్యాలయ సిబ్బంది అంతర్గతంగా వీటి కోసం వెతుకులాట ప్రారంభించినట్లు తెలుస్తోంది. కంప్యూటర్లలో డిజిటల్ డేటా అందుబాటులో ఉన్నప్పటికీ, భౌతికంగా ఉండే రిజిస్టర్ సంతకాలు మరియు రశీదుల ధృవీకరణకు అత్యంత కీలకం. ఈ రిజిస్టర్ ల్యాప్ కావడం వల్ల పాత సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కోసం వచ్చే ప్రజలు ఇబ్బందులు పడే అవకాశం ఉంది.

ఈ రికార్డుల భద్రతకు బాధ్యులు ఎవరు? ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ నిబంధనల ప్రకారం, మండల పరిధిలోని ప్రభుత్వ రికార్డులు, రిజిస్టర్ల భద్రతకు పూర్తి బాధ్యత మండల రెవెన్యూ అధికారి మరియు కార్యాలయ సూపరింటెండెంట్) లపై ఉంటుంది.

రికార్డు రూమ్ బాధ్యత వహించే కస్టోడియన్ పర్యవేక్షణలోనే ఈ ఫైళ్లు భద్రంగా ఉండాలి.

ఆఫీస్ వేళలు ముగిసిన తర్వాత రికార్డులను లాకర్లలో లేదా సురక్షితమైన అరల్లో ఉంచాల్సిన బాధ్యత సిబ్బందిదే.

ఎవరైనా లబ్ధిదారులు లేదా బయటి వ్యక్తులు రిజిస్టర్లలో సంతకాలు చేసేటప్పుడు సిబ్బంది సమక్షంలోనే జరగాలి. కార్యాలయం నుండి రికార్డులు మాయమైతే ప్రాథమికంగా అక్కడి అధికారులదే పూర్తి జవాబుదారీతనం అవుతుంది. ఈ ఘటనపై ఉన్నతాధికారులు (ఆర్డీఓ మరియు జిల్లా కలెక్టర్) వెంటనే స్పందించి సమగ్ర విచారణ జరపాలని స్థానిక ప్రజలు, సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. కార్యాలయంలోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించి, ఆ రిజిస్టర్లను చివరిగా ఎవరు ఉపయోగించారు? ఎక్కడ పెట్టారు? అనే విషయాలను బయటపెట్టాలని కోరుతున్నారు.ప్రభుత్వ రికార్డుల మాయంపై విచారణ జరిపి బాధ్యులైన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోకపోతే, భవిష్యత్తులో భూములకు సంబంధించిన మరింత కీలకమైన రికార్డులు కూడా మాయమయ్యే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భద్రతను కట్టుదిట్టం చేసి, మాయమైన రిజిస్టర్లను త్వరితగతిన రికవరీ చేయాలని అందరూ కోరుకుంటున్నారు.

ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన వైద్యం అందించాలి

- సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలి.

- జిల్లా వైద్యాధికారి శారద భాయ్

కొత్తపల్లి – నంది పత్రిక : ప్రభుత్వ వైద్యశాలలో ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని, సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలని జిల్లా వైద్యాధికారి శారద భాయ్ ప్రోగ్రాం మానిటరింగ్ అధికారి కాంతారావు తెలిపారు. శుక్రవారం మండలంలోని కొత్తపల్లి, గోకవరం, ఎర్రమఠం గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ వైద్యశాలలను ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా వైద్యశాల పరిసర ప్రాంతాలను,రికార్డులను తనిఖీ చేసి వైద్యశాలకు వస్తున్న రోగులతో వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలలో సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలి అన్నారు. ప్రవేట్ వైద్యశాలలకు దీటుగా ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన సౌకర్యాలు ఉన్నాయన్నారు. ప్రతి వైద్యాధికారి మొదలుకొని వైద్య సిబ్బంది వరకు వైద్యశాలకు వస్తున్న రోగుల పట్ల ఆప్యాయంగా ఉంటూ వైద్యం అందించాలన్నారు. క్షేత్రస్థాయిలో పని చేస్తున్న వైద్య సిబ్బంది ఉదయం సాయంత్రం తప్పనిసరిగా ఫేస్ అటెండెన్స్ వేయాలన్నారు. ఏఎన్ఎంలు, ఎం ఎల్ హెచ్ పి, ఆశా వర్కర్లు గ్రామాల్లో తిరుగుతూ కమ్యూనిటీ లో ఉన్న గర్భవతుల పేర్లను నమోదు చేసుకోవాలన్నారు ఐదు సంవత్సరాల చిన్న పిల్లలందరికీ కచ్చితంగా టీకాలు వేయాలి అన్నారు. టీకాల విషయంలో నిర్లక్ష్యం చేయరాదన్నారు. ప్రతినెల వైద్యులకు, వైద్య సిబ్బందికి 21 ఎన్ డి కేటర్స్ లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. వైద్యశాల పరిసరాల పరిశుభ్రత ఎప్పటికప్పుడు చూసుకోవాలి అన్నారు. వైద్యశాలకు వస్తున్న రోగుల ఓపీలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలి అన్నారు. వైద్య సిబ్బంది పనితీరు పట్ల రాష్ట్ర ప్రభుత్వం నుంచి వస్తున్న ఫోన్ కాల్స్ పట్ల 85 శాతం నుంచి 90 శాతం వరకు పాజిటివ్ గా ఉండే విధంగా చూసుకోవాలన్నారు. లెప్రసీ సర్వేను పూర్తి చేయాలి అన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది ప్రజల నుంచి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. తనిఖీల్లో వైద్యులు హకీమ్ రషీద్, దీపా నాగవేణి, సుష్మ, ఉపేంద్ర వైద్య సిబ్బంది ఉన్నారు.

కూటమి అభ్యర్థులను గెలిపించాలి

- టిడిపి మండల కన్వీనర్ లింగ స్వామి గౌడ్

కొత్తపల్లి – నంది పత్రిక : మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల్లో పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని టిడిపి మండల కన్వీనర్ లింగ స్వామి గౌడ్ నాగంపల్లి సొసైటీ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్ తెలిపారు. శుక్రవారం మండలంలోని శివపురం గ్రామంలో కొత్తపల్లి జడ్పిటిసి అభ్యర్థి గూడెం రాజకుమారి శివపురం ఎంపీటీసీ అభ్యర్థి ఎర్రం నాగేశ్వరరావు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరిగి సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని ఓటర్లకు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాల్లో కూటమి తరపున బరిలో ఉన్న అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలి అన్నారు. కొత్తపల్లి మండలంలో 9 ఎంపీటీసీ స్థానాలకు 1 జడ్పిటిసి స్థానానికి కూటమి అభ్యర్థులు పోటీ చేయడం జరిగిందన్నారు. గ్రామాలు అభివృద్ధి కావాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక ఇప్పటికే గ్రామాలు అభివృద్ధి పథంలో ఉన్నాయన్నారు. రానున్న రోజుల్లో కూడా మరింత అభివృద్ధి జరగాలంటే తప్పనిసరిగా ప్రజలందరూ కూటమి ప్రభుత్వాన్ని ఆదరించాలని తెలిపారు. కూటమి ప్రభుత్వం పేద ప్రజల కోసం పనిచేస్తుందన్నారు. మండల ప్రజలు ఆదరించి అవకాశం కల్పిస్తే అభివృద్ధి సాధ్యమని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్ కో క్లస్టర్ అమర్నాథ్ యాదవ్ కూటమి నాయకులు జడ్డు వెంకటరెడ్డి, నడిపెన, శంకర్ గౌడ్, నాగార్జున, బుచ్చిరెడ్డి, రఘు రాముడు, శివారెడ్డి, రాజ్ కుమార్, జిలాన్, దర్గయ్య, నాగ శేషన్న యాదవ్, శివన్న, వెంకటేష్ కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

ఎన్నికల విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలి

శిక్షణ కార్యక్రమాలకు ఎన్నికల సిబ్బంది తప్పనిసరిగా హాజరుకావాలి

జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

నంది పత్రిక కర్నూలు బ్యూరో : స్థానిక సంస్థల ఎన్నికల విధులకు నియమించిన ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ అధికారులు తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని, నిర్వహించే శిక్షణ కార్యక్రమాలకు తప్పనిసరిగా హాజరుకావాలని జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం స్థానిక సంస్థలు ఎన్నికల నిర్వహణ పై సంబంధిత అధికారులతో జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పట్టణ స్థానిక సంస్థలు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికలు విడతల వారీగా నిర్వహించనున్న నేపథ్యంలో ఎన్నికల విధులకు నియమితులైన సిబ్బంది శిక్షణకు హాజరుకాకపోవడాన్ని తీవ్రంగా పరిగణిస్తామని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల్లో పేర్కొన్న నిబంధనల ప్రకారం విధులకు గైర్హాజరయ్యే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. గర్భిణులు, బాలింతలు, ఇటీవల గుండె సంబంధిత లేదా వెన్నెముక శస్త్రచికిత్సలు చేయించుకున్న వారు వంటి నిజమైన వైద్యపరమైన కారణాలున్న వారికి మాత్రమే ఎన్నికల విధుల నుంచి మినహాయింపు పరిశీలిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. సాధారణ ఆరోగ్య సమస్యలు, గతంలో శస్త్రచికిత్సలు జరిగినట్లు పేర్కొంటూ మినహాయింపులు కోరడం సమంజసం కాదన్నారు. ఎన్నికల విధులు బాధ్యతతో కూడుకున్నవని, ప్రతి ఒక్కరూ కేటాయించిన విధులను తప్పనిసరిగా నిర్వర్తించాలన్నారు. విధులకు గైర్హాజరైతే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.. పోలింగ్, కౌంటింగ్ రోజుల్లో సిబ్బంది సమయానికి విధులకు హాజరై, ఎన్నికల నిబంధనలు, నిర్దేశిత విధానాలను ఖచ్చితంగా పాటించాలన్నారు. ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మాట్లాడుతూ

మున్సిపల్ ఎన్నికల పోలింగ్ విధులకు నియమితులైన అధికారులు, సిబ్బంది రేపు ఉదయం 7.30 నుంచి 8 గంటలలోపు సంబంధిత డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు తప్పనిసరిగా చేరుకోవాలన్నారు. జిల్లాలోని నాలుగు డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో సిబ్బంది హాజరును కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షించనున్నట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. అన్ని శాఖల హెచ్ఓడీలు తమ శాఖలకు చెందిన ఎన్నికల విధులకు నియమితులైన సిబ్బంది సమయానికి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు చేరుకునేలా బాధ్యత తీసుకోవాలన్నారు. సిబ్బంది హాజరును సంబంధిత శాఖల పరిధిలోని పర్యవేక్షక అధికారులు కూడా మండలాల వారీగా పర్యవేక్షించి, ఉదయం 8 గంటల నుంచి ఎంతమంది విధులకు హాజరయ్యారనే వివరాలను ఎప్పటికప్పుడు అందించాలన్నారు. రిజర్వ్‌లో ఉన్న సిబ్బంది సైతం డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు హాజరై తమ అటెండెన్స్ నమోదు చేయించుకోవాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. పోలింగ్ ప్రక్రియ పూర్తయి, పోలింగ్ సామగ్రిని రిసెప్షన్ కేంద్రాల్లో అప్పగించే వరకు రిజర్వ్ సిబ్బంది సహా ఎన్నికల విధులకు నియమితులైన ఏ ఒక్కరూ విధుల నుంచి వెళ్లడానికి వీల్లేదన్నారు. రిజర్వ్ సిబ్బంది కమిషనర్ లేదా సంబంధిత జోనల్ అధికారుల పర్యవేక్షణలో ఉండాలని జాయింట్ కలెక్టర్ తెలిపారు.. ప్రతి శాఖలో నియమితులైన సిబ్బంది సంఖ్య, విధులకు హాజరైన వారి సంఖ్య, గైర్హాజరైన వారి వివరాలను సంబంధిత పర్యవేక్షక అధికారులు సేకరించి శాఖల హెచ్ఓడీలకు, అక్కడి నుంచి జిల్లా కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అందించాలన్నారు. అదే విధంగా, ఎన్నికల విధుల నిర్వహణలో ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే స్పందించి సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకునేందుకు ప్రతి శాఖ నుంచి ఒక బాధ్యతాయుతమైన అధికారిని జిల్లా కమాండ్ కంట్రోల్ రూమ్‌కు కేటాయించాలని జాయింట్ కలెక్టర్ హెచ్ఓడీలను ఆదేశించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో జిల్లా అధికారులు, ఆర్వో లు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి జర్నలిస్ట్ సుబ్బారెడ్డిపై దాడి ప్రజాస్వామ్యంపై దాడి... తీవ్రంగా ఖండిస్తున్నాం..

మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష

నంద్యాల సిటీ బ్యూరో అక్టోబర్ 30 (నంది పత్రిక) ఆత్మకూరు రూరల్ సాక్షి జర్నలిస్ట్ సుబ్బారెడ్డిపై జరిగిన దాడి ప్రజాస్వామ్యంపై పత్రికా స్వేచ్ఛపై జరిగిన దాడి అని ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు నంద్యాల పట్టణం పద్మావతినగర్లోని వైసీపీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి దాడిని ఖండించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ ఇసాక్ బాష, శ్రీశైలం నియోజకవర్గ సమన్వకర్త శిల్పా భువనేశ్వరరెడ్డి, యువనాయకుడు శిల్పా కార్తీక్ రెడ్డి, సాక్షి జర్నలిస్ట్ సుబ్బారెడ్డి, వైసీపీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా ఎస్పీకి దాడి ఘటనపై ఫిర్యాధు చేయడం జరిగింది. సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ...ప్రజాస్వామ్యంలో నిజాన్ని నిర్భయంగా, సమాజంపై బాధ్యతగత జర్నలిస్ట్ సుబ్బారెడ్డిపై రాజకీయంగా దాడికి పాల్పడటం దారుణమైన చర్యలని, ఈ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. సాక్షి విలేకరి సుబ్బారెడ్డి ఆత్మకూరు మండలంలో టీడీపీ నేతలు ఏకగ్రీవాలు చేసేందుకు చేస్తున్న దుర్మార్గమైన, దౌర్జన్యమైన చర్యలను అడ్డుకుంటున్నానని, అభ్యర్థులకు అండగా నిలుస్తున్నాడన్న కక్షతో ఇంటిపై దాడి చేసి కర్రలతో తీవ్రగంగా కొట్టడం జరిగిందని పేర్కొన్నారు. జర్నలిస్ట్పై జరిగిన దాడిని తీవ్రంగా పరిగణిస్తూ న్యాయపోరాటం చేస్తామని, న్యాయ జరిగే వరకు వదిలపెట్టమని పేర్కొన్నారు. ఇటువంటి అమానుష, దుర్మార్గమైన చర్యలను సమాజం హర్షించదని, తీవ్రంగా వ్యతిరేకించాలని పిలపుపునిచ్చారు. దేశంలో జన్ జి పోరాటాలను గుర్తు చేస్తూ ఇటువంటి దాడులు జరుగుతున్న నేపథ్యంలో జన్ జీలు ముందుకు రావాలని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. భలవంతంగా ఏకగ్రీవాలకు అవకాశం లేదని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు తాము సహకరిస్తున్నామన్నారు. ఆత్మకూరు సీఐ, డీఎస్పీల తీరును ఈ సందర్భంగా ఖండించారు. వారు అధికార పార్టీకి చెందినట్లుగా వ్యవహరిస్తున్నారని పచ్చచొక్కాలను వేసుకున్నట్లుగా తమపై చేస్తున్న అప్రజాస్వామిక చర్యలపై ఎన్నికల కమీషన్ కు ఫిర్యాధు చేశామని, వారిని ఎన్నికల విధుల నుండి త ప్పించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ ఇసాక్ బాష మాట్లాడుతూ...జర్నలిస్ట్ సుబ్బారెడ్డిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇది హేయమైన చర్య అన్నారు. ప్రజాస్వామ్యాన్ని బ్రతికించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలపునిచ్చారు. ఇటువంటి దాడులు ప్రజాస్వామ్యానికి ప్రమాదమన్నారు. జర్నలిస్ట్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ... తాను టీడీపీ చేస్తున్న దుర్మార్గాన్ని, దౌర్జన్యాలను పత్రికల్లో అనేక కథనాలను వ్రాస్తూ...ప్రజల్లో చైతన్యం తీసుకువస్తూ, ఎన్నికల్లో ఏకగ్రీవాలు లేకుండా ప్రజాస్వామ్యంలో ఎన్నికలు జరిగేందుకు కృషిచేస్తున్న తనపై దాడి చేయడం జరిగిందని తెలిపారు. తనపై దాడికి పాల్పడిన వారితో తప్పుడు కేసులు పెడతానని చెప్పడం దారుణంగా ఉందన్నారు.

నంద్యాల మున్సిపాలిటీలో ప్రజా పాలన అందిస్తా

-అభివృద్ధి... ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన అజెండా

-మహిళా ఓటర్లు దంపతులను దీవించాలి

-మున్సిపల్ ఛైర్పర్సన్ స్వతంత్ర అభ్యర్థి పట్నంశెట్టి రాధ, కౌన్సిలర్ అభ్యర్థి సూర్య మధు

-రైతునగరంలో ముగిసిన స్వతంత్ర ఛైర్ పర్సన్ కౌన్సిలర్ ఇంటింటి ప్రచారం

నంద్యాల సిటీ బ్యూరో అక్టోబర్ 30 (నంది పత్రిక) నంద్యాల మున్సిపాలిటీలో ప్రజా పాలన అందిస్తామని మున్సిపల్ ఛైర్ పర్సన్ స్వతంత్ర అభ్యర్థి పట్నంశెట్టి రాధ, 28వ వార్డు కౌన్సిలర్ స్వతంత్ర అభ్యర్థి పిఎం.లక్ష్మి నరసింహంలు అన్నారు. నంద్యాల మున్సిపాలిటీలో అభివృద్ధితోపాటు ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన అజెండా అన్నారు. నంద్యాల మున్సిపాలిటీలోని మహిళా ఓటర్లు తమని దీవించాలని కోరారు. మున్నిపల్ ఎన్నికల్లో ప్రజలు ఆదరిస్తే మున్సిపాలిటీ అభివృద్ధి చేయడం మా బాధ్యత తీసుకుంటామన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థులుగా ప్రజా క్షేత్రంలోకి వచ్చిన మాకు ఇంటింటి ప్రచారంలో ప్రజల నుంచి మంచి స్పందన లభించిదన్నారు. చివరిరోజు శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా

రైతునగరంలో సుడిగాలి పర్యటనతో హోరెత్తించారు. 28వ వార్డులోని రైతునగరంలో తమ ఎన్నికల ప్రచారాన్ని ముగించారు. ఎన్నికల ప్రచారం చివరి రోజు కావడంతో వార్డులో విస్తృతంగా పర్యటించారు. ఇంటింటి ప్రచారంలో ఓటర్లను అప్యాయంగా పలకరిస్తూ ఓటర్లను దీవించాలని కోరారు. రాధ విలేకరులతో మాట్లాడుతూ నంద్యాల మున్సిపాలిటీలో ప్రజా పాలనలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం వారంలో ఒక రోజు డయల్ యువర్ ఛైర్ పర్సన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. మున్సిపల్ సంబంధిత అధికారులతో కలిసి ఛైర్పర్సన్ వార్డు పర్యటనలను నిర్వహిస్తామన్నారు. మున్సిపాలిటీ ఆదాయ పెంపుకు ప్రత్యేక ప్రణాళిన అమలు చేస్తామన్నారు. పిజిఆర్ఎస్ తరహాలో వారంలో ఒకరోజు మీ ఛైర్ పర్సన్ కార్యక్రమంలో మున్సిపాలిటీకి సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించి వాటి సత్వర పరిష్కారానికి పెద్ద పీత వేస్తామన్నారు. ప్రధానంగా మున్సిపాలిటీ ఆదాయ వ్యయాఆలను ప్రతి ఆరు నెలలకు ఒకసారి ప్రజలకు అందుబాటులో ఉంచడమే కాకుండా శ్వేత పత్రం విడుద చేస్తామన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రభుత్వ, ప్రజాప్రతినిధుల సహకారంతో నంద్యాల మున్సిపాలిటీలో సుపరిపాలన అందించాలని

భావిస్తున్నామన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ఛైర్ పర్సన్ అభ్యర్థి పట్నంశెట్టి రాధకు కుండ గుర్తుకు, 28వ వార్డు రైతునగరం అభ్యర్థి పిఎం.

లక్ష్మినరసింహంకు కత్తెర గుర్తుకు ఓటు వేయాలని కోరారు. వీరి వెంట సంజీవ పవన్ కుమార్, సుజిత, శోభా, సుబ్బయ్య, దామరాకుల చైతన్య కమార్, మాదం సుమన్బాబు, కొప్పుల శ్రీనివాసులు, చెరుకు కోటేశ్వరరావు, సురేష్, మద్దిలేటి, శ్రీనివాసులు, మనోహర్, తదితరులు ఉన్నారు.

చెప్పాం చేస్తున్నాం చేస్తూనే ఉంటాం!

ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోండి

మీ అమూల్యమైన ఓటు టీడీపీ మేయర్, 48,49 అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించండి

ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్పర్సన్ కమ్మరి పార్వతమ్మ

కర్నూలు సిటీ నందిపత్రిక పాణ్యం నియోజకవర్గ శాసనసభ్యురాలు, నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గౌరు చరితా రెడ్డి ఆదేశాల మేరకు, ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్ పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా సాగింది. కల్లూరు మండలం పరిధిలోని 48వ వార్డులో నాగులకట్ట ఆఫీస్ నుండి లెప్రసి కాలనీ మీదుగా ఆదర్శ నగర వరకు, అలాగే టీడీపీ నాయకులు ప్రచారం జోరుగా నిర్వహించారు.ప్రతి కాలనీ, ప్రతి వీధి తిరుగుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ముఖ్యంగా కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి జరుగుతున్న మేలును ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కర్నూలు మేయర్ అభ్యర్థి బొల్లెద్దుల విజయ ప్రత్యూష ని, 48వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి సుతారు రాఘవేంద్ర ని, 49వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి బి. శివ పార్వతి ని సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించవలసిందిగా ప్రజలను అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ టూరిజం బోర్డు డైరెక్టర్ షేక్ ముంతాజ్, 48వ వార్డు ఇన్చార్జి నాగేశ్వర రావు, టీడీపీ సీనియర్ కార్యకర్తలు,శ్రీవాణి ఇమ్మానియేల్, ఎన్టీఆర్ నగర్ సోమన్న, గాంధీ, నూర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

కర్నూల్ కార్పొరేషన్ ఎన్నికలలో సీపీఐ అభ్యర్థులను ఆదరించండి

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె రామాంజనేయులు

కర్నూలు సిటీ నందిపత్రిక ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ, ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేసే విధంగా అధికార కూటమి వ్యవహరిస్తోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె రామాంజనేయులు విమర్శించారు.

ప్రజల హక్కులు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే సిపిఐ అభ్యర్థులను కర్నూల్ కార్పొరేషన్ ఎన్నికల్లో గెలిపించాలని కె రామాంజనేయులు ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు 51వ వార్డు సీపీఐ అభ్యర్థి గొల్ల శ్రీకాంత్ విజయాన్ని కాంక్షిస్తూ సంతోష్ నగర్, గీతా ముఖర్జీ నగర్ లో భారీ ఎన్నికల ప్రచార ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె రామాంజనేయులు మాట్లాడుతూ అధికార బలంతో ప్రతిపక్ష అభ్యర్థులను అడ్డుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికే విరుద్ధమని అన్నారు. సీపీఐ అభ్యర్థులను గెలిపించడం ద్వారా ప్రజల సమస్యలను పాలకుల దృష్టికి బలంగా తీసుకెళ్లేందుకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. హామీల అమలులో వైఫల్యం,ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యం ప్రభుత్వ పాలనపై ప్రజల్లో అసంతృప్తిని పెంచుతున్నాయని అన్నారు. స్థానిక ఎన్నికల్లో ఓటమి భయంతో తెలుగుదేశంపార్టీ వివిధ ప్రాంతాల్లో ప్రతిపక్ష, వామపక్ష అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయకుండా అడ్డంకులు సృష్టిస్తోందని ఆరోపించారు. టీడీపీ కార్యకర్తలు, పోలీసు యంత్రాంగం, ఎన్నికల కమిషన్ కుమ్మక్కై ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహిస్తామన్న ముఖ్యమంత్రి ప్రకటనలకు, క్షేత్రస్థాయిలో చోటుచేసుకుంటున్న

పరిణామాలకు పొంతన లేదని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునే వాతావరణ కల్పించాల్సిన బాధ్యత పాలకులపై ఉందని స్పష్టం చేశారు. ఒకప్పటి ఆంధ్ర రాష్ట్ర రాజధాని నగర అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే సొంతంగా కర్నూల్ నగరం ట్రాఫిక్ సమస్య పరిష్కారం కావాలన్నా, మంచినీటి సమస్య శాశ్వత పరిష్కారం దొరకాలన్న కార్పొరేషన్ లో వామపక్షాల అడుగుపెట్టాలని అందుకు 51వ వార్డు సిపిఐ కార్పొరేటర్ అభ్యర్థి గొల్ల శ్రీకాంత్ కంకి కొడవలి గుర్తుకు ఓటేసి గెలిపిస్తే ఎన్నికల్లో ప్రజలు తమ తీర్పుతో పాలకపక్షానికి గుణపాఠం చెప్పినట్టు అవుతుందని ఆయన తెలిపారు . ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం సాగించే సీపీఐ అభ్యర్థులను ఆదరించాలని, కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు, ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ లెనిన్ బాబు,జిల్లా కార్యవర్గ సభ్యులుకె శ్రీనివాసులు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వి నాగరాజు, నగర సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావు, నగర కార్యవర్గ సభ్యులు అన్వర్, ఈశ్వర్, బీసన్న, భారతి నగర నాయకులు ఆశ బేగం, సోఫియా, ధనలక్ష్మి, నాగేశ్వరమ్మ, ఏఐవైఎఫ్ నాయకులు నాగరాజు, చంటి, కళాఖర్, అబ్దుల్లా, కళాకారులు డప్పు మాణిక్యం, శివ, శ్రీనివాసులు, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

గోపవరంలో వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచార జోరు

బ్రాహ్మణపల్లె ఎంపిటీసీ స్థానంలో ఇంటింటా ప్రచారం..

ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా, ఆదిత్య రెడ్డి ఆధ్వర్యంలో ఓట్ల అభ్యర్థన

గోపవరం, అక్టోబర్ 30 (నంది పత్రిక)వైయస్సార్ కడప జిల్లా గోపవరం మండలంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ఈ నేపథ్యంలో బ్రాహ్మణపల్లె ఎంపీటీసీ స్థానంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర విద్యార్థి విభాగ ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేపట్టారు.

ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మమేకం ప్రచారంలో భాగంగా వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. పార్టీ అభ్యర్థులకు మద్దతు తెలపాలని, రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ, ప్రజలతో మమేకమై ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు.

భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా, ఆదిత్య రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రచార కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామంలో ఇంటింటా తిరుగుతూ పార్టీ విధానాలను, ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓటర్ల మద్దతు కోరారు. పార్టీ శ్రేణుల ఉత్సాహంతో గ్రామంలో ఎన్నికల సందడి నెలకొంది.

విజయమే లక్ష్యంగా ముందుకు.. గోపవరం మండలంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల్లో పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. గ్రామస్థాయిలో ప్రజలను నేరుగా కలుసుకుంటూ, వారి మద్దతు కూడగట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజల ఆదరణతో పార్టీ అభ్యర్థులను గెలిపించాలనే లక్ష్యంతో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగుతున్నారు.

కర్నూలులో కాంగ్రెస్‌కు ప్రజల నుంచి విశేష స్పందన

మేయర్, కార్పొరేటర్ అభ్యర్థులకు మైనారిటీలు, క్రైస్తవులు, బడుగు బలహీన వర్గాల మద్దతు

ఏఐసీసీ సభ్యులు జె లక్ష్మీ నరసింహ యాదవ్

కర్నూలు సిటీ నందిపత్రిక కర్నూలు నగరపాలక సంస్థ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని ఏఐసీసీ సభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జే. లక్ష్మీ నరసింహ యాదవ్ పేర్కొన్నారు. నగరంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొంటూ తమ అభిప్రాయాలను వెల్లడిస్తున్నారని తెలిపారు.

శుక్రవారం నగరంలోని 23, 34వ వార్డుల్లో ఆయన విస్తృతంగా పర్యటించి మేయర్ అభ్యర్థి డాక్టర్ కే తామర వేణి తో పాటు 25వ వార్డు కాంగ్రెస్ కార్పొరేటర్ అభ్యర్థి తరఫున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ వర్గాల ప్రజలను కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జై లక్ష్మీ నరసింహ యాదవ్ మాట్లాడుతూ.. ముస్లిం మైనారిటీలు, క్రైస్తవులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థులకు స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతుండటం సంతోషంగా ఉందన్నారు. పలు మసీదుల వద్ద మత పెద్దలను కలిసినప్పుడు వారు కాంగ్రెస్ పార్టీకి తమ మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చినట్లు వెల్లడించారు. గత కాంగ్రెస్ పాలనలో కర్నూలు నగరం సాధించిన అభివృద్ధిని ప్రజలు ఇప్పటికీ గుర్తు చేసుకుంటున్నారని అన్నారు. నగర అభివృద్ధిలో కాంగ్రెస్ పార్టీ చేసిన కృషిని పలువురు ప్రస్తావిస్తున్నారని తెలిపారు. అన్ని వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను బరిలో నిలిపి ఉంటే బాగుండేదని ప్రజల నుంచి వస్తున్న అభిప్రాయాలు తనను ఆలోచింపజేశాయని చెప్పారు. గత పది రోజులుగా నిర్వహిస్తున్న ప్రచారానికి చివరి దశలో ఇంతటి ప్రజాదరణ లభిస్తుందని ఊహించలేదన్నారు.

ప్రజల ఆదరణ, వివిధ సామాజిక వర్గాల నుంచి వస్తున్న మద్దతు పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతోందని పేర్కొన్నారు. ఎన్నికల్లో ప్రజల తీర్పు కీలకమని, కాంగ్రెస్ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేస్తున్నారని జై లక్ష్మీ నరసింహ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసి అధ్యక్షులు కే బాబురావు కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయు కాంగ్రెస్ అభ్యర్థులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని కాపాడండి - ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించండి.

కర్నూలు జిల్లా ఓటర్లకు విజ్ఞప్తి.
యస్ సి, యస్ టీ, బీసీ, మైనారిటీ మహిళా ఐక్య వేదిక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి

కర్నూలు సిటీ నందిపత్రిక కర్నూలు జిల్లా ఓటర్లు మీ ఓటు వినియోగించుకునే ముందు ఒక్క క్షణం ఆలోచించండి అని ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక తెలియజేస్తుంది. గత వైసిపి ప్రభుత్వం నియంతృత్వ ధోరణితో పరిపాలన చేసింది అని కూటమి ప్రభుత్వాన్ని మనమందరమూ ఆదరించి అధికారం ఇచ్చాము. కానీ ఈ ప్రభుత్వం కూడా నియంతృత్వ ధోరణితోనే పరిపాలన చేస్తూ, ప్రభుత్వ వ్యవస్థలను నాశనం చేస్తూ పాలన సాగిస్తోంది. వైసిపి ప్రభుత్వం, కూటమి ప్రభుత్వం రెండింటి ధోరణి ఒక్కటే అని స్పష్టంగా మనకు తెలిసింది. రాజ్యాంగబద్ధంగా ప్రభుత్వాలు పరిపాలన సాగించలేవని స్పష్టంగా అర్థమైంది. ఇలాంటి సమయంలో ప్రజలు ఆలోచించి అధికార - ప్రతిపక్ష రెండు ప్రధాన పార్టీలకు బుద్ధి చెబుతూ మీరు సరైన నిర్ణయం తీసుకుని మీ విలువైన ఓటును ప్రజాస్వామ్యాన్ని గౌరవించే వ్యక్తులకు వేయాలని రాజ్యాంగాన్ని కాపాడండి - ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించండి అని ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక మీద అందరినీ కోరుతుంది.

ప్రజలకు చేరువగా ప్రభుత్వ పథకాలు టిడిపి సీనియర్ నాయకులు భార్గవ్ రామ్

ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 30, నంది పత్రిక ప్రజలకు అవసరమైన నిత్యావసర సరుకులు సకాలంలో అందేలా ప్రభుత్వం చేపడుతున్న చర్యల్లో భాగంగా ప్రజలకు చేరువగా చౌక ధరల రేషన్ దుకానాన్ని తీసుకరావడం జరిగిందని టిడిపి సీనియర్ నాయకులు భార్గవ్ రామ్ తెలిపారు. శుక్రవారం ఆళ్లగడ్డ పట్టణంలోని విశ్వరూప నగర్ (ఆచారి కాలనీ)లో 53వ చౌక ధరల రేషన్ దుకాణాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు రేషన్ సరుకుల పంపిణీ మరింత సులభంగా అందుబాటులోకి వచ్చిందన్నారు. స్థానిక ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని ఆయన తెలిపారు. అంతకుముందు అక్కడ చేరుకు ఆయనకు కాలనీ వాసులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కాళికామాత ఆలయంలో అమ్మవారిని దర్శించు ఉన్నారు ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ హుసేన్ బాషా, రేషన్ షాప్ డీలర్ రామాచారి టిడిపి నాయకులు నాగిరెడ్డిపల్లి శేఖర్ రెడ్డి, నరసయ్య , మాజీ కౌన్సిలర్ శూలం నరసింహుడు, రేషన్ డీలర్లు కాలనీవాసులు టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గూడూరు నగర పంచాయతీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎంపీ నాగరాజు కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

కర్నూలు సిటీ నందిపత్రిక గూడూరు నగర పంచాయతీ ఎన్నికలలో కూటమి అభ్యర్థి దమాం సునీతా భాయ్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అలాగే నగర పంచాయతీ పరిధిలోని అన్ని వార్డుల్లో కూటమి వార్డు సభ్యుల అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించి, కూటమి విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులు కోరారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, ప్రజల ఆదరణతో కూటమి అభ్యర్థులను ఘన విజయం వైపు నడిపించాలని నాయకులు కార్యకర్తలకు సూచించారు.కేడీసీసీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో గూడూరు నగర పంచాయతీలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు జనసేన ఇంచార్జి అకేపోగు రాంబాబు , గూడూరు నగరపంచాయతీ చైర్మన్ అభ్యర్థి దమామ్ సునీత భాయ్ కూటమి వార్డ్ మెంబర్లు,గూడూరు టౌన్ ప్రెడీడెంట్ రామాంజనేయులు,సృజన్, రేమట వెంకటేష్, శశావలి , బుదంగలి, సులేమాన్, పౌలు, సురేష్,బీజేపీ మండల కన్వీనర్ రంగస్వామి, కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

టాస్క్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఉపాధి

తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్స్ నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో డిగ్రీ పూర్తి చేసిన యువతకు శిక్షణ అందజేసి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్టు టాస్క్ రీజనల్ సెంటర్ కోఆర్డినేటర్ నగేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇన్ఫోసిస్ సహకారంతో లెర్నెట్ స్కిల్స్ & టాస్క్ నిర్వహించే ఈ శిక్షణ తరగతులు భూపాలపల్లి లోని టాస్క్ కేంద్రంలో నవంబర్ 5 నుంచి ప్రారంభం కానున్నట్లు ఆయన తెలిపారు. 18 సంవత్సరాల నుండి 28 సంవత్సరాల లోపులో గల డిగ్రీ పూర్తి చేసిన యువతి, యువకులు ఈ శిక్షణకు అర్హులని, రోజుకి 4 నుండి 5 గంటల పాటు మొత్తం 90 గంటలు శిక్షణ అందజేసి ప్రైవేటు రంగంలో ఉద్యోగ

నంద్యాల పట్టణ ప్రగతి కోసం డాక్టర్ బాబన్ ను, కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీ తో గెలిపించండి: మంత్రి ఫరూక్

డాక్టర్ బాబన్ కు మద్దతు గా డాక్టర్ల కుటుంబ సమావేశం నిర్వహణ

నంద్యాల పట్టణ అభివృద్ధి కోసం అంకిత భావంతో కృషి చేస్తాను: డాక్టర్ బాబన్

తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలు,అభివృద్ధి కూటమి అభ్యర్థులను విజయ పథంలో నడిపిస్తాయి: డాక్టర్ రవి కృష్ణ.

నంద్యాల సిటీ బ్యూరో అక్టోబర్ 30 (నంది పత్రిక) నవంబర్ ఒకటవ తేదీన జరగనున్న పురపాలక ఎన్నికలలో చైర్మన్ పదవికి కూటమి తరపున పోటీ చేస్తున్న తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ బాబన్ కు మద్దతు గా గురువారం రాత్రి స్థానిక ఫంక్షన్ హాల్ లో నంద్యాల వైద్యుల కుటుంబాల తో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ.ఎమ్.ఎ. రాష్ట్ర మాజీ అధ్యక్షులు, ఐ.ఎమ్.ఎ కేంద్ర కమిటీ సభ్యులు డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్, తెలుగు దేశం పార్టీ పురపాలక చైర్మన్ అభ్యర్థి డాక్టర్ బాబన్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. నంద్యాల ఆంజనేయ స్వామి ఆలయం చైర్మన్ డాక్టర్ అనిల్ కుమార్, చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ మహమూద్ నిర్వహణలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో మంత్రి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల పట్టణ అభివృద్ధి కోసం కూటమి తరుపున పోటీ చేస్తున్న తెలుగుదేశం పార్టీ చైర్మన్ అభ్యర్థి డాక్టర్ బాబన్ ను, 52 వార్డులలో కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీ గెలిపించాలని పిలుపునిచ్చారు. తాను నంద్యాల అభివృద్ధి కోసం విశేషంగా కృషి చేశానని,ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పరుగులు పెడుతున్నదని,పేదల జీవితాలలో వెలుగులు నింపాలని అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వివరించారు. డాక్టర్ బాబన్ మాట్లాడుతూ నంద్యాల పట్టణ అభివృద్ధి కోసం అంకితభావంతో కృషి చేస్తానని ప్రకటించారు. మంత్రి ఫరూక్ సహకారంతో పట్టణ అభివృద్ధికి పాటుపడతానని హామీ ఇచ్చారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్, మంత్రి ఫరూక్ ల ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం పేదల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి పనులు కూటమి అభ్యర్థులను విజయ పథంలో నడిపిస్తాయని అన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి, ప్రొద్దుటూరు శాసనసభ పార్టీ పరిశీలకులు ఏవిఆర్ ప్రసాద్, సీనియర్ వైద్యులు డాక్టర్ గెలివి సహదేవుడు,ఆంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ డాక్టర్ అనిల్ కుమార్, ఐ.ఎమ్.ఎ. రాష్ట్ర కమిటీ సభ్యురాలు డాక్టర్ వసుధ మాట్లాడుతూ కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పట్టణ వైద్యులు కుటుంబ సభ్యులతో అధిక సంఖ్యలో హాజరయ్యారు.

కర్నూలు నగర అభివృద్ధి కోసం కూటమి అభ్యర్థులను గెలిపించండి: మంత్రి టీజీ భరత్

వైసీపీకి మళ్లీ అవకాశం ఇవ్వాల్సిన అవసరం లేదు..

అభివృద్ధికి అడ్డుపడతారు తప్ప చేసేదేమీ లేదు.. మంత్రి టీజీ భరత్

కర్నూలు సిటీ నందిపత్రిక కర్నూలు నగరంలోని బీక్యాంప్‌లో ఉన్న గర్ల్స్ హైస్కూల్ గ్రౌండ్‌లో వాకర్స్‌తో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్ మాట్లాడారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు మద్దతు తెలిపి గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం హౌసింగ్ బోర్డు కాలనీలోని సంస్కృతి పార్కులో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డితో కలిసి స్థానికులతో మంత్రి మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. రాష్ట్రంతో పాటు కర్నూలు నగర అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. నగర అభివృద్ధి మరింత వేగంగా కొనసాగాలంటే మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. మేయర్ అభ్యర్థి బొల్లెద్దుల విజయ ప్రత్యూషను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించడంతో పాటు, కూటమి కార్పొరేటర్ అభ్యర్థులను కూడా ప్రజలు గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని మంత్రి విమర్శించారు. 2024 ఎన్నికల్లోనే ప్రజలు వైసీపీకి కేవలం 11 అసెంబ్లీ స్థానాలను ఇచ్చి తమ తీర్పును స్పష్టంగా చెప్పారన్నారు. అయినప్పటికీ మళ్లీ మున్సిపల్ ఎన్నికల్లో గెలిచి అభివృద్ధి చేస్తామని వైసీపీ నాయకులు చెబుతున్నారని విమర్శించారు. వైసీపీ అభ్యర్థులు గెలిచినా నగరానికి ఒరిగేదేమీ ఉండదని, అభివృద్ధికి అడ్డుపడటం తప్ప వారు చేసేదేమీ లేదని మంత్రి వ్యాఖ్యానించారు. ప్రజలు ఆలోచించి నగర అభివృద్ధికి కట్టుబడి ఉన్న కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు.

వసతి, సంక్షేమ గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో అధికారుల తనిఖీలు

జిల్లాలోని వివిధ వసతి గృహాలు, సంక్షేమ గురుకుల పాఠశాలలు, కళాశాలలను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఆదేశాల మేరకు మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహాలు, గురుకుల హాస్టల్ లో విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక వసతులు, సదుపాయాలు, భోజన ఏర్పాట్లను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

గ్రామాల అభివృద్ధి వైఎస్సార్సీపీతోనే

- జెడ్పీటీసీ అభ్యర్థి తిరుపాటి శ్యామలమ్మ

కొత్తపల్లి - నంది పత్రిక : మండలంలోని గ్రామాల అభివృద్ధి కేవలం వైఎస్సార్సీపీతోనే సాధ్యం అవుతుందని జెడ్పీటీసీ అభ్యర్థి తిరుపాటి శ్యామలమ్మ అన్నారు. శుక్రవారం మండలంలోని దుద్యాల గ్రామంలో ఎంపీటీసీ అభ్యర్థి చందమాల శోభలతతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజలు విలువైన ఓటు హక్కును సరైన నాయకుడిని ఎన్నుకొనేందుకు వినియోగించాలన్నారు. వైఎస్సార్సీపీ అభ్యర్థుల గెలుపుతోనే స్థానిక సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. అదేవిధంగా శివపురం ఎంపీటీసీ అభ్యర్థి మహమ్మద్ గౌస్ శివపురంలో, గోకవరం ఎంపీటీసీఅభ్యర్థి మల్లికార్జున రెడ్డి ఎం.లింగాపురం, బట్టువారిపల్లె గ్రామంలో ప్రజలకు వద్దకు వెళ్లి వారిని అదరిస్తే గ్రామాలలో అభివృద్ధి. సంక్షేమం కోసం పాటుపడతామని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ కె.సుధాకర్ రెడ్డి, నాయకులు జయరాం, రామసుబ్బారెడ్డి, నాగరత్నం. నంద్యాల ఉస్మాన్, మునిరంగ, మారెన్న, రఘురామి రెడ్డి, నాగేశ్వర రెడ్డి. జయన్న. తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రీయ ఏక్తా దివాస్ రన్ ఫర్ యూనిటీ.

జాతీయ సమైక్యత పరుగును జెండా ఊపి ప్రారంభించిన ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్

కర్నూల్ సిటీ నంది పత్రిక సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి, పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల ముగింపు సందర్భంగా రన్ ఫర్ యూనిటీ కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు రాష్ట్రీయ ఏక్తా దివాస్ సందర్భంగా శుక్రవారం కర్నూలు నగరంలో జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో జాతీయ సమైక్యత పరుగును నిర్వహించారు. ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ జెండా ఊపి ఈ పరుగును ప్రారంభించారు. జిల్లా పోలీస్ కార్యాలయం- కర్నూల్ కొండారెడ్డి బురుజు నుంచి ప్రారంభమైన పరుగు కంట్రోల్ రూమ్ మీదుగా తిరిగి జిల్లా పోలీసు కార్యాలయం వరకు కొనసాగింది.దేశ సమైక్యత, సమగ్రత, అంతర్గత భద్రతను కాపాడటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా పోలీసు అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీ రెండవ బెటాలియన్ డీఎస్పీ భాషా, ఆర్ఐ శ్రీ పోతల రాజు, ఆర్ఎస్ఐలు, ఏఆర్ పోలీసులు, ఏపీఎస్పీ బెటాలియన్ పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసులు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రక్తహీనతపై ప్రత్యేక దృష్టి పెట్టండి.డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ అధికారి వెంగయ్య.

బద్వేల్,అక్టోబర్ 30 (నంది పత్రిక)గర్భవతులలో రక్తహీనతపై ప్రత్యేక దృష్టి పెట్టి, వారు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలని, వైద్య సిబ్బందికి డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ అధికారి వెంగయ్య సూచించారు. బద్వేల్ మండలం కోన సముద్రములో శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమం జరిగింది. వైద్య సిబ్బంది లార్వా, ఫీవర్, ఇంటింటి సర్వే నిర్వహించారు. పరిసరాలను శుభ్రంగా పెట్టుకోవాలని, నిల్వ ఉన్న నీటిని పడవేయించారు. గర్భవతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి వివరించడం జరిగింది. అయోడిన్ ఉప్పు వాడకం పై వాల్ పోస్టర్లను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వెంగయ్య మాట్లాడుతూ, గర్భవతులను వైద్య సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తుందన్నారు. వారికి టీకాలు, అంగన్వాడి ద్వారా పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం ఉందని, వారు ప్రైవేట్ ఆస్పత్రులకు పోవాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో కాన్పులు కావాలని, వారికి ప్రభుత్వం మూడు విడతలుగా ఆర్థిక సహాయం అందిస్తున్నారు. దోమ పుట్టకూడదు, కుట్టకూడదు అనే నినాదంతో వైద్య సిబ్బంది పనిచేస్తుందన్నారు. దోమల నివారణకు దోమతెరలే శ్రేయస్కరం అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు క్రిస్టఫర్, జనార్దన్ రావు, సిహెచ్ఓ వీణ, వైద్య సిబ్బంది ఓబులయ్య, కుమార్ లు ఆశాలు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలట్ను సద్వినియోగం చేసుకోండి

- ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకటశివారెడ్డి

కొత్తపల్లి - నంది పత్రిక : ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల విధులకు హాజరయ్యే అధికారులు వారి పోస్టల్ బ్యాలెట్ను సద్వినియోగం చేసుకోవాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకటశివారెడ్డి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి దాసరి మేరిలు శుక్రవారం వెల్లడించారు. మండలంలోని ఎన్నికల విధులో పాల్గొనే అధికారులు 30. 31 వ తేదిలలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ బూత్లలో 5 మంది వారి ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు

చివరి రోజు విస్తృత ప్రచారంలో యం పి ఎమ్మెల్యే అభ్యర్థులు మేయర్ చైర్మన్

కర్నూల్ సిటీ నంది పత్రిక కర్నూలు కార్పొరేషన్ పరిధిలో గల వార్డులలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కర్నూలు పార్లమెంట్ యం పీ బస్తిపాటి నాగరాజు కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మేయర్ అభ్యర్థి బొల్లెద్దుల ప్రత్యూష కర్నూలు నగర పాలక సంస్థ పరిధిలో ఎన్నికల ప్రచారంలో ఈ సందర్భంగా కూటమి తరఫున మేయర్ అభ్యర్థి బొల్లెద్దుల ప్రత్యూష వార్డు అభ్యర్థులను సైకిల్ కమలం గ్లాసు గుర్తులపై ఓటు వేసి వేయించి గెలిపించాలని కోరుతూ ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు అనంతరం గూడూరు నగర పంచాయతీ ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడుతూ చైర్మన్ అభ్యర్థి ధమామ్ సునీత భాయ్ మరియు వార్డు కౌన్సిలర్ 23 మంది అభ్యర్థులను సైకిల్ కమలం గ్లాసు గుర్తులపై వేసి వేయించి గెలిపించాలని రోడ్డు షో నిర్వహించారు ఈకార్యక్రమంలో యన్ డి ఎ కూటమి నాయకులు చంద్రమౌళి వేల్పులగోపాల్ రామాంజనేయులు డామం సురేష్ మల్లేష్ నాయుడు మోహన్ రెడ్డి ప్రతాప్ రెడ్డి వెంకటేష్ బెస్త ఈరన్న తదితర నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications #2-189, journalist colony, lakshmi narasimha swamy temple back side, Pulivendula Town, Y.S.R Kadapa District, Andhra Pradesh -PinCode:-516390, GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No:-APTEL/26/A6827 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

పట్టణ ఎన్నికలకు సర్వం సిద్ధం...!

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి
ప్రశాంతంగా పోలింగ్ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు
జిల్లాలో 4.39 లక్షల మంది ఓటర్లు.. 560 పోలింగ్ కేంద్రాలు, 335 కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్
నవంబర్ 1న పోలింగ్.. 3న ఓట్ల లెక్కింపు

కడప, బ్యూరో చీఫ్ అక్టోబర్ 30 నంది పత్రిక వైఎస్ఆర్ కడప జిల్లాలో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని బోర్డు మీటింగ్ హాలులో... జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు గణేష్ కుమార్, జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనాతో కలిసి ఎన్నికల సన్నద్ధతపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణకు చేసిన ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాల భద్రత, సిబ్బంది నియామకం, వెబ్‌కాస్టింగ్ తదితర అంశాలను వివరించారు.జిల్లాలోని ఏడు పట్టణ స్థానిక సంస్థల పరిధిలో నవంబర్ 1వ తేదీన ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. నవంబర్ 3వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు వెల్లడించారు. కడప నగరపాలక సంస్థతో పాటు బద్వేల్, ఎర్రగుంట్ల, రాజంపేట, పులివెందుల, జమ్మలమడుగు, మైదుకూరు పట్టణాల్లో ఎన్నికలు జరగనున్నాయన్నారు.జిల్లావ్యాప్తంగా మొత్తం 4,39,035 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వీరిలో 2,12,807 మంది పురుషులు, 2,25,681 మంది మహిళలు, 547 మంది ఇతర ఓటర్లు ఉన్నారు. కడప నగరపాలక సంస్థ పరిధిలో అత్యధికంగా 3,07,093 మంది ఓటర్లు ఉన్నారన్నారు.మొత్తం 345 వార్డులకు గాను 172 వార్డుల్లో ఎన్నికల పోటీ జరగనుంది. మేయర్, చైర్‌పర్సన్ పదవులకు 23 మంది, వార్డు సభ్యుల స్థానాలకు 313 మంది కలిపి మొత్తం 336 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. జమ్మలమడుగులో అత్యధికంగా 28 వార్డులకు 98 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. కడపలో మేయర్ పదవికి 15 మంది, 14 వార్డులకు 48 మంది పోటీ పడుతున్నారు. పులివెందులలో చైర్‌పర్సన్ పదవికి ఇద్దరు, 20 వార్డులకు 54 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారన్నారు. రాజంపేటలో 17 వార్డులకు 62 మంది, మైదుకూరులో 15 వార్డులకు 43 మంది, బద్వేల్‌లో ఒక వార్డుకు ఐదుగురు, ఎర్రగుంట్లలో ఒక వార్డుకు ముగ్గురు పోటీలో ఉన్నారని తెలిపారు.

560 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుఎన్నికల నిర్వహణ కోసం జిల్లావ్యాప్తంగా 272 ప్రాంతాల్లో 560 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటిలో 155 అత్యంత సమస్యాత్మక, 180 సమస్యాత్మక, 225 సాధారణ పోలింగ్ కేంద్రాలుగా గుర్తించారు. సమస్యాత్మక కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టారు. ఎన్నికల ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించేందుకు 335 పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేశారు. అదేవిధంగా 138 ప్రాంతాల్లో పోలింగ్ కేంద్రాల వెలుపల నిఘా కెమెరాలను ఏర్పాటు చేసి పర్యవేక్షించనున్నారు.

3,864 మంది పోలింగ్ సిబ్బంది నియామకం

ఎన్నికల విధుల నిర్వహణకు మొత్తం 3,864 మంది పోలింగ్ సిబ్బందిని నియమించారు. ఇందులో 504 మంది అదనపు సిబ్బంది ఉన్నారు. వీరితో పాటు 208 మంది సూక్ష్మ పరిశీలకులను కూడా నియమించారు. ఎన్నికల విధుల నిర్వహణలో సిబ్బంది సమన్వయంతో పనిచేసేలా చర్యలు తీసుకున్నారు.

ఓటరు స్లిప్పుల పంపిణీ 83.65 శాతం పూర్తి

ఓటర్లకు ఓటరు స్లిప్పులు అందించే కార్యక్రమం వేగంగా కొనసాగుతోంది. అక్టోబర్ 30వ తేదీ నాటికి 4,39,034 స్లిప్పులకు గాను 3,67,269 స్లిప్పులను పంపిణీ చేశారు. దీంతో 83.65 శాతం పంపిణీ పూర్తయింది. మిగిలిన స్లిప్పులను కూడా త్వరితగతిన పంపిణీ చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

పోలింగ్ రోజున స్థానిక సెలవు

నవంబర్ 1వ తేదీన పోలింగ్ జరిగే ప్రాంతాల్లో ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ సంస్థలు, ప్రైవేటు సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు స్థానిక సెలవు ప్రకటించారు. ప్రైవేటు సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు కూడా వేతనంతో కూడిన సెలవు వర్తిస్తుంది. పోలింగ్, ఓట్ల లెక్కింపు కేంద్రాలుగా వినియోగించే ప్రభుత్వ, విద్యాసంస్థల భవనాలకు అక్టోబర్ 31, నవంబర్ 3 తేదీల్లో సెలవు ప్రకటించారు.ఎన్నికల నిబంధనల మేరకు అక్టోబర్ 30వ తేదీ సాయంత్రం 5 గంటల నుంచి నవంబర్ 1వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు నిశ్శబ్ద కాలం అమల్లో ఉంటుందని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో మల్లికార్జునుడు, ఎస్డీసి శివరామిరెడ్డి, సంబంధిత ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మహారాజ్ రెస్టారెంట్‌పై ఫుడ్ సేఫ్టీ అధికారుల కొరడా!

చికెన్ లాలిపాప్ శాంపిల్స్ సేకరణ..
హైదరాబాద్ ల్యాబ్‌కు పంపిన అధికారులు

పోరుమామిళ్ల, అక్టోబర్ 30(నంది పత్రిక):ప్రజారోగ్యానికి భంగం కలిగించే ఆహార విక్రయాలపై ఫుడ్ సేఫ్టీ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ క్రమంలో శుక్రవారం కడప జిల్లా పోరుమామిళ్ల మండల కేంద్రంలోని మహారాజ్ ఫ్యామిలీ రెస్టారెంట్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కడప జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ (ఎఫ్ ఎస్ ఓ) హరిత ఆదేశాల మేరకు అధికారులు రెస్టారెంట్‌లో తనిఖీలు చేపట్టారు. ఆహార నాణ్యతపై వినియోగదారుల నుంచి వచ్చిన ఫిర్యాదులు, అందిన సమాచారంతో ఈ తనిఖీలు నిర్వహించినట్లు తెలిసింది.

వంటగదిలో పరిశీలన.. చికెన్ వంటకంపై ప్రత్యేక దృష్టి: తనిఖీల్లో భాగంగా రెస్టారెంట్ వంటగది, స్టోర్ రూమ్‌లను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. వంటకు ఉపయోగిస్తున్న నూనెలు, మసాలా దినుసులు, చికెన్, మటన్ నిల్వలను తనిఖీ చేశారు. ముఖ్యంగా చికెన్ లాలిపాప్ తయారీలో ఉపయోగిస్తున్న పదార్థాలు, రంగులు, ఆహార నాణ్యతపై అధికారులు దృష్టి సారించారు. అనుమానాల నేపథ్యంలో చికెన్ లాలిపాప్‌కు సంబంధించిన ఆహార నమూనాలను ప్రత్యేక కిట్‌లలో సేకరించారు. వాటిని పూర్తిస్థాయి పరీక్షల నిమిత్తం హైదరాబాద్‌లోని ఫుడ్ సేఫ్టీ ల్యాబొరేటరీకి పంపించారు.

ల్యాబ్ రిపోర్ట్‌పై తదుపరి చర్యలు.. హరిత స్పష్టీకరణ: ఈ సందర్భంగా ఫుడ్ సేఫ్టీ అధికారిణి హరిత మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా జిల్లావ్యాప్తంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహారాజ్ రెస్టారెంట్ నుంచి సేకరించిన నమూనాల పరీక్షా నివేదిక వచ్చిన అనంతరం నిబంధనల ఉల్లంఘనలు లేదా హానికరమైన రంగులు, రసాయనాలు ఉన్నట్లు నిర్ధారణ అయితే ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అవసరమైతే లైసెన్స్ రద్దుకు కూడా చర్యలు చేపడతామని హెచ్చరించారు.

పరిశుభ్రత పాటించాలి.. యాజమాన్యానికి అధికారుల ఆదేశాలు: రెస్టారెంట్ వంటగది పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పాత లేదా నిల్వ ఉంచిన మాంసాన్ని వినియోగించకూడదని అధికారులు సూచించారు. వంట సిబ్బంది తప్పనిసరిగా హెయిర్ క్యాప్స్, గ్లౌజెస్ ధరించాలని, వినియోగదారులకు నాణ్యమైన తాజా ఆహారాన్ని మాత్రమే అందించాలని ఆదేశించారు. తనిఖీల్లో గుర్తించిన లోపాలపై వివరణ ఇవ్వాలని యాజమాన్యానికి నోటీసులు జారీ చేసినట్లు సమాచారం.

ఆహార నాణ్యతపై అధికారుల నిఘా కొనసాగాలి: పోరుమామిళ్లలో ఫుడ్ సేఫ్టీ అధికారులు చేపట్టిన ఈ తనిఖీలపై వినియోగదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. హోటళ్లు, రెస్టారెంట్లలో ఆహార నాణ్యత, పరిశుభ్రతపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని స్థానికులు కోరుతున్నారు.

సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించండి తెలుగుదేశం కూటమిని ఓడించండి.

-సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఏ నాగరాజు.

బేతంచెర్ల అక్టోబర్ 30 (నంది పత్రిక). డోన్ నియోజకవర్గంలోని డోన్ మున్సిపాలిటీ, బేతంచర్ల నగర పంచాయతీ ఎన్నికల్లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పార్టీ అభ్యర్థులుగా 22వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా షేక్ యాస్మిన్, 23వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా వి సుబ్బారాయుడు లను సుత్తి కొడవలి నక్షత్రం గుర్తులపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికలను అపవాస్యం చేస్తున్న తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థులను చిత్తు చిత్తుగా ఓడించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఏ నాగరాజు సీనియర్ నాయకులు వై ఎల్లయ్య, వి సుబ్బరాయుడు, పట్టణ కార్యదర్శి జి వేణుగోపాల్ అన్నారు. బేతంచర్ల నగర పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం బేతంచెర్ల నగర పంచాయతీ ఎన్నికల్లో కౌన్సిలర్లుగా 22వ వార్డు, 23వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం పార్టీ కార్యదర్శి నాగరాజు, ఎల్లయ్య, సుబ్బరాయుడు వేణుగోపాల్ ఇంటింట ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా వీధుల్లో ర్యాలీ నిర్వహించి

సిపిఎం పార్టీ అభ్యర్థులకు గెలిపించాలని విస్తృత ప్రచారం నిర్వహించారు. అనంతరం సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్థానిక ఎన్నికలు నిర్వహించడంలో తెలుగుదేశం పార్టీ ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా కూని చేసిందని ఆయన ధ్వజమెత్తారు. బేతంచర్ల అభివృద్ధి విషయానికొస్తే గత మూడు సంవత్సరాలుగా అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ నుండి బేతంచర్ల పట్టణం ఏమాత్రం అభివృద్ధి చెందలేదని కాస్త కృషితో అభివృద్ధి చెందిందంటే గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి తప్ప తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఏ అభివృద్ధి చేయలేదని ఆయన అన్నారు. ఇక తాగునీటి సమస్య పరిష్కార విషయానికొస్తే గత ప్రభుత్వ హాయంలో 351 కోట్ల రూపాయలతో గోరుకలు రిజర్వాయర్ నుండి వాటర్ గ్రిడ్ పథకాన్ని తీసుకొని వచ్చి బేతంచర్ల పట్టణానికి మరియు గ్రామాలకు నీటి కొరత లేకుండా చేశారు. అయితే ప్రస్తుత తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు ఊరు బయట నీళ్లు ఉన్నాయి తప్ప ఊర్లో నీళ్లు లేకుండా చేశారని ఆయన అన్నారు. ఏది ఏమైనా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా అపహాస్యం చేస్తున్న తెలుగుదేశం కూటమి ప్రభుత్వాల వార్డు కౌన్సిలర్లను చైర్మన్ అభ్యర్థులను ఓడించి సిపిఎం పార్టీ అభ్యర్థులకు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి వేయించి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో లారీ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ బి రామాంజనేయులు, ఎస్ కాజా భాష, రామకృష్ణ, ఆటో మద్దిలేటి స్వామి సిహెచ్ మద్దిలేటి స్వామి ఆర్ మద్దయ్య విష్ణు నారాయణ, నాగరాజు రాజబాబు టింగ్ సుబ్బరాయుడు, అంకాలు చిన్న అంకాలు నరసింహులు షేక్ హసీనా, షేక్ మా బున్నీ, మాబి, మహబూబ్బి ఎస్ కే భాష, వెంకటరమణ, నారాయణ, షఫీ, మా భాష తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కూటమితోనే అభివృద్ధి సాధ్యం: మంత్రి టీజీ భరత్

జోహరాపురంలో మంత్రి టీజీ భరత్ ఎన్నికల ప్రచారం
మంత్రికి ప్రజల ఘన స్వాగతం

కర్నూలు సిటీ నందిపత్రిక కర్నూలు నగరంలోని జోహరాపురంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్ మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కర్నూలు మేయర్ అభ్యర్థి బొల్లెద్దుల విజయ ప్రత్యూష, 22వ వార్డు బీజేపీ అభ్యర్థి భువనా రెడ్డి, 23వ వార్డు టీడీపీ అభ్యర్థి ఆనంద్ బాబు ఈ ప్రచారంలో పాల్గొన్నారు. చైతన్య రథంపై

జోహరాపురం అంతటా పర్యటిస్తూ మంత్రి ప్రజలకు అభివాదం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ.. కర్నూలు నగర ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారని, ఆ అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ నగర అభివృద్ధికి ముందుకు సాగుతున్నామని తెలిపారు. నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులు నిరంతరాయంగా కొనసాగాలంటే మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. నగరంలో ఎక్కడ చూసినా ప్రజలు కూటమికి మద్దతు తెలుపుతున్నారని అన్నారు. జోహరాపురంలో స్థానిక సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని మంత్రి తెలిపారు. 23వ వార్డు టీడీపీ అభ్యర్థి ఆనంద్ బాబు తన దృష్టికి తీసుకొచ్చిన పట్టాల సమస్యను పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. అంతకుముందు మంత్రి టీజీ భరత్ 58వ వార్డులో జనసేన కార్పొరేటర్ అభ్యర్థి కిరణ్మయి కి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కూటమి అభ్యర్థిని గెలిపించాలని ప్రజలను కోరారు.

రైల్వే లైన్ వల్ల స్థలం కోల్పోతున్న వారికి న్యాయం జరిగేలా చూస్తా: మంత్రి టీజీ భరత్

ఇందిరాగాంధీ నగర్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి

కర్నూలు సిటీ నందిపత్రిక కర్నూలు నగరంలోని 59వ వార్డు ఇందిరాగాంధీ నగర్‌లో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కర్నూలులో కొత్త రైల్వే లైన్ నిర్మాణం కారణంగా ఇళ్లు కోల్పోతున్నామని స్థానికులు మంత్రికి తెలిపారు. తమకు తగిన పరిహారం అందేలా అండగా నిలవాలని కోరారు. దీనిపై మంత్రి టీజీ భరత్ స్పందిస్తూ.. రైల్వే లైన్ కోసం స్థలాలు కోల్పోతున్న వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దేశంలో ఇతర ప్రాంతాల్లో రైల్వే లైన్ల నిర్మాణం సందర్భంగా ఎక్కడ మెరుగైన పరిహారం అందిస్తున్నారో, అదే విధంగా కర్నూలులోనూ బాధితులకు తగిన పరిహారం అందేలా ప్రయత్నిస్తానని తెలిపారు. ఈ సమస్య పరిష్కారం కోసం సంబంధిత కేంద్ర మంత్రితో కూడా చర్చిస్తానని వెల్లడించారు. కర్నూలు నగరంలో అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. గత వైసీపీ పాలనకు, ప్రస్తుత కూటమి పాలనకు ఎంతో తేడా ఉందని, అభివృద్ధి విషయంలో తాము వంద శాతం మెరుగైన పనితీరు కనబరుస్తామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. కర్నూలు నగర అభివృద్ధి కొనసాగాలంటే కూటమి మేయర్ అభ్యర్థి బొల్లెద్దుల విజయ ప్రత్యూష ను, కార్పొరేటర్ అభ్యర్థి వరలక్ష్మి ను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

జవహర్ నగర్ డంపింగ్ యార్డ్‌ను తొలగించాలి

జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ కారణంగా పరిసర ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న ఆరోగ్య, పర్యావరణ సమస్యలను పరిష్కరించి, ప్రజల ప్రాణాలను కాపాడాలనే ప్రధాన డిమాండ్‌తో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ చేపట్టిన పాదయాత్రకు పరకాల నియోజకవర్గ బీజేపీ నాయకులు సంపూర్ణ సంఘీభావం తెలిపారు. ఈ పాదయాత్రలో పరకాల నియోజకవర్గ బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు తో పాటు బీజేపీ గీసుగొండ మండల అధ్యక్షుడు కొంగర రవికుమార్, సంగెం మండల అధ్యక్షుడు దామరుప్పుల చంద్రమౌళి, నడికూడ మండల అధ్యక్షుడు ఎరుకల దివాకర్ తదితర నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

తాగునీరు, డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తాం!

గెలిచిన 100 రోజుల్లోనే పనులు చేపడతాం.. బీసీ భవనానికి రూ.35 లక్షల ఎంపీ నిధుల సహకారం.
ఆదోని మండలం-2లో టీడీపీ కూటమి అభ్యర్థుల ముమ్మర ప్రచారం.

ఆదోని నంది పత్రిక ప్రతినిధి ఆదోని మండలం-2 పరిధిలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం జోరందుకుంది. ఇందులో భాగంగా నాగనాతనహళ్లి, నారాయణపురం గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థులు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఆదోని మండలం జెడ్పీటీసీ అభ్యర్థి కురువ

శంకరమ్మకు మద్దతుగా ఆమె భర్త కోసిగి బసవరాజు, తనయుడు కే. రాఘవేంద్ర (గోల్డ్), ఎంపీపీ అభ్యర్థి సులోచనమ్మ, వేణుగోపాల రెడ్డితో పాటు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప ప్రచారంలో పాల్గొన్నారు.నాగనాతనహళ్లి ఎంపీటీసీ అభ్యర్థి కురువ నరసప్ప, నారాయణపురం ఎంపీటీసీ అభ్యర్థి చంద్రశేఖర్‌లతో కలిసి నాయకులు గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలను ఓట్లు అభ్యర్థించారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం ప్రచారంలో భాగంగా గ్రామాల్లో నెలకొన్న తాగునీరు, డ్రైనేజీ సమస్యలను నాయకులు ప్రస్తావించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపిస్తే, ఎన్నికల అనంతరం 100 రోజుల్లోనే ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేసి, శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు.అదేవిధంగా బీసీ భవన నిర్మాణానికి ఎంపీ నిధుల నుంచి రూ.35 లక్షల సహకారం అందించేందుకు కృషి చేస్తామని నాయకులు తెలిపారు. గ్రామాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొంటూ ప్రజల మద్దతును కోరారు.

ప్రచారంలో పాల్గొన్న నాయకులు ఈ కార్యక్రమంలో కమ్మ రామస్వామి, మధిర భాస్కర్ రెడ్డి, చాగి మల్లికార్జున రెడ్డి, చాగి రాము, మాజీ ఎంపీటీసీలు చంద్రశేఖర్, కారన్న, మాజీ సర్పంచ్ కారుమంచి శేక్షావలితో పాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు.

పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి.
శుక్రవారం రాత్రి కర్నూలు పోలీసుల ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ

కర్నూలు సిటీ నందిపత్రిక కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు శుక్రవారం రాత్రి కర్నూలు నగరంలోని కొండారెడ్డి బురుజు నుంచి పాత బస్టాండ్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం మీదుగా జిల్లా పోలీసు కార్యాలయంలోని అమరవీరుల స్థూపం వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం అమరవీరుల స్థూపం వద్ద కొవ్వొత్తులు ఉంచి విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరులకు నివాళులర్పించారు. దేశ భద్రత, సమాజ రక్షణ కోసం పోలీసు అమరవీరులు చేసిన త్యాగాలు మరువలేనివని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, ఏపీఎస్పీ బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ నాగేంద్రరావు, డీఎస్పీలు భాషా, ప్రసాద్, సీఐలు శ్రీధర్, మన్సురుద్దీన్, ఆర్ ఐ లు, ఆర్ఎస్ఐలు, స్పెషల్ పార్టీ, ఏఆర్, రెండో బెటాలియన్ పోలీసులు పాల్గొన్నారు.

ప్రజలు విజ్ఞతతో ఆలోచించండి

సంత జూటూరు బహిరంగ సభలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

బండి ఆత్మకూరు నంది పత్రిక అక్టోబర్ 30: గ్రామాలలోని ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఓట్లు వేయాలని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న సంత జుటూరు గ్రామంలో జరిగిన బహిరంగ సభలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. గ్రామాలలో జరిగిన అభివృద్ధి పనులను గురించి ప్రజలు బేరీజు వేసుకోవాలని ప్రజలకు సూచించారు. గత వైయస్సార్ ప్రభుత్వంలో ప్రస్తుతం కూటమి ప్రభుత్వ హయాంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజలు గుర్తించాలని బుడ్డా అన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో ఎన్నో రకాలుగా అభివృద్ధి పనులు జరిగాయని బుడ్డా అన్నారు. ప్రతి పేదవాడికి న్యాయం జరగాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఎంతోమంది పేదలకు పార్టీలకతీతంగా ఆర్థిక సాయం అందజేయడం జరిగిందని అన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో ప్రత్యేకంగా చర్చించి అందరికీ ముఖ్యమంత్రి సహాయనిధి కింద ఆదుకొని, అందరిని ఆదుకోవడం జరిగిందని అన్నారు. జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తాతిరెడ్డి తులసి రెడ్డి గురించి మాట్లాడుతూ, గత 15 సంవత్సరాలుగా న్యాయవాది వృత్తిలో ఉంటూ పేదలకు సహాయ సహకారాలను అందజేయడం జరిగిందని అన్నారు. ప్రజా ఆశీస్సులతో భవిష్యత్తులో తులసి రెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ గా ఎంపిక అయ్యే అవకాశాలు లేకపోలేదని అన్నారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి జరిగిందని ప్రజలందరూ భావిస్తే, తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే, మేమంతా మరింత ఉత్సాహంగా అభివృద్ధి పనులలో భాగస్వామ్యం అవుతామని అన్నారు.

ఘర్షణలు పెట్టడమే వారి పని

గ్రామాలలో ఎన్నికలలో నామినేషన్ వేయించడం, ఘర్షణలను సృష్టించడం, తర్వాత సూట్ కేసులను సర్దుకొని వెళ్ళిపోవడమే వైఎస్ఆర్ నాయకుల పని అని జెడ్పిటిసి అభ్యర్థి తాతిరెడ్డి తులసి రెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి నారా లోకేష్, నాయకుల సారథ్యంతో గ్రామాలు అభివృద్ధి దిశగా పయనిస్తున్నాయి అని అన్నారు. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అందరికీ అందుబాటులో ఉంటారని తులసి రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే సహకారంతో భవిష్యత్తులో మనమంతా గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలంటే ప్రస్తుతం ఎన్నికలలో పోటీ చేస్తున్న ఎంపీటీసీ అభ్యర్థులను నన్ను అందరూ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మండలంలో ప్రతి గ్రామంలోనూ ప్రతి నాయకులతోనూ తనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని, దానిని దృష్టిలో పెట్టుకుని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆశీస్సులతో జడ్పిటిసి అభ్యర్థిగా మీ ముందుకు రావడం జరిగిందని అన్నారు. మీరు నన్ను జడ్పిటిసి అభ్యర్థిగా గెలిపిస్తే ఎమ్మెల్యే సహకారంతో గ్రామాల అభివృద్ధిలో పాలుపంచుకుంటానని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు. అంతకుముందు మండలంలో పోటీ చేస్తున్న 14 మంది అభ్యర్థులను ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి వేదికపైకి పిలిపించి ప్రజలకు పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు కంచర్ల సురేష్ రెడ్డి, కల్లర్ల లింగారెడ్డి మహేశ్వర్ రెడ్డి, మాజీ కన్వీనర్ నందిపాటి నరసింహారెడ్డి, వడ్డు మధుసూదన్ రెడ్డి, జాకీర్ ఖాన్, ఈరోజుతోపాటు జనసేన, బిజెపి పార్టీకి చెందిన నాయకులతోపాటు అన్ని గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ కన్వీనర్లు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఎన్నికలలో డబ్బులు పంచుతున్న వారిని పట్టుకొని అరెస్ట్ చేసిన నాల్గవ పట్టణ సీఐ విక్రమ సింహ

కర్నూలు సిటీ నందిపత్రిక మునిసిపల్ ఎలక్షన్స్ సందర్భంగా డబ్బులు పంచుతున్నారు అన్న విషయం పై పోలీస్ వారు జరిపిన రైడ్స్ లో భాగంగా

1. 47 వ వార్డు మెంబెర్ గా వైస్సార్సీపీ పార్టీ తరుపున పోటీ చేస్తున్న సిద్ధారెడ్డి శ్రీధర్ రెడ్డి కి సంబంధించిన హరి ప్రసాద్, భరత్ కుమార్, మద్దిలేటి లు వాసవి నగర్ లో డబ్బులు పంచుతుండగా వారిని పట్టుకొని వారి నుండి రూ. 1,11.420/- డబ్బులను మరియు ఓటర్ స్లిప్స్ లను స్వాదీనం చేసుకొని పై నలుగురి మీద కేసు నమోదు చెయ్యడమైనది ... 2. 43 వార్డ్ మెంబెర్ గా వైస్సార్సీపీ తరుపున జయంతి హేమంత్ కుమార్ రెడ్డి, సానా కృష్ణ కాంత్ ల్లు డబ్బులు పంచుతుండగా వారిని పట్టుకొని వారి నుండి రూ 42,000/- లను చేసుకొని వారిని ఓటర్లకు డబ్బులు పంచడానికి ప్రోత్సహించిన సానా శ్రీనివాసులు, సానా అనసూయ ల మీద కేసు నమోదు పరచడమైనది.. 3. 38 వ వార్డ్ మెంబెర్ గా వైస్సార్సీపీ తరుపున పోటీ చేయుచున్న ప్రవల్లిక భర్త శివారెడ్డి ల సూచనల మేరకు ఓటర్లకు డబ్బులు పంచుతున్న కురువ శ్రీనివాసులు, కరుణాకర్ రెడ్డి మరియు హర్షద్ లను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ. 27,500/- అమౌంట్ ని స్వాధీన పరచుకొని ఈ ఐదుగురి మీద కేసు నమోదు చేయడం జరిగింది.

4. 47 వ వార్డు కి తెలుగుదేశం పార్టీ తరుపున వార్డ్ మెంబర్ గా పోటీ చేయుచున్న తిరుమలేశ్వర్ రెడ్డి సూచన మేరకు వాసవి నగర్ నందు శ్రీకాంత్ అనేటువంటి వ్యక్తి ఓటర్లకు ప్రలోభ పెట్టే విధంగా డబ్బులు పంచుతుండగా అతన్ని అరెస్టు చేసి అతని వద్ద నుండి రూ. 11000/- రూపాయలు సీజ్ చేసుకొని వీరిద్దరి మీద కేసు నమోదు చేయడం జరిగింది.

5. 47 వ వార్డు వైఎస్ఆర్సిపి పార్టీ వార్డ్ మెంబర్గా పోటీ చేయుచున్న సిద్ధారెడ్డి శ్రీధర్ రెడ్డి తరుపున గడివేముల బ్రహ్మానందరెడ్డి మరియు లక్ష్మీ విలాస్ నందు నివాసం ఉన్నటువంటి వెంకటరమణ అనే వ్యక్తులు డబ్బులు పంచుతుండగా వారిని అరెస్ట్ చేస్కో వారి నుండి ఓటర్ స్లిప్పులు మరియు రూ. 7600 డబ్బులు సీజ్ చేసుకొని వీరిద్దరి మీద కేసు నమోదు చెయ్యడం జరిగింది.

6. అదేవిధంగా 46వ వార్డు తరపున పోటీ చేయుచున్న వైఎస్ఆర్సిపి పార్టీకి చెందిన ఎరుకల మద్దిలేటి తరపున తరుణ్ శ్రీరామ్ కుమార్ మరియు కె.వి నరేంద్రలు డబ్బులు పంచుతుండగా వారిని పార్థా గ్రాండ్ హోటల్ వద్ద అరెస్టు చేసి వీరి వద్దనుండి రూ. 12700/- అమౌంట్ను స్వాధీన పరుచుకొని ఓటర్ స్లీప్ లో స్వాధీనపరచుకొని ఈ నలుగురు మీద కేసు నమోదు చేయడం జరిగింది.

7. అదేవిధంగా వైఎస్ఆర్సిపి పార్టీకి చెందినటువంటి 45వ వార్డు అభ్యర్థి సుమశ్రీ మరియు నవీన్ కుమార్ రెడ్డి ఇద్దరూ కలిసి వారి తరపున డబ్బులు పంచవలసిందిగా చెప్పిన సూచన మేరకు శ్రీనివాసులు మరియు పురుషోత్తం రెడ్డిలు ఇద్దరు కూడా డబ్బులు పంచుతూ ఉండగా వారిని 45వ వార్డు చెన్నమ్మ సర్కిల్ సుంకలమ్మ గుడి వద్ద వారిని అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ. 16 వేల రూపాయల డబ్బులను స్వాధీనం చేసుకొని ఈ నలుగురు మీద కేసు నమోదు పరచడం జరిగింది.

8. ముజాఫర్ నగర్ 41వ వార్డ్ వైఎస్ఆర్సిపి తరపున పోటీ చేయుచున్న బోయ జల్లన్న గారి రామకృష్ణ తరపున డబ్బులు పంచుతున్నటువంటి ముజ్ఫర్ నగర్ పందిపాడుకు చెందిన షకీల్ అహ్మద్, కలీం భాష, వెంకటరమణ, అజయ్ కుమార్ లను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ. 5500/- నగదు ను స్వాధీనం చేసుకొని ఈ ఐదుగురి మీద కేసు నమోదు పరచడం జరిగింది.

9. అదేవిధంగా శరీరనగర్ నందు ఎటువంటి ముందస్తు అనుమతులు లేకుండా కళాజాతర బృందాలతో ఎన్నికల ప్రచారం చేయుచున్నటువంటి జనసేన పార్టీకి చెందిన జి కృష్ణయ్య, వీరేష్, రఘు మరియు బుచ్చన్న ల మీద ఎన్నికల నియమావళి ఉల్లంఘనల కింద కింద పై నలుగురి పై కేసు నమోదు చెయ్యడం జరిగింది..

10. అదేవిధంగా 59 వ వార్డు కి వైఎస్ఆర్సిపి తరపున పోటీ చేయుచున్న అభ్యర్థి కొడుకు అయిన కురువ మల్లికార్జున సూచన మేరకు డబ్బులు పంచుతున్న జరదొడ్డి జయన్న ని అరెస్ట్ చేసి అతని వద్ద నుండి రూ. 13,400/- డబ్బులను సెజ్ చేసి వీరి ఇద్దరి మీద కేసు నమోదు చెయ్యడమైనది. 11. అదేవిధంగా 58 వ వార్డు అభ్యర్థి భాస్కర్ రెడ్డి తరుపున డబ్బులు పంచుతున్న నంద కిషోర్ ని అరెస్ట్ చేసి అతని వద్ద నుండి రూ. 27,000/- డబ్బులు మరియు ఓటర్ స్లిప్పులను స్వాదేనం చేసుకొని కేసు నమోదు చెయ్యడమైనది. ఈరోజున మొత్తం 32 మంది మీద 11 కేసులు నమోదు చేసి సుమారు రూ. 2,77,000/- పంచుతున్న ఓటర్ స్లిప్స్ ను సీజ్ చెయ్యడమైనది.

పూలుకుంటలో జడ్పిటిసి అభ్యర్థి సుగవాసి ప్రసాద్ బాబు గడపగడపకు ఎన్నికల ప్రచారం

రాయచోటి అక్టోబర్ 30 (నంది పత్రిక రిపోర్టర్) అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం గాలివీడు మండలంలోని పూలు కుంట, బోరెడ్డిగారిపల్లి గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం ఉత్సాహభరితంగా సాగింది. సీతారామాలయం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించిన రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాలివీడు జడ్పిటిసి అభ్యర్థి సుగవాసి ప్రసాద్ బాబు , తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు మండిపల్లి లక్ష్మి ప్రసాద్ రెడ్డి తో కలిసి పూలు కుంట బోరెడ్డి గారి పల్లి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అడుగడుగునా ప్రజల ఆత్మీయ పలకరింపులు, మహిళల మంగళహారతులు, పూలదండలతో ఘన స్వాగతాలు ప్రచార ఉత్సవాన్ని నిరాడంబరంగా గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలను తెలుసుకుంటూ, గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలనే లక్ష్యంతో నాయకులు ముందుకు సాగారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం ప్రజల ఆకాంక్షలే ప్రాధాన్యం! రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ అభివృద్ధి లక్ష్యాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ నాయకులు ప్రచారాన్ని కొనసాగించారు. పాలకొండరాయుడు కుటుంబ వారసత్వం ప్రజలతో విడదీయలేని అనుబంధం గాలివీడు అభివృద్ధే లక్ష్యం గా పని చేస్తామన్నారు. ప్రజల ఆదరాభిమానాల మధ్య సాగిన ఈ ప్రచార కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కూటమి శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నవంబర్ 5, 2026 గురువారం జరిగే ఎన్నికల రోజున గాలివీడు మండల ప్రజలు తమ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి, వేయించి, తెలుగుదేశం పార్టీ జడ్పిటిసి అభ్యర్థి సుగవాసి ప్రసాద్ బాబు ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.

ప్రత్యేక ఓటరు జాబితా సవరణకు గడువు పొడిగింపు

జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

అన్నమయ్య జిల్లా అక్టోబర్ 30 (నంది పత్రిక రిపోర్టర్) భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియలో భాగంగా క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కారానికి గడువును నవంబర్ 20వ తేదీ వరకు పొడిగించినట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2026 జూలై 1వ తేదీని అర్హత తేదీగా పరిగణిస్తూ చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణలో భాగంగా ముసాయిదా ఓటరు జాబితాలను జూలై 31న అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రచురించినట్లు పేర్కొన్నారు. తొలుత క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కారానికి అక్టోబర్ 22 వరకు, తుది ఓటరు జాబితా ప్రచురణకు అక్టోబర్ 30వ తేదీ వరకు గడువు నిర్ణయించినట్లు తెలిపారు. అయితే, ప్రస్తుత భారత ఎన్నికల సంఘం తాజాగా ఈ గడువులను పొడిగిస్తూ సవరించిన షెడ్యూల్‌ను ప్రకటించిందని వివరించారు. దీని ప్రకారం క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణతో పాటు వాటి పరిష్కార ప్రక్రియ నవంబర్ 20వ తేదీ వరకు కొనసాగుతుందని, తుది ఓటరు జాబితాను నవంబర్ 30వ తేదీన ప్రచురించనున్నట్లు తెలిపారు.

సవరించిన షెడ్యూల్ వివరాలు: క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కారం: 20. నవంబర్2026 వరకు. తుది ఓటరు జాబితా ప్రచురణ: 30 నవంబర్.2026. ఓటరు జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరికీ చోటు కల్పించడంతో పాటు, అర్హత లేని నమోదులను తొలగించేలా ఎన్నికల అధికారులు సవరణ ప్రక్రియను నిబంధనల ప్రకారం పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.

మహా పూర్ణాహుతితో ముగిసిన పవిత్రోత్సవాలు

ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 30 నంది పత్రిక ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన దిగువ అహోబిలంలో పవిత్రోత్సవాల 5 వ రోజు మహా పూర్ణాహుతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం వార్షిక పవిత్రోత్సవాల్లో భాగంగా శ్రీ ప్రహ్లాద వరద స్వామి వారిని పవిత్ర మాలలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి అనుగ్రహం సమస్త భక్తులకు కలగాలని వేదమంత్రోచ్చారణల నడుమ సంకల్పం చేసి హోమం నిర్వహించారు. పవిత్రోత్సవాల సందర్భంగా ఆలయాన్ని రంగురంగుల దీపాలతో అలంకరించారు. శ్రీ ప్రహ్లాద వరదస్వామి అమృతవల్లి అమ్మవారి మూల విరాట్ కు విశేష పూజలు నిర్వహించారు. దిగువ అహోబిలంలో శుక్రవారం రాత్రి జరిగిన మహా పూర్ణాహుతి కార్యక్రమానికి భారీ సంఖ్యలో భక్తులు విచ్చేశారు. పవిత్రోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు శ్రీవారి పవిత్ర మాలలను వితరణ చేశారు.

మీ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోండి.

22 గుర్తింపు కార్డులతో ఓటు వేయవచ్చు. కమిషనర్ ఎం. జయకృష్ణ.

తిరుపతి బ్యూరో చీఫ్ అక్టోబర్ 30 నంది పత్రిక నగరంలో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మునిసిపల్ సాధారణ ఎన్నికల్లో భాగంగా ఈనెల 1న తిరుపతి నగరపాలక సంస్థకు ఎన్నికలు జరుగనున్నాయని తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలో ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకునేందుకు 304 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికలలో మీ ఓటు ఎక్కడ???ఓటరు గుర్తింపు కార్డ్ (ఎపిక్) నంబర్ ద్వారా మున్సిపల్ ఎన్నికలలో మీ ఓటు ఏ వార్డ్ లో ఉన్నదో తెలుసుకునే విధానం

1. దిగువ లింక్ క్లిక్ చేయవలెను.
2. [illegible] క్లిక్ చేయవలెను
3. [illegible] క్లిక్ చేయవలెను.
4. [illegible] చేయవలెను.
5. అక్కడ [illegible], ఖాదీ (మున్సిపల్ / కార్పొరేషన్ పేరు) డ్రాప్ డౌన్ లో ఎంచుకొనవలెను
6. ఎపిక్ చీటీ అనే చోట మీ ఓటర్ కార్డ్ నెంబర్ ఇవ్వవలెను
7. [illegible] బటన్ క్లిక్ చేయవలెను. బి. ఎల్. ఓ. ల ద్వారా మీ ఓటర్ స్లిప్పులు అందజేశామని తెలిపారు. లేని యెడల ఫోటోగ్రాఫ్ కలిగిన మీ యొక్క 22 రకాల గుర్తింపు కార్డులను చూపి ఓటు వేయవచ్చునని తెలిపారు. అందులో ఆధార్ కార్డు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ పాస్ పోర్టు, ఎంప్లాయ్ ఐడెంటి కార్డు, పెన్షన్ డాక్యుమెంట్స్, ప్రాపర్టీ డాక్యుమెంట్, ఫోటోగ్రాఫ్ విత్ పాస్ బుక్, ఏటీఎం కార్డు, రేషన్ కార్డు, స్మార్ట్ కార్డ్స్, ఎంజీఎన్ఆర్ జీఎస్ జాబ్ కార్డు, ఎస్సీ ఎస్టీ బీసీ సర్టిఫికెట్, ఫ్రీడమ్ ఫైటర్ ఐడెంటి కార్డ్, ఆర్మ్ లైసెన్స్, ఫిజికల్ హ్యాండీక్యాప్ సర్టిఫికెట్, బార్ కౌన్సిల్ మెంబర్షిప్ కార్డు, హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు, సెక్రటేరియట్ గుర్తింపు కార్డు, లోక్ సభ, రాజ్యసభ గుర్తింపు కార్డులను చూపి ఓటు హక్కు వినియోగించు కోవచ్చని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద సహాయం కొరకు హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేశామని తెలిపారు.

47 వ వార్డులో అభివృద్ధి పనులు చేయలేదని చెప్పడం హాస్యాస్పదం

వైఎస్ఆర్సిపి కార్పొరేటర్ అభ్యర్థి సిద్ధారెడ్డి గారి శ్రీధర్ రెడ్డి

కర్నూలు సిటీ నంది పత్రిక కర్నూల్ కార్పొరేషన్ పరిధిలోని 47వ వార్డులో అభివృద్ధి అసలు జరిగిందని టిడిపి నాయకులు ఆరోపించడం హాస్యాస్పదంగా ఉందని వైఎస్సార్సీపీ కార్పొరేటర్ అభ్యర్థి సిద్దా రెడ్డి గారి శ్రీధర్ రెడ్డి అన్నారు శుక్రవారం స్థానిక ఎన్నికల ప్రచారంలో భాగంగా 47 వ వార్డు పార్టీ కార్యాలయం వద్ద అభ్యర్థి సిద్దారెడ్డి గారి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధిపై టిడిపి నాయకులు చేసిన ఆరోపణలు అర్థరహితమని ఘాటుగా స్పందించారు. గత ఐదేళ్లలో డిప్యూటీ మేయర్ గా ఉన్న సిద్దారెడ్డి రేణుక ఆధ్వర్యంలో మేయర్ బి.వై రామయ్య, నాటి ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి సహకారంతో 37వ వార్డులో 75 కోట్లతో అభివృద్ధి పనులు చేయడం జరిగిందని తెలిపారు. డ్రైవర్స్ కాలనీ రాజీవ్ గృహకల్పలలో తాము చేసిన అభివృద్ధి కనిపిస్తుందని తెలిపారు కానీ కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. తమ కుటుంబం మూడు తరాలుగా రాజకీయాలలోనే కొనసాగుతుందని వివరించారు మా జేజ నాయన లోక రామిరెడ్డి గ్రామ రెడ్డిగా పనిచేశారని తెలిపారు. ఆయన తన రెడ్డి పదవికి రాజీనామా చేసి గ్రామ సర్పంచ్ గా (సమితి ప్రెసిడెంట్) ఎన్నికై ప్రజా సేవ చేశారని పేర్కొన్నారు తన రెడ్డి యుగంధర్ రెడ్డి ప్రభుత్వ ఉద్యోగి కావడంతో రాజకీయాలలో లేరని వివరించారు ప్రస్తుతం తాను రాజకీయాల్లోకి వచ్చాననీ మొదట్లో గ్రామ సర్పంచిగా పనిచేశానని తెలిపారు తన కాలంలో పెద్దపాడు గ్రామాన్ని కలెక్టర్ దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తుంటే ప్రభుత్వం నిధులు సరిపోకపోవడంతో అధిక ఖర్చు అయిన తాను చేతి నుంచి సుమారు రూ 80 లక్షల దాకా ఖర్చు చేశానని తెలిపారు. అనంతరం పెద్దపాడు గ్రామం కార్పొరేషన్ లో విలీనం కావడంతో అనంతరం జరిగిన కార్పొరేషన్ ఎన్నికలలో కార్పొరేటర్ గా పోటీ చేసిన తన భార్య సిద్దారెడ్డి రేణుక అత్యధిక మెజార్టీతో విజయం సాధించి డిప్యూటీ మేయర్ గా పదవిని అలంకరించారని తెలిపారు ఆ ఐదేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధి తప్ప ప్రస్తుతానికి కూటమి ప్రభుత్వ పాలనలో ఒక సిమెంట్ ఇస్తా వేసిన అభివృద్ధి కూడా లేదని ఎద్దేవా చేశారు. కాలనీలో ఎన్నికల ప్రచారం తిరుగుతుంటే మౌలిక సదుపాయాలు లేవని కాలనీవాసులు తమ దృష్టికి తెచ్చారని తనను గెలిపిస్తే అన్ని రకాల సమస్యలను పరిష్కరిస్తూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కే కృష్ణమూర్తి పాల్గొన్నారు

గెలుపు లక్ష్యంగా 36వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి మిద్దె చిట్టెమ్మ ఇంటింటి ప్రచారం



కర్నూలు సిటీ నంది పత్రిక కర్నూలు మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కర్నూలు అర్బన్ 36వ వార్డులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా సాగింది. 36వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి మిద్దె చిట్టెమ్మ ఇంటింటికి తిరుగుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గత ఐదేళ్లలో కార్పొరేటర్ గా పనిచేసి వార్డును అభివృద్ధి పథంలోకి నడిపించామని తెలిపారు. కర్నూలు నగర మేయర్ అభ్యర్థి సుశీలమ్మ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈ సందర్భంగా వైసిపి నాయకులు పెద్దన్న మాట్లాడుతూ వార్డు కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు. వార్డులోని ప్రతి వీధిలో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుస్తూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు, పెద్దన్న, వెంకటస్వామి రెడ్డి, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

మొగల్తూరు మండలం మాట్రేవు గ్రామంలోని

తుఫాను షెల్టర్ సందర్శన అనంతరం మీడియాతో మాట్లాడిన సీఎం చంద్రబాబు

పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో చీఫ్ అక్టోబర్ 30 నంది పత్రిక మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ

క్షేత్రస్థాయిలో అర్నబ్ తుఫాను ప్రభావాన్ని ప్రత్యక్షంగా చూశాను.

ఆస్తి, ప్రాణ నష్ట నివారణకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకున్నాం.

పలుమార్లు క్షేత్రస్థాయి సిబ్బందితో టెలికాన్ఫరెన్సులో మాట్లాడుతూ నిరంతరం అప్రమత్తం చేశాం

తుఫాను ప్రభావాన్ని ఎప్పటికప్పుడు అంచనా వేసి నష్ట తీవ్రతను బేరీజు వేసి ప్రజలను అప్రమత్తం చేశాం

రాత్రంతా మేల్కొని మరీ తుఫాను హెచ్చరికలను జారీ చేసేలా సమీక్షలు నిర్వహించాం

తుఫాను కారణంగా దెబ్బతిన్న ప్రాంతాలను సాధారణ స్థితికి తీసుకువచ్చేలా ప్రయత్నాలు చేశాం

భారీ వర్షాలకు ఎంత వరద నీరు వచ్చే అవకాశం ఉంటుందో కూడా అంచనా వేస్తూ కలెక్టర్లను సన్నద్ధం చేశాం

గతంతో పోలిస్తే ప్రాణనష్టాన్ని భారీగా తగ్గించగలిగాం. అయినా దురదృష్టవశాత్తూ ఏడుగురు మృతి చెందారు

నిన్న కోనసీమ జిల్లాలో పర్యటించాను, ఇవాళ నర్సాపురంలో పర్యటించి ప్రభావిత ప్రాంతాలను సందర్శించాను

తుఫాను కారణంగా నేల కూలిన చెట్లను అదే రోజు తొలగించి రాకపోకలకు సిద్ధం చేశాం

అన్ని చోట్లా 15 వేలకు పైగా విద్యుత్ స్తంభాలు పడిపోయాయి. రేపు సాయంత్రానికి విద్యుత్‌ను పూర్తిగా పునరుద్ధరిస్తాం

మొదటగా గృహాలకు, తర్వాత వ్యవసాయ క్షేత్రాలకు విద్యుత్ పునరుద్ధరణ చేస్తాం

తెలంగాణా నుంచి కూడా అదనపు సిబ్బందిని రప్పిస్తున్నాం.

కమ్యూనికేషన్ విషయంలో ప్రజలకు ఇబ్బందులు ఎదురయ్యాయి.

ప్రైవేటు ఆపరేటర్ల టవర్లలో విద్యుత్ లేని కారణంగా సిగ్నల్స్ లేకుండా పోయాయి

వాటిని కూడా వెంటనే పునరుద్ధరించేలా చర్యలు తీసుకుంటున్నాం

ఒక్క పశ్చిమ గోదావరి జిల్లాలోనే 12,500 చెట్లు నేల కూలాయి.

కూలిన చెట్ల వ్యర్ధాలను త్వరితగతిన తొలగిస్తాం. కొబ్బరి చెట్లు, వరిపంట కూడా దెబ్బతింది

పంటల బీమా చేసుకున్న రైతులను అభినందిస్తున్నాను. పంటబీమాతో నష్టం రాదు

రైతులు పంటల్ని బీమా చేయించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

తుఫాను వల్ల భారీగానే వర్షాలు కురిశాయి. వేర్వేరు రిజర్వాయర్లు, చెరువులు నింపేలా చర్యలు తీసుకున్నాం

తుఫాను నష్టం ప్రాథమికంగా రూ.4600 కోట్లు వాటిల్లిందని కేంద్రానికి నివేదిక పంపించాం

క్షేత్రస్థాయిలో తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పనిచేసిన రాష్ట్ర, కేంద్ర యంత్రాంగాన్ని అభినందిస్తున్నాను

ప్రజల భాగస్వామ్యంతో కలిసి పనిచేసి తుఫాను ప్రభావాన్ని సమర్ధంగా ఎదుర్కోగలిగాం

తుఫాను కారణంగా మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం ఇస్తాం

పంట నీట మునిగిన రైతులను కూడా పూర్తిగా ప్రభుత్వం ఆదుకుంటుంది.

తుఫాన్‌తో నష్టపోయిన మత్స్యకారులను ప్రభుత్వం ఆదుకుంటుంది.

కొబ్బరి నేలకూలిపోయి రైతులు తీవ్రంగా నష్ట పోయారు. వారికి కూడా న్యాయం చేస్తాం

ముందు సహాయ, పునరావాస కార్యక్రమాలను నిర్వహించేలా చర్యలు చేపట్టాం

బాధితులందరికీ ప్రభుత్వం ప్రకటించిన బియ్యం సహా ఇతర రేషన్‌ను పంపిణీ చేస్తున్నాం

త్వరలోనే పూర్తిస్థాయిలో తుఫాను నష్టాన్ని అంచనా వేసి కేంద్రానికి నివేదిక పంపిస్తాం

తుఫాను ప్రభావం వల్ల నష్టపోయిన చిట్ట చివరి వ్యక్తికి కూడా న్యాయం జరగాలన్నదే మా ఆలోచన.

స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నప్పటికీ తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో సమస్యలను తీర్చేందుకే ప్రాధాన్యం ఇచ్చాం

ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకూడదనే వారికి న్యాయం జరిగేలా చూస్తున్నాం

పీఎం-కిసాన్ అన్నదాత సుఖీభవ కింద రెండో విడత నిధుల్ని ఇవాళ రైతుల ఖాతాల్లో వేశాం

మొత్తం మూడు విడతలుగా ఏడాదికి రూ.20 వేలు ఇస్తామని హామీ ఇచ్చాం.

అందుకే రెండో ఏడాది రెండో విడతగా రూ.7 వేలు రైతుల ఖాతాల్లో వేశాం

గోదావరి డెల్టా ఆధునీకరణ పనులతో ముంపును నివారించే ప్రయత్నాలు చేస్తున్నాం

-మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

మీడియా సమావేశం అనంతరం తుఫాను బాధితులకు రేషన్ పంపిణీ చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు

బియ్యంతో పాటు కందిపప్పు, వంటనూనె, బంగాళదుంపలు తదితర రేషన్‌ను బాధితులకు అందించిన సీఎం

ప్రభుత్వం అందిస్తున్న పింఛన్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం బ్యూరో చీఫ్ అక్టోబర్ 30 నంది పత్రిక ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. శుక్రవారం భీమవరం మండలం గొల్లవానితిప్ప గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా, ప్రతి నెలా పింఛన్లు సకాలంలో సిబ్బంది మీ ఇంటికి వచ్చి పింఛన్ల పంపిణీ చేయడం జరుగుతుంద, గౌరవప్రదంగా వ్యవహరిస్తున్నారా అని ఆరా తీశారు. అలాగే వారి ఆరోగ్య పరిస్థితి, కుటుంబ సభ్యుల వివరాలు, పిల్లల చదువులు తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. వృద్ధులు, దివ్యాంగులు, ఇతర పింఛన్ లబ్ధిదారులు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న పింఛన్ సొమ్మును అవసరాలకు తగిన విధంగా వినియోగించుకోవాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా, సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి,అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం సర్వసన్నద్ధం

పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు, సిబ్బందికి అవసరమైన అన్ని మౌలిక వసతులు ఏర్పాటు

సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా

ఎన్నికల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పటిష్ట చర్యలు

రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా అధ్యక్షతన ఎన్నికల సన్నద్ధతపై ఉన్నతస్థాయి సమీక్ష

నంద్యాల బ్యూరో, అక్టోబర్ 30(నంది పత్రిక(:– రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా నవంబర్ 1వ తేదీన నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికలను జిల్లాలో ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు నంద్యాల జిల్లా యంత్రాంగం అన్ని విధాలా సన్నద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. శుక్రవారం అమరావతిలోని రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయం నుంచి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ జి. సూరజ్ ధనుంజయ్ పాల్గొన్నారు.

మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ముందస్తు చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు వివరించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి వివిధ శాఖల అధికారుల మధ్య సమన్వయం ఏర్పాటు చేసి, నిర్దేశిత ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.

పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు పూర్తి

జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు, పోలింగ్ సిబ్బందికి అవసరమైన కనీస మౌలిక వసతులు కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ఎన్నికల సిబ్బంది నియామకం, విధుల కేటాయింపు, శిక్షణ, భద్రత తదితర అంశాలపై సమగ్ర చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. పోలింగ్ ప్రక్రియ ఎలాంటి ఆటంకాలు లేకుండా సజావుగా సాగేందుకు అవసరమైన ఏర్పాట్లన్నీ పూర్తి చేశామని తెలిపారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా

సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ముందుగానే గుర్తించి, ఆయా ప్రాంతాల్లో అదనపు భద్రతా చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ వివరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేశామని తెలిపారు. పోలింగ్ విధుల కోసం ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర సిబ్బందిని నియమించడంతో పాటు, ఎన్నికల విధుల నిర్వహణపై అవసరమైన శిక్షణను కూడా పూర్తి చేశామని వెల్లడించారు. సంబంధిత అధికారులందరితో నిరంతరం సమన్వయం చేసుకుంటూ ఎన్నికల ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నామని తెలిపారు.

శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్ట చర్యలు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లా ఎన్నికల యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ ప్రతి పోలింగ్ కేంద్రంలోనూ పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక ప్రాంతాలపై నిరంతర నిఘా ఉంచడంతో పాటు, పోలింగ్ ప్రారంభం నుంచి ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు అన్ని దశల్లోనూ పటిష్ట భద్రతా చర్యలు అమలు చేస్తామని తెలిపారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటిస్తూ, అన్ని శాఖల సమన్వయంతో మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా, విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని అధికారులు స్పష్టం చేశారు.

విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాం

జిల్లాలోని 409 గ్రామాలు, 6 మున్సిపాలిటీల్లో ఇప్పటికే 50 శాతం విద్యుత్ సరఫరా పునరుద్ధరణ

మిగిలిన ప్రాంతాల్లో రేపు సాయంత్రానికల్లా విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తాం

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం బ్యూరో చీఫ్ అక్టోబర్ 30 నంది పత్రిక ఆర్నాబ్ తుఫాను కారణంగా గత నాలుగు రోజులుగా జిల్లా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పేర్కొన్నారు. తుఫాను ప్రభావంతో వరి, ఉద్యానవన, ఆక్వా రంగాల రైతులతో పాటు చేనేత కార్మికులు, సామాన్య ప్రజలు తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు.

తుఫాను తీవ్రతకు పెద్ద ఎత్తున విద్యుత్ స్తంభాలు నేలకొరిగి, విద్యుత్ లైన్లు దెబ్బతినడంతో జిల్లాలో అనేక ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందన్నారు. విద్యుత్ సరఫరాను వీలైనంత త్వరగా పునరుద్ధరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం సమన్వయంతో యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టిందని తెలిపారు. విద్యుత్ పునరుద్ధరణ పనులను పర్యవేక్షించేందుకు ఇతర జిల్లాల నుంచి విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు, సిబ్బందిని రప్పించామని, సంబంధిత ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో ఉండి పనులను నిరంతరం పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. సుమారు 2,000 మంది విద్యుత్ శాఖ సిబ్బంది రాత్రింబవళ్లు శ్రమిస్తూ దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలు, లైన్లను పునరుద్ధరించే పనుల్లో నిమగ్నమయ్యారని తెలిపారు. జిల్లాలోని 409 గ్రామాలు, 6 మున్సిపాలిటీల పరిధిలో ఇప్పటికే సుమారు 50 శాతం విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడం జరిగిందని, మిగిలిన ప్రాంతాల్లో కూడా యుద్ధప్రాతిపదికన పనులు కొనసాగుతున్నాయని కలెక్టర్ వివరించారు. రేపు సాయంత్రానికల్లా మిగిలిన ప్రాంతాల్లో కూడా విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో ప్రజలు సంయమనం పాటిస్తూ జిల్లా యంత్రాంగానికి సహకరించాలని, విద్యుత్ పునరుద్ధరణ పనులకు ఆటంకం కలిగించకుండా సమన్వయంతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి విజ్ఞప్తి చేశారు.

ఎన్నికల వ్యయ నిబంధనల అమలులో నిర్లక్ష్యానికి తావులేదు

అభ్యర్థుల ఎన్నికల ఖర్చులపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలి

ఓటర్లను ప్రలోభపెట్టే నగదు, మద్యం, ఇతర వస్తువుల పంపిణీని అరికట్టాలి

ఎన్నికల వ్యయ పరిశీలకులు పి. శ్యామల

నంద్యాల బ్యూరో, అక్టోబర్ 30(నంది పత్రిక):– స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల వ్యయ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, అభ్యర్థుల ఎన్నికల ఖర్చులపై నిరంతరం నిఘా ఉంచాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు పి. శ్యామల సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆమె నందికొట్కూరు, పగిడ్యాల, జూపాడుబంగ్లా, పాములపాడు మండలాల్లో పర్యటించి, ఎన్నికల నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లతో పాటు అభ్యర్థుల ఎన్నికల వ్యయ పర్యవేక్షణకు సంబంధించి అమలు చేస్తున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ, ఎన్నికల సంఘం నిర్దేశించిన వ్యయ పరిమితులు, నిబంధనలకు అనుగుణంగా అభ్యర్థుల ఖర్చుల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. ఎన్నికల వ్యయానికి సంబంధించిన రికార్డులను పకడ్బందీగా నిర్వహిస్తూ, నిర్ణీత సమయంలో నివేదికలను సమర్పించాలని అధికారులకు స్పష్టం చేశారు.

ఓటర్ల ప్రలోభాలకు అడ్డుకట్ట వేయాలి

ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు నగదు, మద్యం, ఇతర వస్తువుల పంపిణీ జరగకుండా కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అక్రమ నగదు, మద్యం రవాణాను అరికట్టేందుకు తనిఖీలను ముమ్మరం చేయడంతో పాటు, అనుమానాస్పద నగదు లావాదేవీలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై తక్షణ చర్యలు

ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలకు సంబంధించి అందే ఫిర్యాదులను ఏమాత్రం జాప్యం చేయకుండా పరిశీలించి, ఎన్నికల సంఘం నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎన్నికల విధుల నిర్వహణలో ప్రతి అధికారి అప్రమత్తంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, జవాబుదారీతనానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ, ఎలాంటి ప్రలోభాలకు తావులేకుండా ఓటర్లు స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని అవసరమైన చర్యలు చేపట్టాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు స్పష్టం చేశారు.

జంగారెడ్డిగూడెం నూజివీడు మున్సిపాలిటీలకు వచ్చేనెల 1 తేదీన పోలింగ్

జిల్లా కలెక్టర్ వేట్రి సెల్వి

ఏలూరు, బ్యూరో చీఫ్ అక్టోబర్, 30 నంది పత్రిక: ఏలూరు జిల్లాలోని ఏలూరు నగరపాలక సంస్థ, జంగారెడ్డిగూడెం మరియు నూజివీడు మున్సిపాలిటీలకు 01.11.2026వ తేదీన పోలింగ్ నిర్వహించబడునని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా మరియు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం అన్ని ఏర్పాట్లు చేపట్టడం జరిగిందన్నారు. పోలింగ్ ఉదయం 7 నుండి సాయంత్రం 5. గంటల వరకు జరుగునని, పోలిగ్ ముగిసే సాయంత్రం 5.00గం.ల ముందు నుండి 48 గంటల వరకు, అనగా 30.10.2026 సాయంత్రం 5.00 గం.ల నుండి 01.11.2026 సాయంత్రం 5.00గం.ల అనగా ఈ 48గంటల మధ్య కాలంలో ఎన్నికలలో పాల్గొనే అభ్యర్థులు ఎలాంటి ప్రచారాలు చెయ్యరాదని, కావున పోటీలో ఉన్న అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ప్రచార గడువును తప్పనిసరిగా పాటించాలన్నారు. ప్రచార గడువు ముగిసిన అనంతరం ఎలాంటి బహిరంగ సభలు, ర్యాలీలు, ఊరేగింపులు, మైక్ ప్రచారం లేదా ఇతర ఎన్నికల ప్రచార కార్యక్రమాలు నిర్వహించరాదన్నారు. ఎన్నికల ప్రచార గడువు ముగిసిన తరువాత ఎన్నికల నియమావళి ప్రకారం సంబంధిత ఎన్నికల ప్రాంతానికి చెందని రాజకీయ నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు ప్రచారకర్తలు ఆ ప్రాంతాన్ని విడిచిపెట్టాలన్నారు. ఓటర్లను ప్రభావితం చేసే విధంగా నగదు, మద్యం, బహుమతులు లేదా ఇతర వస్తువుల పంపిణీ వంటి అక్రమ కార్యకలాపాలకు ఎవరూ పాల్పడరాదని, ఇటువంటి ఉల్లంఘనలపై ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. ఎన్నికల నిర్వహణలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పోలీస్ శాఖ మరియు ఎన్నికల యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తున్నాయని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలును నిరంతరం పర్యవేక్షించడం జరుగుతోందన్నారు. ఓటర్లందరూ ఎలాంటి ప్రలోభాలకు, ఒత్తిళ్లకు లోనుకాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు, పోటీ చేస్తున్న అభ్యర్థులు మరియు ప్రజలు ఎన్నికల అధికారులకు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ వెట్రిసెల్వి కోరారు.

స్థానికేతర నాయకులు, ప్రచారకులు పట్టణాలను విడిచి వెళ్లాలి

హోటళ్లు, లాడ్జీలు, గెస్ట్‌హౌస్‌లలో విస్తృత తనిఖీలు చేపట్టాలి

ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జి. రాజకుమారి

నంద్యాల బ్యూరో, అక్టోబర్ 30(నంది పత్రిక):– నంద్యాల జిల్లాలో నవంబర్ 1వ తేదీన నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో, ఎన్నికల ప్రచార గడువు నేడు (అక్టోబర్ 30) సాయంత్రం 5 గంటలకు ముగిసిన నేపథ్యంలో స్థానికేతర రాజకీయ నాయకులు, ప్రచారకులు పట్టణాలను విడిచి వెళ్లాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జి. రాజకుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల చట్టం, 1965లోని సెక్షన్ 343–సి ప్రకారం పోలింగ్ ముగిసే సమయానికి ముందు 48 గంటల వ్యవధిలో ఎన్నికల ప్రచారం నిర్వహించరాదని స్పష్టం చేశారు. ప్రచార గడువు ముగిసిన వెంటనే సంబంధిత మున్సిపాలిటీలు, నగర పంచాయతీల పరిధిలో ఓటర్లు కాని బయటి రాజకీయ నాయకులు, పార్టీ కార్యకర్తలు, ప్రచారకులు, మద్దతుదారులు తప్పనిసరిగా ఆ ప్రాంతాలను విడిచి వెళ్లాలని కలెక్టర్ సూచించారు. ఈ నిబంధనలను కఠినంగా అమలు చేసేందుకు పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు. బయటి ప్రచారకుల ఉనికిని గుర్తించేందుకు హోటళ్లు, లాడ్జీలు, గెస్ట్‌హౌస్‌లు, కళ్యాణ మండపాలు, ఇతర వసతి కేంద్రాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించాలని, కీలక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రాజకీయ పార్టీలు, పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల సంఘం నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ప్రచార గడువు ముగిసిన వెంటనే స్థానికేతర ప్రచారకులు, మద్దతుదారులు సంబంధిత పట్టణ స్థానిక సంస్థల పరిధిని విడిచి వెళ్లేలా చూడాలని కలెక్టర్ సూచించారు. నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడితే ఎన్నికల చట్టాలు, రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల నిర్వహణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

మున్సిపల్ ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలను అత్యంత ప్రశాంతంగా పారదర్శక వాతావరణంలో నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ వేట్రీ సెల్వి

ఏలూరు బ్యూరో చీఫ్, అక్టోబర్,30 నందిని పత్రిక: ఏలూరు జిల్లాలో జరగనున్న స్థానిక మున్సిపల్ మరియు ఎంపీటీసీ జడ్పిటిసి సి ఎన్నికలను అత్యంత ప్రశాంతంగా, పారదర్శక వాతావరణంలో నిర్వహించాలన్న జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి ఉత్తర్వుల మేరకు, నేటినుంచి అనగా అక్టోబర్ 30, 2026 సాయంత్రం 5:00 గంటల నుండి నవంబర్ 01 పోలింగ్ ముగిసేవరకు మరియు తిరిగి ఓట్ల లెక్కింపు రోజైన నవంబర్ 03 కౌంటింగ్ ముగిసే వరకు ఏలూరు, జంగారెడ్డిగూడెం, మరియు నూజివీడు పట్టణ ప్రాంతాలు మరియు 5 కిలోమీటర్ల పరిధిలోని మద్యం దుకాణాలు, బార్లు పూర్తిగా మూసివేయాలని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ అనాల ఆవులయ్య ఆదేశించారు. అదేవిధంగా ఎంపీటీసీ మరియు జడ్పిటిసి ఎన్నికలకు సంబంధించి పోలింగ్ నకు 48 గంటల ముందుగా అనగా నవంబర్ మూడవ తేదీ సాయంత్రం ఐదు గంటల నుంచి 5వ తేదీ పోలింగ్ ముగిసే వరకు మరియు లెక్కింపు రోజైన ఏడవ తేదీ ఉదయం నుంచి లెక్కింపు పూర్తయ్యే వరకు మద్యం షాపులు మరియు బార్లు మూసివేయాలన్నారు. పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో ఏకకాలంలో జరుగుతున్న ఈ రెండు ఎన్నికల నేపథ్యంలో ఎవరైనా నిబంధనలను అతిక్రమించి అక్రమంగా మద్యం నిల్వ ఉంచినా, దొంగచాటుగా విక్రయించినా లేదా రవాణా చేసినా వారిపై ఎక్సైజ్ చట్టాల ప్రకారం కఠిన క్రిమినల్ కేసులు నమోదు చేసి, షాపు లైసెన్సులను రద్దు చేస్తామని ఆవులయ్య హెచ్చరించారు

మదరాసు తెలుగు బావుటా... అమరజీవి స్మారక భవనం

మద్రాసు నగరంలో మైలాపూర్‌లోని లజ్ కార్నర్ సమీపాన, రాయపేట హైరోడ్‌లో గల 126వ నెంబరు ఇంట్లో ఆంధ్రరాష్ట్ర సాధనకై పొట్టి శ్రీరాములు నిరాహారదీక్ష చేశారు. 1952 అక్టోబర్ 19న ప్రారంభించిన దీక్ష 58వ రోజున... డిసెంబర్ 15 రాత్రి 11 గంటల 20 నిమిషాలకు తనువు చాలించారు. ఫలితంగా 1953లో ఆంధ్రరాష్ట్రం ఏర్పడింది. 1953 అక్టోబర్ 1న ప్రకాశం పంతులు ముఖ్యమంత్రిగా ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తర్వాత... పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ చేసిన స్థలం ఉన్న ఇంటిని కొనుగోలు చేయాలని నిర్ణయించారు. అయితే ఏడాది లోపే ప్రకాశం ప్రభుత్వం పడిపోవడంతో అది అక్కడితోనే ఆగిపోయింది. 1956 నవంబర్ 1న భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాట్లలో భాగంగా కర్ణాటక, కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాలతో పాటు నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రూపుదిద్దుకుంది. బులుసు సాంబమూర్తి, తెన్నేటి విశ్వనాథం పూనికతో నీలం సంజీవరెడ్డి ప్రభుత్వం పొట్టి శ్రీరాములు ప్రాయోపవేశం చేసిన ఇంటిని కొనుగోలు చేసింది. ఈ ఇంటిలోనే 'పొట్టి శ్రీరాములు మిషన్' కార్యక్రమాలు నిర్వహించేవారు. 1958లో దీనిని 'పొట్టి శ్రీరాములు ట్రస్ట్ సమితి'గా మార్చారు. ప్రకాశం పంతులుకు కొంతకాలం కార్యదర్శిగా పనిచేసిన వై.ఎస్ శాస్త్రికి ఈ కార్యక్రమాల బాధ్యతను అప్పజెప్పారు. ఒకవైపు స్వాతంత్ర్యం రావడం, మరోవైపు భాష ఆధారంగా తెలుగు రాష్ట్రం ఏర్పడటంతో చాలా విలువైన కార్యక్రమాలు అక్కడ సాగాయి. 1964 ఏప్రిల్ 19న పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని నాటి ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి ఆవిష్కరించారు. ఆ భవనంలో గ్రంథాలయం ఏర్పాటు చేశారు. అక్కడ క్రమం తప్పకుండా సాహిత్య, సాంస్కృతిక సమావేశాలు జరిగేవి. ప్రముఖ పాత్రికేయులు బి.ఎస్.ఆర్.కృష్ణ ద్వారా అమరజీవి స్మారక కేంద్రం పరిస్థితి తెలుసుకున్న అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఎంతో చలించి, 20 లక్షల రూపాయలు మంజూరు చేశారు. ఒకవైపు ధరలు పెరగడం, మరోవైపు పెద్ద భవనం కావాలనే ఆలోచన రావడంతో ఆ 20 లక్షలు ఫిక్స్‌డ్ డిపాజిట్‌గా మారింది. 2000 అక్టోబర్ 2న భవన పునర్నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. దాచి ఉంచిన సొమ్ము సరిపోకపోయినా ఎల్ అండ్ టీ రామకృష్ణ తోడ్పాటుతో మూడంతస్తుల భవనం సిద్ధమైంది. ఆంధ్రప్రదేశ్ అప్పటి గవర్నర్ డా. సి.రంగరాజన్ పునర్నిర్మాణమైన భవనాన్ని 2001 నవంబర్ 18న ప్రారంభించారు. క్రింది అంతస్తులో పొట్టి శ్రీరాములు కన్నుమూసిన చోట నెలకొని ఉన్న విగ్రహంతో పాటు ఎంతోమంది తెలుగు ప్రముఖుల ఫొటోలు అక్కడ ఉన్నాయి. మొదటి అంతస్తులో చక్కని సమావేశ మందిరంతో పాటు రెండో అంతస్తులో గ్రంథాలయం ఏర్పాటు చేశారు. కొత్త జవసత్వాలు పుంజుకోవడంతో కార్యక్రమాలు అద్భుతంగా సాగాయి. 2015 తర్వాత మండలి బుద్ధప్రసాద్ చొరవతో ప్రక్షాళన మొదలై, ప్రభుత్వ యాజమాన్యంలో కార్యక్రమాలు క్రమం తప్పకుండా చేయాలని నిర్ణయించారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంస్కృతిక శాఖ యాజమాన్యంలో సాగే ఈ సంస్థకు ఏడేళ్ల క్రితం అంటే 201820 మధ్య రెండు విడతలుగా ప్రభుత్వ నిధులు వచ్చి ఆగిపోయాయి. పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం చేసిన ఆ స్థలం... చెన్నైలో పర్యటించే ప్రతి తెలుగు ప్రముఖుడు వెళ్లి దర్శించుకుని వచ్చేలా ఉండాలి. గత సంవత్సరం ఈ భవనానికి 'త్యాగ భవనం' అని నామకరణం చేస్తున్నట్టు చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు ఒకసారి వెళ్లి వచ్చి, పెద్ద ఎత్తున కార్యక్రమాలు రూపొందేలా చూడాలి. ఇది మద్రాసులోనే కీలకమైన పర్యాటక స్థలంగా మారాలి. అలాగే ఆంధ్రప్రదేశ్ విద్యార్థినీ విద్యార్థులు పొట్టి శ్రీరాములు గురించి పూర్తిగా తెలుసుకునే రీతిలో పాఠ్యాంశాలు మార్పు చేయాలి. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పక్షాన పొట్టి శ్రీరాములు త్యాగపూరిత జీవితం స్ఫూర్తిమంతమైన సినిమాగా రూపొందాలి. తర్వాత అది ఇతర దక్షిణాది భాషలతో పాటు, హిందీ, ఇంగ్లీష్ భాషల్లోకి అనువాదం కావాలి. ఈ సినిమా ద్వారా సామాన్య ప్రజలు పొట్టి శ్రీరాములు త్యాగమయమైన జీవితాన్ని తెలుసుకోవాలి. ప్రస్తుతం 15,000 గ్రంథాలతో ఉన్న లైబ్రరీ మరింత ప్రవర్ధమానమవ్వాలన్నా, నిత్యం పర్యాటకులు చూడటానికి అనువుగా మారాలన్నా, ఇంకా ఆ మందిరంలో కార్యక్రమాలు చురుకుగా జరగాలన్నా నిర్వహణకు పూర్తిస్థాయి ఉద్యోగి అవసరం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఈ దిశగా ఆలోచన చేయాలి.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com